RNI No.: TELTEL2015/62825

# తెలంగాణ సేన

TELANGANA SENA TELUGU DAILY

తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను

తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో

తెలంగాణ సేన దినపత్రికలో పనిచేయుటకు

విలేకరులు కావలెను

జిల్లా రిపోర్టర్ లు, నియోజకవర్గ రిపోర్టర్ లు, మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ లు కావలెను.

9959236324 9951247932

PUBLISHED FROM : HYDERABAD | సంపుటి : 10 సంచిక : 261 ఆదివారం 20 - 04 - 2025 ఎడిటర్ : బొమ్మరబోయున వెంకన్న ముదిరాజ్ అసోసియేట్ ఎడిటర్ : కే రాజేంద్ర ప్రసాద్ పేజీలు : 08 వెల : 2 రూ/-

## కేటీఆర్ సంచలన ప్రకటన



- ఈ నెల 27న బీఆర్ఎస్ పార్టీ ఆవిర్భావదినోత్సవ భారీ సభ
- హైదరాబాద్ నుంచి భారీగా ప్రజలు రావాలి
- బస్తీల్లో పార్టీ జెండాలు ఎగురవేయాలి
- బీఆర్ఎస్ శక్తి ప్రదర్శనకు రంగం సిద్ధం

తెలంగాణ రాజకీయ బీఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని, ఈ నెల 27న వరంగల్ జిల్లా ఎల్కతుర్తిలో భారీ సభను నిర్వహించబోతున్నారు. ఈ కార్యక్రమానికి హైదరాబాద్ నుంచి భారీగా ప్రజలు రావాలంటూ, కాలనీల్లో, బస్తీల్లో పార్టీ జెండాలు ఎగురవేయాలని పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపునిచ్చారు. ఈ సభను తెలంగాణ ప్రజల ఇంటి పండుగగా వర్ణిస్తూ, పార్టీ కార్యకర్తల్లో ఉత్సాహం నింపేలా ప్రసంగించారు. రజతోత్సవ సభ - బీఆర్ఎస్ శక్తి ప్రదర్శనకు రంగం సిద్ధం. తెలంగాణ భవన్‌లో గ్రేటర్ హైదరాబాద్ - మిగతా 2 లో

## చిన్నారి స్పీచ్‌కు హరీశ్ రావ్ కన్నీరు



- మానవత్వమున్నవారెవరైనా కన్నీరు కార్చాల్సిందే
- "భద్రంగా ఉండాలి.. భవిష్యత్తులో ఎదగాలి"
- కార్యక్రమంలో హరీశ్ రావ్ కన్నీరు
- చిన్నారి మాటలు అందరు కన్నీరు పెట్టారు

## నిమ్స్ అత్యవసర విభాగంలో అగ్ని ప్రమాదం



- ఎమర్జెన్సీ విభాగం ఉన్న భవనం ఐదో అంతస్థులో మంటలు
- మంటలు ఆర్పిన ఫైర్ సిబ్బంది
- రోగులు ఎవరూ లేకపోవడంతో ఎలాంటి ప్రాణనష్టం సంభవించలేదు

## "మరాఠీ" తప్పనిసరి



- హిందీ వివాదంపై సీఎం ఫడ్నవీస్..
- ఎన్ఈపీవిధానంలో భాగంగా హిందీని బలవంతం చేస్తున్నారు
- మరాఠీ అనేది చర్చనీయాంశమే కాదని, అందరూ తప్పనిసరిగా నేర్చుకోవాల్సిన అవసరం ఉంది

మహారాష్ట్రలో జాతీయ విద్యా విధానం విధానంలో భాగంగా హిందీని బలవంతం చేస్తున్నారంటూ శివసేన ఉద్ధవ్ ఠాక్రే, ఎంఎన్ఎస్ రాజ్ ఠాక్రేలు మహారాష్ట్రలో వివాదం చెలరేగుతోంది. ఈ నేపథ్యం సీఎం దేవేంద్ర ఫడ్నవీస్ ఈ వివాదంపై శనివారం క్లారిటీ ఇచ్చారు. మరాఠీ అనేది చర్చనీయాంశమే కాదని, అందరూ తప్పనిసరిగా నేర్చుకోవాల్సిన అవసరం ఉందని నొక్కిచెప్పారు. వేరే భాషలు నేర్చుకోవడం వారి వ్యక్తిగత ఎంపిక అని చెప్పారు. హిందీ పట్ల వ్యతిరేకత, ఇంగ్లీష్ పట్ల పెరుగుతున్న ప్రాధాన్యతనపై ఆశ్చర్యం వ్యక్తం చేస్తూ, మరాఠీకి ఎలాంటి సవాలు వచ్చిన సహించబోమని హెచ్చరించారు. "మహారాష్ట్రలో మరాఠీ భాష తప్పనిసరి, ప్రతి ఒక్కరూ దానిని - మిగతా 2 లో

## 2025 చివర్లో భారత్‌కు మస్క్!

- ఆశక్తిగా ఎదురుచూస్తున్నట్లు తెలిపిన మస్క్
- ఈ ఏడాది చివర్లో పర్యటన!
- ప్రధాని నరేంద్ర మోదీ తనతో మాట్లాడటం గౌరవంగా భావిస్తున్నట్లు చెప్పారు
- గతేడాది సాధారణ ఎన్నికలకు ముందే ఎలాన్ మస్క్ భారత్‌లో పర్యటించాల్సి ఉంది



భారత్‌లో పర్యటించేందుకు ఆసక్తిగా ఎదురుచూస్తున్నట్లు టెస్లా వ్యవస్థాపకుడు ఎలాన్ మస్క్ తెలిపారు. ఈ ఏడాది చివర్లో భారత్‌లో పర్యటించనున్నట్లు చెప్పారు. ప్రధాని నరేంద్ర మోదీ తనతో మాట్లాడటం గౌరవంగా భావిస్తున్నట్లు చెప్పారు. ఈ మేరకు ఎలాన్ మస్క్ ఎక్స్‌లో ఓ పోస్టు పెట్టారు. అయితే గతేడాది సాధారణ ఎన్నికలకు ముందే ఎలాన్ మస్క్ - మిగతా 2 లో

## మంత్రి లోకేశ్ సంచలన నిర్ణయం

### త్వరలో రూట్ మ్యాప్ ఖరారు



ప్రజా సేవలో మంత్రి నారా లోకేశ్ తనదైన శైలిలో వినూత్నంగా దూసుకుపోతున్నారు. తన దృష్టికి వచ్చిన ప్రతి సమస్యను పరిష్కరిస్తున్నారు. తాజాగా మరో సంచలన నిర్ణయం తీసుకున్నారు. ప్రజల వద్దకే వెళ్లి సమస్యలు తెలుసుకునేందుకు సిద్ధమవుతున్నారు. తన కార్యాలయం వద్దకు వచ్చిన విజ్ఞప్తులు, అర్జీలే కాకుండా స్థానికంగా ఉన్న సమస్యలపైనా ఆయన ఆరా తీయాలని డిసైడ్ అయ్యారు. అంతేకాదు అక్కడికక్కడే పరిష్కారం చూపేలా ప్లాన్ చేస్తున్నారు. ఇందులో భాగంగా జనాల్లోకి వెళ్లేందుకు నారా లోకేశ్ రెడీ అయ్యారు. మహానాడు లోపు కొన్ని నియోజకవర్గాల్లో పర్యటించాలని నిర్ణయించారు. ఈ పర్యటనలో స్థానిక నేతలు, కార్యకర్తలతో సమావేశాలు నిర్వహించనున్నారు. ఈ మేరకు పార్టీ నేతలు త్వరలోనే రూట్ మ్యాప్ ఖరారు చేయనున్నారు.

## ఢిల్లీ భవనం కూలిన ఘటన



### మరింతగా పెరిగిన మృతుల సంఖ్య

ఢిల్లీలో భవనం కూలిన ఘటనలో మృతుల సంఖ్య 11కు పెరిగింది. ఈ దుర్ఘటనలో ప్రాణాలు పోగొట్టుకున్న వారందరూ ఒకే కుటుంబానికి చెందిన వారని పోలీసులు తెలిపారు. ఢిల్లీలో నాలుగు అంతస్తుల భవనం కూలిన ఘటనలో మృతుల సంఖ్య 11కు పెరిగింది. శనివారం తెల్లవారుజామున శక్తివిహార్ ప్రాంతంలో భవనం కూలిన విషయం తెలిసిందే. జాతీయ విపత్తు నిర్వహణ దళం, అగ్నిమాపక సిబ్బంది, ఢిల్లీ పోలీసులు, వలంటీర్లు దాదాపు 12 గంటల పాటు శ్రమించి శిథిలాల కింద ఉన్న వారిని బయటకు తీసుకొచ్చారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, ఈ దుర్ఘనలో భవనం యజమాని తెహ్సీన్ (60) మృతి చెందారు. మృతులందరూ ఒకే కుటుంబానికి చెందిన వారు. వీరిలో ముగ్గురు మహిళలు, నలుగురు - మిగతా 2 లో

## దూకుడు పెంచిన జగన్

- 22, 23న కీలక సమావేశాలు!
- పార్టీ బలోపేలం, ప్రజా సమస్యలపై ఫోకస్
- ఇక నుంచి తరచూ పార్టీ కార్యక్రమాలు



రాష్ట్ర రాజకీయాల్లో దూకుడు పెంచారు. పార్టీ బలోపేలం, ప్రజా సమస్యలపై ఫోకస్ పెట్టారు. పార్టీ ఓడిపోయి సంవత్సరం అవుతున్న నేపథ్యంలో బలోపేతంపై జగన్ దృష్టి సారించారు. ఇక నుంచి తరచూ పార్టీ కార్యక్రమాలు నిర్వహించాలని నిర్ణయించారు. ఇందులో భాగంగా నేతలు, కార్యకర్తలు చురుగ్గా పని చేస్తారని ఆయన భావిస్తున్నారు. ఈ మేరకు తొలుత వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నేతలతో సమావేశాలు నిర్వహించనున్నారు. ఈ నెల 22, 23న వైసీపీ నేతలతో జగన్ సమావేశాలు ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. ఈ మేరకు ప్రకటన విడుదల చేశారు. ఈ నెల 22న పొలిటికల్ అఫైర్స్ కమిటీతో జగన్ భేటీకానున్నారు. 23న జిల్లా అధ్యక్షులు, సోషల్ మీడియా ముఖ్యులతో సమావేశం కానున్నారు. రాజకీయ పరిణామాలు, భవిష్యత్ కార్యచరణపై రెండు రోజుల పాటు చర్చించనున్నారు. పార్టీ బలోపేతం, కార్యక్రమాలపై నేతలు, కార్యకర్తల సలహాలు, సూచనలు స్వీకరించనున్నారు. పార్టీ నుంచి పలువురు వెళ్లిపోతున్న నేపథ్యంలో నేతల్లో మనోధైర్యాన్ని నింపనున్నారు. ఇప్పటి నుంచే ప్రజల్లో ఉంటే ఈసారి అధికారం ఖాయమని జగన్ దిశానిర్దేశం చేయనున్నారు.

## హోంమంత్రి సీరియస్




- గోరంట్ల మాధవ్‌పై మరిన్ని చర్యలపై ఫోకస్
- గత ఐదేళ్లలో పోలీస్ శాఖలో జగన్ ప్రభుత్వం నియామకాలు చేపట్టలేదు
- వైసీపీ నాయకులు పోలీసులను కూడా బెదిరించి అప్పర్ హ్యాండ్ తీసుకోవాలనుకుంటున్నారు

గత ఐదేళ్లలో పోలీస్ శాఖలో జగన్ ప్రభుత్వం నియామకాలు చేపట్టలేదని హోంమంత్రి అనిత అన్నారు. గుంటూరు రేంజ్ పరిధిలో పోలీసు న్నతాధికారులతో హోంమంత్రి అనిత గుంటూరులోని పోలీస్ కార్యాలయంవేదికగా సమీక్ష సమావేశం నిర్వహించారు. అనంతరం మీడియా సమావేశంలో మాట్లాడుతూ మాజీ మంత్రి రోజా వంటి వైసీపీ నాయకుల అసభ్యకర వ్యాఖ్యలు, విమర్శల తీరు వారి సంస్కారానికి నిదర్శనమన్నారు. వైసీపీ నాయకులు పోలీసులను కూడా బెదిరించి అప్పర్ హ్యాండ్ తీసుకోవాలనుకుంటున్నారని - మిగతా 2 లో

తెలంగాణ సేన
TELANGANA SENA TELUGU DAILY
ఆదివారం 20 - 04 - 2025

## మొదటిపేజీ తరువాయి

## “మరాఠీ” తప్పనిసరి..



మీరు ఇతర భాషలను నేర్చుకోవాలనుకుంటే, మీరు అలా చేయవచ్చు. హిందీ పట్ల వ్యతిరేకత, ఇంగ్లీష్‌కి సపోర్ట్ చేయడం ఆశ్చర్యంగా ఉంది. ఎవరైనా మరాఠీని వ్యతిరేకిస్తే, దానిని సహించబోము” అని ఫడ్నవీస్ అన్నారు.జాతీయ విద్యా విధానం (%చీజు%) 2020 ప్రకారం, మహారాష్ట్ర ప్రభుత్వం అన్ని రాష్ట్ర బోర్డు పాఠశాలల్లో మరాఠీ , ఇంగ్లీషుతో పాటు 1వ తరగతి నుండి మూడవ భాషగా హిందీ బోధనను తప్పనిసరి చేసింది. ఈ చర్య కేవలం విద్యా ప్రయోజనాల కోసమే అని, ఏ రాజకీయ లేదా సమాజ ఎజెండా లేదని మహారాష్ట్ర ప్రభుత్వం చెబుతోంది.

## నిమ్స్ అత్యవసర విభాగంలో అగ్ని ప్రమాదం



హైదరాబాద్ నిమ్స్ అత్యవసర విభాగంలో అగ్ని ప్రమాదం చోటు చేసుకుంది. ఎమర్జెన్సీ విభాగం ఉన్న భవనం ఐదో అంతస్థులో మంటలు చెలరేగాయి. సమాచారం అందుకున్న ఫైర్ సిబ్బంది వచ్చి మంటలు ఆర్పేశారు.భయాందోళనలో రోగులు : మంటలు అంటుకున్న ఐదో అంతస్తులో రోగులు ఎవరూ లేకపోవడంతో ఎలాంటి ప్రాణనష్టం సంభవించలేదు. ఆస్తినష్టం గురించి ఇంకా అంచనా వేయాల్సి ఉంది. లిఫ్ట్ పక్కన ఉన్న ప్యానల్ బోర్డులో షార్ట్ సర్క్యూట్ వచ్చి మంటలు అంటుకున్నాయని ప్రాథమికంగా గుర్తించారు. అక్కడ వార్డులు కాకుండా ఆడిటోరియం ఉండడంతో రోగులకు ఎలాంటి ఇబ్బంది కాలేదని వైద్యులు తెలిపారు. అయితే నిమ్స్ ఆసుపత్రిలో మంటలు అంటుకున్నాయన్న సమాచారంతో ఎమర్జెన్సీ విభాగంతో పాటు, ఇతర బ్లాక్?లలో రోగులు, వారి సహాయకులు భయాందోళనకు గురయ్యారు.అగ్ని ప్రమాద ఘటనపై నిమ్స్ డైరెక్టర్ డాక్టర్ బీరప్ప స్పందించారు. ఐదో ఫ్లోర్ ఆడిటోరియంలో షార్ట్ సర్క్యూట్ వల్ల చిన్న అగ్ని ప్రమాదం జరిగిందన్నారు. ముందు జాగ్రత్తగా నాలుగో అంతస్తులో కావాలని కరెంట్ ఆపేశామని ప్రకటించారు. నాలుగో ఫ్లోర్?లోని రోగుల్ని వేరే వార్డుకి షిఫ్ట్ చేస్తున్నామని, ప్రమాదం జరిగిన చోట రోగులు ఎవరూ లేరని బీరప్ప తెలిపారు.

## దూకుడు పెంచిన జగన్



రాష్ట్ర రాజకీయాల్లో దూకుడు పెంచారు. పార్టీ బలోపేలం, ప్రజా సమస్యలపై ఫోకస్ పెట్టారు.పార్టీ ఓడిపోయి సంవత్సరం అవుతున్న నేపథ్యంలో బలోపేతంపై జగన్ దృష్టి సారించారు. ఇక నుంచి తరచూ పార్టీ కార్యక్రమాలు నిర్వహించాలని నిర్ణయించారు. ఇందులో భాగంగా నేతలు, కార్యకర్తలు చురుగ్గా పని చేస్తారని ఆయన భావిస్తున్నారు. ఈ మేరకు తొలుత వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నేతలతో సమావేశాలు నిర్వహించనున్నారు. ఈ నెల 22, 23న వైసీపీ నేతలతో జగన్ సమావేశాలు ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. ఈ మేరకు ప్రకటన విడుదల చేశారు.ఈ నెల 22న పొలిటికల్ అఫైర్స్ కమిటీతో జగన్ భేటీకానున్నారు. 23న జిల్లా అధ్యక్షులు, సోషల్ మీడియా ముఖ్యులతో సమావేశం కానున్నారు. తాజా రాజకీయ పరిణామాలు, భవిష్యత్ కార్యచరణపై రెండు రోజుల పాటు చర్చించనున్నారు. పార్టీ బలోపేతం, కార్యక్రమాలపై నేతలు, కార్యకర్తల సలహాలు, సూచనలు స్వీకరించనున్నారు. పార్టీ నుంచి పలువురు వెళ్లిపోతున్న నేపథ్యంలో నేతల్లో మనోధైర్యాన్ని నింపనున్నారు. ఇప్పటి నుంచే ప్రజల్లో ఉంటే ఈసారి అధికారం ఖాయమని జగన్ దిశానిర్దేశం చేయనున్నారు.

## ఢిల్లీ భవనం కూలిన ఘటన.. మరింతగా పెరిగిన మృతుల సంఖ్య



చిన్నారులు ఉన్నారు. శిథిలాల కింద చిక్కుకుని గాయపడిన 11 మంది ఆసుపత్రిలో చికిత్స అందించగా వారిలో ఆరుగురు అదే రోజు డిశ్చార్జ్ అయ్యారు. మిగతా వారికి చికిత్స కొనసాగుతోంది. భవనం కూలడంతో మొత్తం 22 మంది శిథిలాల కింద చిక్కుకున్నట్టు పోలీసులు తెలిపారు.తెల్లవారుజామున 2.39 గంటలకు ఈ ప్రమాదం జరిగిందని అడీషనల్ డీసీపీ తెలిపారు. సుమారు 2.50కి తమకు సమాచారం అందిందని చెప్పారు. ఎన్డీఆర్ఎఫ్ బృందాలతో పాటు ఢిల్లీ అగ్నిమాపక దళం కూడా వెంటనే ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు ప్రారంభించాయని చెప్పారు.ఈ దుర్ఘటనపై ఢిల్లీ ముఖ్యమంత్రి రేఖా గుప్తా విచారం వ్యక్తం చేశారు. ప్రమాదానికి గల కారణాలను తెలుసుకునేందుకు దర్యాప్తు ప్రారంభమైనట్టు చెప్పారు. ఈ కష్టకాలంలో బాధితులకు భగవంతుడు అండగా నిలవాలని తాను ప్రార్థిస్తున్నట్టు సీఎం పేర్కొన్నారు.ఇదిలా ఉంటే, ప్రమాదం తాలూకు భయాన దృశ్యాలు సీసీటీవీ కెమెరాల్లో చిక్కాయి. ఈ వీడియోలు నెట్టింట కాలు పెట్టి కలకలం సృష్టించాయి. భవనం సడెన్‌గా కూలడానికి కారణాలేంటో తెలియాలని పలువురు డిమాండ్ చేశారు. బాధితులకు సంఘీభావం తెలిపారు.

# కేటీఆర్ సంచలన ప్రకటన

మొదటిపేజీ తరువాయి

పరిధిలోని పార్టీ నేతలతో నిర్వహించిన రజతోత్సవ సభ సన్నాహక సమావేశంలో కేటీఆర్ మాట్లాడుతూ, బీఆర్ఎస్ సాధించిన విజయాలు రాష్ట్ర అభివృద్ధికి నిదర్శనమని గుర్తు చేశారు. గతంలో జరిగిన జీహెచ్ఎంసీ, అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ సృష్టించిన ఘన విజయం, పార్టీ స్థాపన నుంచే ప్రజల మద్దతుతో గెలిచిన విశ్వాసాన్ని గుర్తు చేశారు. 2017లో జీహెచ్ఎంసీ ఎన్నికల్లో 150 స్థానాల్లో 99 గెలవడం, 2018లో అసెంబ్లీ ఎన్నికల్లో హైదరాబాద్‌లో క్లీన్ స్వీప్ చేయడం, అలాగే 2023 అసెంబ్లీ ఎన్నికల్లోనూ ఓఆర్ఆర్ పరిధిలో బీఆర్ఎస్‌కే ప్రజల మద్దతు రావడం తన మాటలకు ఉదాహరణగా చూపారు.

**ఎమ్మెల్సీ ఎన్నికలపై బహిష్కరణ – కేటీఆర్ కీలక ప్రకటన**

ఈ సమావేశంలోనే జరగబోయే ఎమ్మెల్సీ ఎన్నికలపై బీఆర్ఎస్ తమ వ్యూహాన్ని ప్రకటించింది. ఎమ్మెల్సీ ఎన్నికలను బహిష్కరిస్తామని స్పష్టం చేసిన కేటీఆర్, తమ కౌన్సిలర్లకు విప్ జారీ చేస్తామని, ఎవరు ధిక్కరిస్తే వారిపై కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. కాంగ్రెస్ ప్రభుత్వ పరిపాలన విధానాలకు వ్యతిరేకంగా నిరసనగా ఈ బహిష్కరణ తీసుకున్నట్లు చెప్పారు. రాష్ట్రంలో ఎన్నికలు ఎప్పుడు వచ్చినా ప్రజలే బీఆర్ఎస్ పార్టీని గెలిపిస్తారని కేటీఆర్ ధీమా వ్యక్తం చేశారు.

**రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు**

తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి పాలనను తీవ్రంగా విమర్శించిన కేటీఆర్, హైడ్రా పేరుతో జరుగుతున్న అట్టడుగు వర్గాల ఇళ్ల కూల్చివేతలపై ఆగ్రహం వ్యక్తం చేశారు. గరుబోలు ఇండ్లను లక్ష్యంగా చేసుకుని, కోర్టు సెలవులను చెల్లచెదురుగా వాడుతూ అక్రమంగా ప్రజలను బయటకు నెట్టి రోడ్డుపైకి తృణంగా చూస్తున్న ప్రభుత్వం పట్ల విరుచుకుపడ్డారు. తన అన్న ఇంటిని కూల్చకుండా, ధనవంతుల ఇళ్లను ముట్టుకోకుండా, పేదలపై మాత్రమే హైడ్రా ప్రతాపం చూపించడాన్ని ఆయన ‘చేతగానితనం’గా అభివర్ణించారు. దీనివల్ల హైదరాబాద్‌లో రియల్ ఎస్టేట్ పూర్తిగా కుంగిపోయిందని, లక్షలాది మంది



ఉపాధిని కోల్పోయారని వేదన వ్యక్తం చేశారు. రెక్కాడితే గాని డొక్కాడని పేదల కడుపు కాంగ్రెస్ కొట్టిందని అన్నారు. ఆరు గ్యారంటీల అమలుకు డబ్బులు లేవని అంటున్న సీఎం రేవంత్ రెడ్డి.. లక్షన్నర కోట్లతో మూసీ సుందరీకరణ అంటున్నారని మండిపడ్డారు. మూసీతో మురిసే రైతులు ఎందరు? వచ్చే ఉద్యోగాలు ఎన్ని? అని అంటే రేవంత్ రెడ్డి దగ్గర సమాధానం లేదని అన్నారు. బీఆర్ఎస్ హయాంలో ఎస్టీపీలను కట్టి మూసీలోకి వ్యర్థాలు పోకుండా చేశామని గుర్తుచేశారు. మూసీ కోసం ఇండ్లను కోల్పోయినవారు బూతులు తిడితే కేసులు పెడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

# 2025 చివర్లో భారత్‌కు మస్క్!



మొదటిపేజీ తరువాయి

భారత్‌లో పర్యటించాల్సి ఉంది. కానీ చివరి నిమిషంలో తన ప్రయాణాన్ని వాయిదా వేసుకున్నారు. అప్పట్లో ఆయన మన పొరుగు దేశం చైనాలో పర్యటించారు.ప్రధాని నరేంద్ర మోదీ ఎలాన్ మస్క్‌తో ఫోన్‌లో సంభాషించారు. నూతన సాంకేతికత, ఆవిష్కరణలపై పరస్పరం సహకరించుకోవటంపై ప్రధానంగా చర్చించారు. ఈ రెండు రంగాల్లో అమెరికాతో భాగస్వామ్యాన్ని మరింత బలోపేతానికి భారత్ కృతనిశ్చయంతో ఉందన్నారు. ఈ ఏడాది ప్రారంభంలో ప్రధాని మోదీ అమెరికా పర్యటన సందర్భంగా చర్చించిన అంశాలపై ఇరువురు సమాలోచనలు జరిపారు.కాగా టెస్లా కార్లు భారతీయ మార్కెట్‌లోకి ఎంట్రీ ఇవ్వనున్న క్రమంలో ఎలాన్ మస్క్ భారత్?కు వస్తున్నారు. అంతేకతాకుండా భారత్– అమెరికా మధ్య సుంకాల భారం తగ్గించుకునేందుకు ఇరు దేశాలు ట్రేడ్? అగ్రిమెంట్ కోసం ప్రయత్నిస్తున్నాయి. ఏప్రిల్ 21 నుంచి 24 వరకు యూఎస్ ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్? భారత్?లో పర్యటించనున్నారు. ఈ నేపథ్యంలో మస్క్? పర్యటన ప్రాధాన్యం సంతరించుకుంది.మస్క్ నేతృత్వంలోని టెస్లా, స్టార్‌లింక్ సంస్థలు భారత విపణిలో అడుగుపెట్టేందుకు ఆసక్తి చూపిస్తోంది. దీనిలో భాగంగానే ఇప్పటికే షోరూమ్‌ల ఏర్పాటుకు సన్నాహాలు మొదలు పెట్టిన ఆ సంస్థ. భారత్ రోడ్లపై ‘మోడల్ కారును పరీక్షిస్తోంది. తాజాగా ముంబయి–పుణె జాతీయ రహదారిపై ఈ కారు దర్శనమివ్వడం చూపరులను ఆకర్షించింది.ఇదిలా ఉండగా స్టార్ లింక్ ప్రతినిధులు ఇటీవల వాణిజ్య శాఖ మంత్రి పీయూష్ గోయల్‌తో చర్చలు జరిపారు. ప్రముఖ టెలికాం కంపెనీలైన ఎయిర్‌టెల్, జియో ఇప్పటికే స్టార్ లింక్ సేవల కోసం స్పేస్‌ఎక్స్‌తో ఒప్పందం చేసుకున్నాయి. కేంద్రం నుంచి అనుమతులు రావాల్సి ఉంది. ఈ క్రమంలో మస్క్ పర్యటన ఆసక్తికరంగా మారింది.

# చిన్నారి స్పీచ్‌కు హరీశ్ రావ్ కన్నీరు

మొదటిపేజీ తరువాయి

చిట్టిపొట్టి చిన్నారి విద్యార్థిని ఇచ్చిన బహిరంగ స్పీచ్ వింటే, మాజీ మంత్రి, టీఆర్ఎస్ నేత హరీశ్ రావే కాదు, మానవత్వమున్నవారెవరైనా కన్నీరు కార్చాల్సిందే. అదే జరిగింది ఇవాళ .ఆ చిట్టిపొట్టి చిన్నారి విద్యార్థిని ఇచ్చిన బహిరంగ స్పీచ్ వింటే, మాజీ మంత్రి, టీఆర్ఎస్ నేత హరీశ్ రావే కాదు, మానవత్వమున్నవారెవరైనా కన్నీరు కార్చాల్సిందే. అదే జరిగింది ఇవాళ. విద్యార్థులు భవిష్యత్తులో ముందుకెళ్లడానికి, ఉన్నతంగా ఎదగడానికి ప్రోత్సాహాన్ని అందించేలా.. “భద్రంగా ఉండాలి.. భవిష్యత్తులో ఎదగాలి”. అనే కార్యక్రమాన్ని సిద్ధిపేటలో ఏర్పాటు చేశారు. పట్టణంలోని మెట్రో గార్డెన్లో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమానికి సిద్ధిపేట ఎమ్మెల్యే హరీష్ రావు హాజరయ్యారు.ఈ సందర్భంగా అందరు విద్యార్థులతోపాటు సాత్విక అనే ఓ విద్యార్థిని కూడా మైక్‌లో మాట్లాడింది. అయితే, ఆ చిన్నారి కన్నీళ్లు పెట్టుకుంటూ చెప్పిన మాటలు, ఆమె తీసుకున్న నిర్ణయాలు.. ఆమె మాటల్లోనే వింటే ఎలాంటి వారికైనా కన్నీళ్లు కారిపోతాయి. అదే ఇవాళ మాజీ మంత్రి హరీశ్ రావు కూడా స్వయంగా అనుభవించారు. ఇంతకీ ఆ చిన్నారి తల్లి ఏమందంటే.. “ అందరికీ నమస్కారం.. నేను ఇక్కడికి రావడానికి కారణం మా మమ్మీ. నేను రెండవ తరగతిలో ఉన్నప్పుడే మా నాన్న చనిపోయాడు. మా మమ్మీ కష్టపడి స్కూల్ ఫీజు కడుతూ నన్ను చదివిస్తోంది. ఇప్పటి నుంచి మా మమ్మీని మంచిగా చూసుకుంటాను. మా మమ్మీకి మంచి పేరు తీసుకొస్తాను. మా మమ్మీకి, డాడీ.. వాళ్ల పేర్లకు వాల్యూ తెచ్చేలా నడుచుకుంటాను. ధన్యవాదాలు.” అంటూ ఏడుస్తూనే మాట్లాడింది



ఆ చిన్నారి.ఆ దృశ్యాన్ని చూసి హరీష్ రావు చలించిపోయారు. ఆ చిన్న పాపను దగ్గరకి తీసుకుని ఓదార్చారు. ఈ క్రమంలో ఆయన కంటి నుంచీ కన్నీళ్లు కారిపోయాయి. చిన్నారి మాటలకి అక్కడున్న వాళ్లంతా చలించి పోయారు.

# హోంమంత్రి సీరియస్

మొదటిపేజీ తరువాయి

మాజీ ఎంపీ గోరంట్ల మాధవ్‌ను ఉద్దేశించి హోంమంత్రి మండిపడ్డారు. గోరంట్ల మాధవ్ విషయంలో పోలీసుల పొరపాటు ఉందని తేలినందునే సస్పెన్షన్ చేసినట్లు స్పష్టం చేశారు. వైసీపీ చర్యలకు కాలం సమాధానం చెబుతుందన్నారు. చట్టప్రకారం శిక్షించడంపై మరింత దృష్టి సారిస్తామని అనిత తెలిపారు. కూటమి ప్రభుఎత్వం ఏర్పడిన తర్వాత 30 ఫోక్సో కేసుల్లో నిందితులకు శిక్షలు పడేలా చేశామని చెప్పారు. ప్రజల రక్షణే ధ్యేయంగా పోలీసులు తమ కర్తవ్యం నిర్వహిస్తున్నారన్నారు. హైకోర్టు, రాజధాని, సచివాలయం, రాజకీయ పార్టీ కార్యాలయాలు, నాయకుల నివాసాల నేపథ్యంలో గుంటూరులో మరింత భద్రత పెంచడంపై దృష్టి సారించనున్నట్లు తెలిపారు. పోలీస్ స్టేషన్ల ఆధునికీరణపై ప్రత్యేకంగా దృష్టి సారిస్తామన్నారు. కొత్తగా 10 పోలీస్‌స్టేషన్ల ఏర్పాటుకు రాష్ట్రవ్యాప్తంగా ప్రతిపాదనలు వచ్చాయని వాటి ఏర్పాటు దిశగా ముందుకెళతామని హోంమంత్రి అనిత వెల్లడించారు.వైసీపీ పాలనలో సీసీ కెమెరాలు, ఫింగర్ ప్రింట్ ఐడెంటిఫికేషన్ సిస్టం, బాడీ వార్న్ కెమెరా వ్యవస్థల విధ్వంసం జరిగిందని హోంమంత్రి అనిత ధ్వజమెత్తారు. కూటమి ప్రభుత్వం వచ్చాక రూ.10-12 కోట్లు ఖర్చు పెట్టి ఆ విభాగాలకు తిరిగి ఊపిరి పోసిందన్నారు. సీసీ కెమెరాల ద్వారా 70 శాతం కేసులలో నిందితులను పట్టుకోవడం జరిగిందన్నారు. టెక్నాలజీ, వసతుల కల్పన ద్వారా పోలీసుల్లో కొత్త ఉత్తేజం నిండిందన్నారు. ఎస్పీ పరిధిలో ప్రతి జిల్లాలో 5-10వేల సీసీ కెమెరాలను ఏర్పాటు చేయవలసిందిగా లక్ష్యం నిర్దేశించుకుని ఆ దిశగా అడుగులు వేస్తున్నామన్నారు. నిందితులను పసిగట్టడంలో సీసీ కెమెరాలు కీలక పాత్ర పోషిస్తున్నాయన్నారు. ఇళ్లు, దుకాణాలు, ప్రైవేట్ పాఠశాలల వద్ద కూడా స్వచ్ఛందంగా సీసీలను ఏర్పాటు చేసుకోవాలని హోంమంత్రి పిలుపునిచ్చారు. డ్రోన్ వస్తే పేకాట రాయుళ్ళు, తాగుబోతులు,మోసగాళ్లు



భయపడి పారిపోయే పరిస్థితిలో పోలీసులు పని చేస్తున్నారన్నారు. కోటప్పకొండలో అంత రద్దీ సమయంలో కూడా డ్రోన్ వల్లే ఎక్కడా చిన్న ఇబ్బంది రాకుండా పటిష్ట నిఘా పెట్టడం సాధ్యమైందన్నారు. బాపట్లలో 16 కిలోమీటర్ల పరిధిలో బీచ్, తీర ప్రాంతం నేపథ్యంలో పర్యాటకులకు ఇబ్బంది కలగకుండా వీకెండ్‌లో పటిష్ట నిఘా పెట్టామన్నారు. అక్కడి గజ ఈతగాళ్లను గుర్తించి ఎస్డీఆర్ఎఫ్ ద్వారా ప్రత్యేక శిక్షణ ఇప్పించి రెస్క్యూలో మరిన్ని మెళకువలు నేర్పించి భద్రతను పెంచుతామన్నారు. బాధితులకు న్యాయం చేయడం,నేర విచారణలో ప్రతి పౌరుడి భాగస్వామ్యం అవసరమని హోంమంత్రి అనిత పేర్కొన్నారు.

# ‘హిందీ’ తప్పనిసరి చేసిన వేళ- రాజ్, ఉద్ధవ్ థాక్రేలు ఏకం కానున్నారా?

**హిందీ అంటే వ్యతిరేకత లేదు- కానీ బలవంతంగా బోధించడాన్ని వ్యతిరేకిస్తున్నాం : ఉద్ధవ్ థాక్రే**

ఒకటో తరగతి నుంచి ఐదో తరగతి వరకూ హిందీ, మరాఠీ మీడియం పిల్లలందరికీ హిందీ భాషను తప్పనిసరిగా బోధించాలని మహారాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిన సంగతి తెలిసిందే. దీనిని ‘మహారాష్ట్ర నవ నిర్మాణ సేన’ (ఎంఎన్?ఎస్?) అధ్యక్షుడు రాజ్ థాక్రే ఇప్పటికే ఖండించగా, తాజాగా ఉద్ధవ్ థాక్రే కూడా దీనిని తీవ్రంగా వ్యతిరేకించారు. అందుకే హిందీ తప్పనిసరి చేసిన వేళ సమైక్యంగా పోరాడేందుకు థాక్రేలు ఏకం కానున్నారా? అనే చర్చ మొదలైంది.

**అవసరమైతే విబేధాలు పక్కనపెట్టే ఛాన్స్?!**

హిందీ నటుడు, దర్శక, నిరాత మహేశ్ మంజ్రేకర్ పాడ్‌కాస్ట్‌లో ఎంఎన్ఎస్ అధినేత రాజ్ థాక్రే పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉద్ధవ్‌తో ఉన్న విభేదాలపై స్పందిస్తూ, మహారాష్ట్ర ప్రయోజనాలు, మరాఠీ భాషను రక్షించుకునేందుకు తమ మధ్య నెలకొన్న చిన్న చిన్న



వివాదాలను పక్కన పెట్టేందుకు సిద్ధంగా ఉన్నానని స్పష్టం చేశారు. శివసేన (యూబీటీ) చీఫ్ ఉద్ధవ్ థాక్రే సిద్ధంగా ఉంటే, ఆయనతో పనిచేసేందుకు తనకు ఎలాంటి అభ్యంతరం లేదని 2024 లోక్‌సభ ఎన్నికల సమయంలోనే ఆయన చెప్పారు.“పెద్ద సమస్యలు ఎదురైనప్పుడు, మన మధ్య ఉన్న విబేధాలు చిన్నవిగా కనిపిస్తాయి. మా మధ్య ఉన్న విభేదాలను మరాఠీలు అంతగా పట్టించుకోరు. మేము ఇద్దరం కలిసి పనిచేయడం పెద్ద కష్టమేం కాదు. కానీ ఆ సంకల్పం ఉందా? లేదా? అన్నదే ప్రశ్న?” అని రాజ్‌థాక్రే పేర్కొన్నారు. ఇందులో వ్యక్తిగత ఇష్టాఇష్టాలు ఏమీ లేవని, విస్తృత ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకోవడం ముఖ్యమని అన్నారు.

**కండిషన్ అప్లై!**

ఇదే అంశంపై ఉద్ధవ్ థాక్రే స్పందిస్తూ, మహారాష్ట్ర ప్రయోజనాల కోసం తమ మధ్య ఉన్న విభేదాలను పక్కనపెట్టేందుకు సిద్ధంగా ఉన్నామని చెప్పారు. శివసేనలో ఒకప్పుడు బాల్ థాక్రేకు వారసుడి పేరొందిన రాజ్ థాక్రే, ఉద్ధవ్ థాక్రే తీరుతో ఆ పార్టీ నుంచి 2005లో బయటకు వచ్చేశారు. అంతేకాదు మరుసటి ఏడాదే ఎంఎన్ఎస్ పేరుతో సొంతంగా పార్టీ స్థాపించారు.

**బలవంతంగా హిందీ రుద్దితే సహించం: ఉద్ధవ్?**

మహారాష్ట్రలో విద్యార్థులకు బలవంతంగా హిందీ బోధించడాన్ని తాము అనుమతించమని శివసేన (యూబీటీ) అధినేత ఉద్ధవ్ థాక్రే స్పష్టం చేశారు.

తెలంగాణ సేన
TELANGANA SENA TELUGU DAILY
తెలుగు దినపత్రిక
ఆదివారం 20 - 04 - 2025

# రగల్ ఇంద్రవెల్లి అమరవీరులను స్మరించుకుందాం..!!

**నేటికీ నెత్తుటి మరకలకు 46 ఏళ్ళు**
**ఆదివాసి తెగలకు న్యాయం జరగాలి..!!**
**ఏబిసిడిలుగా వర్గీకరణ చేయాల్సిందే..!**
**వెంక గారి భూమయ్య సీనియర్ జర్నలిస్ట్ విశ్లేషణ**




**తెలంగాణ సేన న్యూస్: ఏప్రిల్ 19 నిర్మల్ :** దట్టని అడవుల మధ్యన దాగని గాయం.. చుట్టుముట్టిన ఖాకిల మధ్య నెత్తుటి మరకలై రగిలిన ఇంద్రవెల్లి రగడ.. అమరులారా లాల్ సలాం లాల్ సలాం "రగల్" ఇంద్రవెల్లి అమరవీరుల సాక్షిగా నేటికీ నెత్తుటి మరకలకు 46 సంవత్సరాలు గడిచింది. వారిని స్మరించుకుందాం.. వారి ఆశయాలతో పాటు అడుగు జాడలో ముందుకు సాగుదాం. ఇప్పటికీ ఈ భావి ప్రపంచంలో ఆదివాసుల సమస్యలు పరిష్కారం దాల్చలే..!! పాలకుల పాపానికి ఆదివాసి తెగలు ఇప్పటికీ గూడు లేక తిండి లేక ఎందరో మంది అమాయకులు గిరిజనులు చనిపోతున్నారు. అమరవీరుల సాక్షిగా మరోసారి ఆదివాసులు ఉద్యమం చేయవలసిన అవసరం ఉంది. ఆదివాసి 9 తెగలకు న్యాయం జరగాలంటే అమరవీరుల ఆశయాలు నెరవేరాలంటే, సంక్షేమ ఉద్యోగ ఆర్థికంగా బలపడాలంటే, ఆదివాసులను ఏబిసిడిలుగా వర్గీకరణ చేయాల్సిందే. చట్టబద్ధతలేని వలస లంబాడాలను వెంటనే తొలగించి ఆదివాసులకు న్యాయం చేయాలి, ఆనాడు న్యాయమైన హక్కుల కోసం మనుగడ కోసం ఆదివాసి 9 తెగల గిరిజనులు చేస్తున్న పోరాటాలను సిపిఐ ఎంఎల్ పీపుల్స్ వ్యవసాయ విప్లవం కింద సమీకరించింది. గిరిజన రైతు కూలీ సంఘం నాయకత్వన గిరిజనులు ప్రభుత్వ వ్యతిరేక పోరాటాన్ని తీవ్రంగా చేశారు. చంద్రవంకతో ఉండే గిరిజనుల సంప్రదాయమైన ఎర్రజెండా (రగల్ )జెండా స్థానంలో సుత్తి కొడవలి ఎర్రజెండా అదిలాబాద్ గిరిజన పదాలలో ఎగిరింది. ఆంధ్ర ప్రదేశ్ ప్రత్యేక పోలీస్ ఏపీఎస్పీ బెటాలియన్ ఒకటి కూడా ఇంద్రవెల్లి చేరుకుంది. స్థానిక అప్పర ప్రైమరీ స్కూల్ పోలీస్ క్యాంప్ ఏర్పాటు చేసి ఇంద్రవెల్లి గ్రామానికి చుట్టూ ఎనిమిది కిలోమీటర్ల దూరం పోలీసు వలయంగా ఏర్పడింది. దుర్గ మరణ్యాల మధ్య ఇంద్రవెల్లి ఆ రెండు రోజులు ఖాకివానంగా మారింది. 19 ,20 తేదిలు రెండు రోజుల్లో ఇంద్రవెల్లి అప్రకటిత కర్ఫ్యూ అమల్లో ఉన్నది. 20వ తేదీన ఆ ఊర్లో కనబడిన తెల్లబట్టల మనుషులు ఇద్దరే ఇద్దరు ఒకరు ఆర్డిఓ ఇంకొక్కరు స్థానిక ఎమ్మెల్యే 20వ తేదీ ఉదయం నుంచి మహాసభకు తరలివస్తున్న జనాన్ని ఇంద్రవెల్లికి ఎనిమిది కిలోమీటర్ల దూరంలో అవతలి ఉంచే తరిమి కొట్టడం ప్రారంభించారు. అనడంత ఇంద్రవెల్లికి ఎవరిని ప్రవేశం నివ్వలేదు. లాటి చార్జీలు బస్పాయి ప్రయోగాలు ఆ రోజంతా గిరిజన ప్రజానీకాన్ని ఇంద్రవెల్లి రాకుండా అడ్డుకున్నాయి. సాయంత్రం ఐదు గంటలకు ఇంద్రవెల్లి మహాసభకు వస్తున్న జనం మీద పోలీసులు ఏ హెచ్చరికలు లేకుండా కాల్పులు జరిపించారు. ఎన్ని రౌండ్లో కాల్పులు జరిగాయో లెక్కలేదు కానీ 50 మంది మరణించారని, వందమంది గాయపడ్డారని తెలుస్తున్నది. ఆనాడే వీరోచితంగా నిజం వ్యతిరేక పోరాటం సాగించిన కొమురం భీం వారసత్వాన్ని శ్రీకాకుళ పతము అమరవీరుల కోరన్న, మంగన్న, రెంజీంల వారసత్వాన్నిఅందుకున్న ఈ 50 మంది ఆదివాసి గిరిజన అమరులకు పదును పెట్టిన లాలు సలాం తెలుపుతున్నాం అన్నారు. ఈ 50 మంది ఆదివాసులు కామ్రేడ్స్ పెట్టిన నెత్తుటి అప్పును చివరి నెత్తుటి బొట్టు ధార పోసైన తీరుస్తామని, మాతృభూమి ముందు శపథం చేస్తున్నమని, ఈ సంఘటనపై ఉన్నంత స్థాయి న్యాయ విచారణ జరిపించాల్సిందిగా దోషులను కఠినంగా శిక్షించాల్సిందిగా ఆనాడు ప్రభుత్వానికి డిమాండ్ చేయమని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ సంఘటన పై ఉన్నంతస్థాయి న్యాయ విచారణ జరిపించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామని, న్యాయ విచారణ తలకిందులు చేసే ప్రమాదం ఉంది కనుక విచారణ జరిగిందని రోజులు ఈ హత్యాకాండ కు బాధ్యులైన జిల్లా ఎస్పీ ఎస్పీలతో సహా పోలీస్ అధికారులందరినీ సస్పెండ్ చేయాల్సిందిగా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఓవైపు గిరిజనుల సేవలు పీక్కు తింటూ మరోవైపు గిరిజన సంక్షేమ పథకాల పేరట కోట్ల రూపాయలు ప్రకటిస్తున్న ప్రభుత్వం కపట నీతి దూరంగా ఖండిస్తున్నామని ఆనాడు ఆ ప్రభుత్వంపై దండెత్తారు. ఇప్పటికీ అదే పరిస్థితి. రగల్ ఇంద్రవెల్లి అమరుల సాక్షిగా ఆదివాసి గిరిజనులకు న్యాయం జరగాలంటే మరోసారి వారి ఆశయాలతో ఉద్యమం చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని, రాంజీ గోండు, కొమరం భీమ్ లకు ఇప్పటికీ ఇంకా ప్రభుత్వం గుర్తింపు వలన లేదు అధికారికంగా వర్ధంతి జయంతులు జరుపకపోవడం ఆదివాసులను అవమానించినట్లే కాదా..! అమరులకు నివాళులు అర్పించుకోవాలంటే ఇప్పటికీ పోలీసులు అడ్డుకున్నడమే.. ఐదో షెడ్యూల్లో ఇంకా బానిస బతుకులే... ఇదే నా ఆదివాసులకు స్వేచ్ఛ... ఇకనైనా మేలుకోండి. హక్కులకై ఉద్భవించండి.. (రగల్) ఇంద్రవెల్లి అమరవీరులకు మరోసారి స్మరించుకుందాం రండి.

# విద్యాసంవత్సరం మొదలు కాకముందే ఇంటర్మీడియట్ బోర్డు నిబంధనలకు విరుద్ధగా అక్రమంగా అడ్మిషన్ ప్రక్రియను చేపడుతున్న కార్పొరేట్ జూనియర్ కళాశాలలపై చర్య తీసుకోవాలి

**పాలడుగు శ్రీనివాస్ ఉస్మానియా యూనివర్సిటీ విద్యార్థి ఉద్యమా నేత**



**హైదరాబాద్: ఏప్రిల్ 19: తెలంగాణ సేన న్యూస్ :** విద్య సంవత్సరం మొదలు కాకముందే విద్యార్థుల దగ్గర ఫీజులు వసూలు చేయడం అదే విధంగా ఇంటర్ బోర్డు ఆదేశాలు ఉల్లంఘిస్తూ ఎలాంటి పర్మిషన్ లేకుండా నిబంధనలు పాటించకుండా ఇంటర్ బోర్డు ఒకే గుర్తింపు మీద రెండు మూడు బ్రాంచీలు బాయ్స్ క్యాంపస్ అని గర్ల్స్ అని నడుపుతున్న కాలేజెస్ మీద కఠినమైన చర్యలు తీసుకోవాలి. ఐఐటీ జేఈఈ కోచింగ్ పేరుతో అకాడమీలు పెట్టి వర్కింగ్ హాస్టల్ పేరుతో హైద్రాబాద్ చుట్టూ పుట్టగొడుగుల్లా వెలిసిన కార్పొరేట్ జూనియర్ కాలేజీ మాఫియా కు అడ్డుకట్ట వేయాలి. లక్షల్లో ఫీజులు వసూలు చేస్తున్నా విద్యను వ్యాపారంగా మారుస్తున్న వారిపై కనీస చర్యలు తీసుకోకుండా విద్యాశాఖ అధికారులు నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరించడం సిగ్గు మలిన చర్యగా భావిస్తున్నాం. స్పార్క్, కో-స్పార్క్ ఎయిమ్స 360 ,అనే కొత్త పేరుతో లక్షలాది రూపాయలు వసూలు చేస్తూ హాస్టల్స్ తెరిచి నాణ్యమైన ఆహారం అందించకుండా విద్యార్థుల ఆరోగ్యంతో ఆడుకుంటున్నారు.ఎంతో మంది విద్యార్థులు ఆత్మహత్యలు కూడా చేసుకున్నా కూడా నారాయణ శ్రీ చైతన్య ఎక్సలెన్సియా అగస్త్య రిసోనెన్స్ ఇలా గ్రేటర్ హైదరాబాద్ చుట్టూ పుట్టగొడుగుల్లా రోజుకొక విద్యాసంస్థలకు డబ్బులు ధ్యేయంగా తెరుస్తున్నారు హాస్టల్స్ లో ఎలాంటి మౌలిక సౌకర్యాలు కల్పించకుండా చిన్న గదులలో ఇరవై ముప్పై మందిని ఉంచి కోచింగ్ ఇస్తున్నారు.మొదటి సంవత్సరం అయిపోయాక విద్యార్థుల తల్లిదండ్రుల సెంటిమెంట్ మీద క్యాష్ చేసుకుంటున్నారు వేరే కాలేజీకి వెళ్ళలేరు కాబట్టి రెండవ సంవత్సరం కి 30 నుండి 40 శాతం ఫీజులు పెంచుతున్నారు. అదే విధంగా ఇలా అక్రమంగా నడిపించడానికి గతంలో ఏదైనా విద్యార్థి సంఘాల లో పనిచేసిన వారిని ఎవరినో ఒకరిని నియమించుకొని కార్పోరేట్ యాజమాన్యం తన లాభాల కోసం విద్యను వ్యాపార కేంద్రంగా మార్చుతున్నారు. అలాగే విద్యాశాఖ అధికారులు ఇంటర్ బోర్డులో ఫిర్యాదు చేసినా ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం గమనార్హం. అధికారులకు వాళ్ల వాళ్ల పనులు అయితే చాలు.ఎలాంటి చర్య తీసుకోరు ఇదంతా ఎప్పుడు జరిగే విషయమే అని అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. శాఖా పరమైన చర్యలు ఏనాడు తీసుకున్న దాఖలాలు లేవు ఎందుకు తీసుకోలేదు అంటే జిల్లా మొత్తంలో ఒక ఆఫీసర్ నే ఉన్నాను రోజువారీగా మాకు మీటింగులు అకాడమిక్ పనులు ఆఫీస్ వర్క్ లో ఉంటాయి మాకు పని ఒత్తిడి ఉంటుంది అని కుంటి సాకులు చెప్పడం మామూలు అయిపోయింది నేరుగా విద్యార్థుల తల్లిదండ్రులు వస్తేనే మేము యాక్షన్ తీసుకుంటాము అని కొంతమంది ఆఫీసర్లు చెప్పడం చాలా విడ్డూరమైన విషయం కేవలం జూనియర్ కాలేజ్ అని మరియు కాలేజ్ కోడ్ మాత్రమే బొడ్డు మీద ఉండాలని నిబంధనలు ఉన్నా కొత్త కొత్త పేర్లు పెట్టి మాయ చేస్తున్నారు వీటి మీద ఎలాంటి చర్యలు ఉండవు హాస్టళ్లకు పర్మిషన్లు ఉండవు ఇది ఏమిటి అని ప్రశ్నిస్తే అది మా పరిధిలోకి రాదు దానికి సంబంధించిన జీవోలు ప్రభుత్వం నుండి మాకు రాలేదు అని అంటారు. ఇలా అనేక సమస్యలు ఉత్పన్నమవుతున్న విద్యాశాఖ ఏమీ చేయలేని పరిస్థితి. కావున ప్రభుత్వం వెంటనే వీటి మీద చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నాం.

# ప్రజల భూ సమస్యలకు శాశ్వత పరిష్కారమే ధ్యేయంగా భూభారతి అమలు




**బాసర: తెలంగాణ సేన :ఏప్రిల్ 19 :** నిర్మల్ జిల్లా బాసర మండల కేంద్రంలో కీర్గుల్ కె గ్రామంలో రాష్ట్రంలో ప్రజల భూ సమస్యలకు శాశ్వత పరిష్కారాలు చూపటమే లక్ష్యంగా ప్రభుత్వం భూభారతిని ప్రారంభించిందని బాసర మండల తాసిల్దార్ పవన్ చంద్ర. అన్నారు. భూభారతి పోర్టల్ అమలులో భాగంగా బాసర మండలం కీర్గుల్ కె). గ్రామం వీడీసీ భవనంలో భూభారతి చట్టం - 2025 అవగాహన . ఈ సందర్భంగా తాసిల్దార్ పవన్ చంద్ర. మాట్లాడుతూ భూముల విషయంలో ఎలాంటి సమస్యలు ఏర్పడిన సంవత్సర కాలంలో పరిష్కరించుకోవడానికి భూభారతి ద్వారా అవకాశం ప్రభుత్వం కల్పించిందన్నారు. భూ సమస్యలపై గతంలో కోర్టులను ఆశ్రయించే వారు అని నేడు కోర్టులను ఆశ్రయించ కుండానే షెడ్యూల్ (ఏ) ను ఏర్పాటు చేసి భూమి విలువ ఐదు లక్షలు లోపు ఉన్న పక్షంలో ఆర్డీవో స్థాయి, ఐదు లక్షల పైగా ఉన్న పక్షంలో కలెక్టర్ స్థాయి అధికారులు సమస్యను పరిష్కరించడానికి అవకాశం కల్పించాలని తెలిపారు. భూమి విషయంలో దరఖాస్తు చేసుకున్న వ్యక్తి ఆ రోజు నుండి సంవత్సరకాలంలోపు సమస్యను పరిష్కరించడం జరుగుతుందన్నారు. కలెక్టర్ స్థాయిలో సమస్యను పరిష్కారం కానిపక్షంలో సి సి ఎల్ ఏ కు ఫిర్యాదు చేసుకోవచ్చని సూచించారు. ప్రస్తుతం మండల తాసిల్దార్లు, సబ్ రిజిస్టర్ అధికారులు రిజిస్ట్రేషన్ ప్రక్రియను కొనసాగిస్తున్నారని, ఇకనుండి చేసే రిజిస్ట్రేషన్ లను అన్ని పరిశీలించిన అనంతరమే రిజిస్ట్రేషన్ ప్రక్రియ ముగుస్తుందని తెలిపారు. గతంలో ధరణిలో కొన్ని లోపాలుండడం వల్ల భూ సమస్యలు పరిష్కారం కాలేదని, ఇప్పుడు ప్రభు త్వం రూపొందించిన భూ భారతిలో వాటిని సరి చేసిందన్నారు. భూ భారతిలో రెవెన్యూ రికార్డులను సరిగ్గా మె యింటెన్ చేస్తారని, ప్రతి సంవత్సరం భూముల రికార్డుల ను తీసి ఆ ఫైళ్లను తహసీల్దార్ కార్యాలయంలో భద్రవరు స్తామన్నారు. ఇప్పుడు అమలు చేస్తున్న భూభారతిలో సై తం ఎలాంటి లోపాలున్నా తమ దృష్టికి తీసుకురావాలని కోరారు,భూమికి సంబంధించి ఏదైనా తప్పు జరిగితే సంబంధిత తహసీల్దార్ దృష్టికి తీసుకువెళ్లవచ్చని అక్కడ పరిష్కారం కాకపోతే ఆర్టీవోకు అప్పీలు చేసుకోవచ్చని క్కడ కూడా న్యాయం జరక్కపోతే కలెక్టర్కు అప్పీలు చేసు కునే అవకాశం భూభారతిలో ఉందని తెలిపారు. భూమి హక్కుల రికార్డులని మోసపూరితంగా మార్చి ప్రభుత్వ భూములు. అసైన్డ్ భూములు. దేవదాయ భూములకు ఎవరైనా పట్టలు పొందితే వాటిని రద్దు చేయొచ్చు ఈ సందర్భంగా తాసిల్దార్ పవన్ చంద్ర .పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా రైతులకు భూభారతి పోర్టల్ లో ఉన్న వివిధ అంశాలపై అవగాహన కల్పించారు. ఈ అవగాహన సదస్సులో గిరిజవర్ అభినయ . గ్రామపంచాయతీ కార్యదర్శి కృష్ణవేణి. ఫీల్డ్ ఆఫీసర్ , రైతులు. మరియు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక ఎన్నికలు పెట్టే దమ్ము ఈ ప్రభుత్వానికి లేదు..!

**బడే నాగజ్యోతి మాజీ జడ్పీ చైర్మన్ టిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్**



**కొత్తగూడ తెలంగాణ సేన :** రజతోత్సవ సభను విజయవంతం చేయండి ములుగు నియోజకవర్గంలోని కొత్తగూడ మండలంలో జరిగిన సన్నాహక సమావేశంలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు కోమ్మనబోయిన వేణు అధ్యక్షతన ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ బడే నాగ జ్యోతి మాట్లాడుతూ ఈ నెల 27న వరంగల్ జిల్లా ఎల్కతుర్తిలో బీఆర్ఎస్ రజతోత్సవ సభను పండుగలా నిర్వహించబోతున్నామని ఈ కార్యక్రమానికి ముఖ్య నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో తరలివచ్చి సభను విజయవంతం చేయాల్సిన బాధ్యత కార్యకర్తలపై ఉన్నదన్నారు, ఒక్కొక్కరు ఒక బాధ్యత తీసుకుని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి తెలిపారు.నేడు రాష్ట్ర ప్రభుత్వం పాలన ఎలా ఉందో ప్రజల్లో చర్చ నడుస్తుందని తెలిపారు.పార్టీ రజతోత్సవం సందర్భంగా ప్రతి గ్రామంలో పార్టీ జెండా ఎగరవేయాలని తెలిపారు.గ్రామ పంచాయతీ రాజ్ వ్యవస్థ పూర్తిగా పడకేసిందని,మనం ఉన్నప్పుడు పచ్చగా కళకళలాడిన పల్లే ప్రకృతి వనం ఇప్పుడు ఎండిపోయాయి తెలిపారు.కేసీఆర్ ఆనవాళు చెరుపుదాం అనే ఆరాటమే తప్పితే అభివృద్ధి మీద దృష్టి లేదని,రైతు బంధు లేదు,రుణమాఫి లేదు పూర్తిగా అమలు కాలేదని ఒకప్పుడు సక్రమంగా వచ్చిన రైతుబంధు ఇప్పుడు ఎందుకు రావడం లేదని, అన్నారు ఇది వాయిదాల ప్రభుత్వం తప్ప అభివృద్ధి చేసే ప్రభుత్వం కాదని తెలిపారు. ప్రజలు,రైతులు రైతు కూలీల ఇలా అన్ని వర్గాల్లో ఈ ప్రభుత్వం మీద వ్యతిరేకత వచ్చిందని, అన్నారు. తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధి చేసేది కేసీఆర్ మాత్రమే తెలిపారు. తదనంతరం రజోత్సవ సభ పోస్టర్లను ఆవిష్కరించారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్ దేశిడి శ్రీనివాస్ రెడ్డి గారు, సీనియర్ నాయకులు వీరన్న, నెహ్రూ నాయక్, ఢిల్లీ మోహన్ రావు, సురేష్ నాయక్, భూపతి, తిరుపతి, సాయి కిరణ్, రమేష్ నాయక్, సంతోషరాణి, పెద్ద ఎత్తున కార్యకర్తలు పార్టీ ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# వ్యసనాలు మారక ద్రవ్యాల బారిన పడకుండా యువతను చైతన్యపరచాలి

**ఉపాధి కోసం విద్యపై దృష్టి పెట్టి జీవిత లక్ష్యాన్ని చేరుకొని విధంగా కృషి చేయాలని**
**డి వై ఎఫ్ ఐ యువ చైతన్య సైకిల్ యాత్ర లో సీఐ వి సంతోష్ కుమార్,**
**డాక్టర్ ఎడ్ల అనిల్ కుమార్ రెడ్డి**



**భువనగిరి ప్రతినిధి, తెలంగాణ సేన న్యూస్ ,ఏప్రిల్ 19 :** యువత మాదక ద్రవ్యాలకు, చెడు వ్యసనాలకు బానిసలుగా మారకూడదు అని సీఐ. వి సంతోష్ కుమార్, డాక్టర్ ఎడ్ల అనిల్ కుమార్ రెడ్డి లు ఉద్బోధించారు.డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో డ్రగ్స్, గంజాయి , ఆన్ లైన్ బెట్టింగ్ ల బారిన పడకుండా భారత ప్రజాతంత్ర యువజన సమైక్య (డివైఎఫ్ఐ )ఆధ్వర్యంలో యువ చైతన్య సైకిల్ యాత్ర కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.శనివారం ముత్తిరెడ్డిగూడెం గ్రామంలో ఎస్ఎఫ్ఐ విద్యార్థిని విభాగం కన్వీనర్ కూకుట్ల శివాని అధ్యక్షతన జరిగింది.గ్రామాలలో యువత ఖాళీ సమయాలలో ఉపాధి కోసం విద్యపై దృష్టి సారించి జీవిత లక్ష్యాన్ని చేరుకునే విధంగా కృషి చేయాలని సూచించారు. సందర్భంగా ముఖ్య అతిథులు మాట్లాడుతూ భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్యా (డివైఎఫ్ఐ) నిర్వహిస్తున్న యువ చైతన్య సైకిల్ యాత్ర ను అభినందించారు. ఇలాంటి కార్యక్రమాలతో యువతను మేలుకొలుపాలని సూచించారు.సమాజంలో అనేక మంది డ్రగ్స్ గంజాయి కి బానిసలుగా మారి తమ జీవితాలను నాశనం చేసుకుంటున్నారని, ఆన్ లైన్ బెట్టింగ్ లతో కుటుంబాలను బజారున పడుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.డివైఎఫ్ఐ యువజన సంఘం చేస్తున్న కృషిని జిల్లావ్యాప్తంగా విస్తరిస్తే మరింత యువతకు ఉపయోగకరంగా ఉంటుందని మా వైపు నుంచి అన్ని రకాల సహాయ సహకారాలు ఉంటుందని వెల్లడించారు. యాత్రకు సంఘీభావంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కొండమడుగు నరసింహ మాట్లాడుతూ యువతను చైతన్యం చేసే యాత్రలు రాజకీయ పార్టీలు తీసుకోవాలని కోరారు. జిల్లా బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి బొల్లెపల్లి కుమార్ మాట్లాడుతూ డ్రగ్స్ గంజాయి తో అనేక రకాలుగా అనారోగ్య సమస్యలు, సమాజపరంగా కేసుల లో చిక్కుకుంటే చట్టాలు కఠినంగా ఉన్నాయని తెలిపారు .వ్యసనాలకు యువతి, యువకులు లోను కావద్దని కోరారు. అదేవిధంగా సభలో గ్రామ మాజీ సర్పంచ్ మాకోల సత్యం, మాజీ ఎంపీటీసీ రాంపల్లి కృష్ణ, కాంగ్రెస్ నాయకులు ఎడ్ల శ్రీనివాస్, సైకిల్ యాత్ర బృంద దానికి నాయకత్వం వహిస్తున్న గడ్డం వెంకటేష్, పల్లె మధు కృష్ణ, కవిడే సురేష్, బండారు శ్రవణ్, దుబ్బాక జగన్, ఎండి సోహెల్, జోకు మహేష్, పిఎన్ఎం జిల్లా కార్యదర్శి ఈర్లపల్లి ముత్యాలు, శ్రీమన్, డివైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు దయ్యాల మల్లేష్, ఎండి. సలీం, జిఎంపిఎస్ జిల్లా అధ్యక్షులు దయ్యాల నర్సింహ, రజక సంఘం జిల్లా కార్యదర్శి వడ్డెబోయిన వెంకటేష్, సిపిఎం మండల కార్యదర్శి వర్గసభ్యులు కొండ అశోక్, సిపిఎం శాఖ కార్యదర్శి కుకుట్ల కృష్ణ, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి కూకుట్ల చొక్కాకుమారి, ఐద్వా మండల కమిటీ సభ్యురాలు కొండ హైమావతి, యువజన సంఘం నాయకులు సాజిద్, నేహల్ తోపాటు గ్రామ యువత, ప్రజలు పాల్గొన్నారు.

# గజ్వేల్ లో ద్వారక హొటల్ ప్రారంభం



తెలంగాణ సేన న్యూస్సిద్దిపేట జిల్లా గజ్వేల్ లో శనివారం ద్వారక హొటల్ ప్రారంభ పూజ కార్యక్రమం లో పాల్గొన్న టి పీసీసీ అధికార ప్రతినిధి బండారు శ్రీకాంత్ రావు మాట్లాడుతూ ద్వారక హొటల్ యాజమాన్యం కు అభినందనలు తెలిపారు గజ్వేల్ వ్యాపారానికి అనుకూల ప్రాంతం అని ద్వారక హొటల్ వినియోగ దారుల మన్నన పొందుతూ స్వచ్ఛమైన వస్తువులతో రుచికరమైన ఆహారం అందజేసి ప్రజల మన్నన పొందాలని అన్నారు ఈ కార్యక్రమంలో గజ్వేల్ ఆత్మ కమిటీ చైర్మన్ మల్లారెడ్డి,డైరెక్టర్ సయ్యద్ బాబా,నాయకులు భాను ప్రకాష్ రావు, కప్ప భాస్కర్,ద్వారక హొటల్ యాజమాన్యం, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఆర్జీయూకేటీ అధ్యాపకుల నిరవధిక సమ్మెకు సిద్ధం



**తెలంగాణ సేన న్యూస్ ఏప్రిల్ 19(నిర్మల్ జిల్లా) :** ఆర్జీయూకేటీ (రాజీవ్ గాంధీ యూనివర్శిటీ ఆఫ్ నాలెడ్జ్ టెక్నాలజీస్) అధ్యాపకులు, టీచింగ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈ నెల 21వ తేదీ నుంచి నిరవధిక సమ్మెకు సిద్ధమవుతున్నారు. ఒప్పంద ప్రాతిపదికన పనిచేస్తున్న విశ్వవిద్యాలయ అధ్యాపకులను రెగ్యులరైజ్ చేసిన తరువాతే కొత్తగా రెగ్యులర్ నోటిఫికేషన్ జారీ చేయాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నారు. ఈ మేరకు సమ్మె నోటీసును సంబంధిత అధికారిగా ఉన్న ఏవో రణధీర్కు అందించామని అసోసియేషన్ అధ్యక్షుడు శ్రీశైలం తెలిపారు. గత 17 సంవత్సరాలుగా ఒప్పంద ప్రాతిపదికన విద్యాభందువులుగా పని చేస్తున్న తమను ఇప్పటికీ రెగ్యులర్ చేయకపోవడాన్ని నిరసిస్తూ ఉద్యమానికి దిగుతున్నామని వెల్లడించారు.జీవో నెంబర్ 21ను రద్దు చేసి, ఉపాధ్యాయ వ్యవస్థను సమర్థవంతంగా బలోపేతం చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ప్రజాప్రభుత్వం వెట్టిచాకిరిని నిర్మూలించాలి అనే ఆశాభావాన్ని కూడా వ్యక్తం చేశారు.ఈ సమావేశంలో డా. ఎన్. విజయ్ కుమార్, మంద సతీష్ కుమార్, శ్రీధర్, తిలక్ రెడ్డి, డా. బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# భువనగిరి స్వర్ణగిరి దేవస్థానంలో గిరి ప్రదక్షణ



**భువనగిరి ప్రతినిధి ,తెలంగాణ సేన న్యూస్ :** యాదాద్రి తిరుమల స్వర్ణగిరి వెంకటేశ్వర స్వామి శ్రావణ జన్మ నక్షత్రం పురస్కరించుకొని, ఏప్రిల్ 22 న మంగళవారం రోజున ఉదయం 6:15 నిమిషాలకు యాదాద్రి తిరుమల స్వర్ణగిరి గిరి ప్రదక్షణ కార్యక్రమంలో పాల్గొనే భక్తులు వేకువజామున భక్తులు హిందూ సాంప్రదాయ దుస్తులలో పాదాల వద్దకు రావాలని విజ్ఞప్తి చేశారు.

# అక్రమంగా నల్ల మట్టి తరలింపు

**చూసి చూడనట్లు వ్యవహారిస్తున్న అధికారులు**

**ముధోల్:19ఏప్రిల్(తెలంగాణ సేన న్యూస్) :** నియోజకవర్గ కేంద్రమైన ముధోల్ లో మట్టి మాఫియా దళారులు అక్రమంగా నల్లమట్టినీ కుంట చెరువు నుండి అక్రమంగా మట్టిని తరలిస్తున్న అధికారులు చూ సి చూడనట్లు వ్యవహరిస్తున్నారని ప లువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. శనివారం కుంట చెరువు నుండి మ ట్టిని జేసిబి సాయంతో ట్రాక్టర్లలో ఎ లాంటి అనుమతులు లేకుండా తరలించడంతో బీజేపీ అధ్యక్షులు కోరిపోత న్న,గ్రామస్తులు, రైతులు అడ్డుకున్నా రు. ఈ విషయమై అధికారులకు చెప్పి న పట్టించుకోవడంలేదని వాపోతున్నా రు నిబంధనలకు విరుద్ధంగా తవ్వకా లు జరిపి కుంట చెరువులో భారీ భారీ గుంతలు ఏర్పడడంతో వర్షాకాలంలో గుంతల్లో నీటితో నిండిపోవడంతో గ్రా మానికి అనుకోని చెరువు ఉన్నందున పశువులు, రైతులు ప్రమాదాలు జరిగి ప్రాణాలు కోల్పోయే పరిస్థితి ఉందన్నా రు.మట్టి మాఫియా ఇష్టారాజ్యాంగ త వ్వకాలను చేపట్టి సొమ్ము చేసుకుం టున్నారని పేర్కొంటున్నారు. ఇప్పటికై నా సంబంధిత అధికారులు అక్రమ మట్టి తవ్వకాలను నిలిపివేయాలని గ్రామస్తులు,రైతులు కోరుతున్నారు.

# గందరగోళంగా ఇందిరమ్మ కమిటీ అవగాహన సదస్సు

**కమిటీల్లో పేర్లు తారుమారు**



**ముధోల్:19ఏప్రిల్(తెలంగాణ సేన న్యూస్)(స్టాఫ్ రిపోర్టర్ విజయ్ కుమార్) :** మండలంలోని కారేగాం గ్రా మంలో అధికారులు సమక్షంలో గ్రామ సభలో ఇందిరమ్మ కమిటీని తీర్మానిం చిన కమిటీలో ఇద్దరి పేర్లను కనిపించ కపోవడంతో సదస్సు గందరగోళంగా ఏర్పడడంతో గ్రామస్తులు తీవ్ర ఆగ్ర హం వ్యక్తం చేశారు. శనివారం మం డల కేంద్ర మైన ముధోల్ లోని ఎంపీడీ వో కార్యా లయంలో ఇందిరమ్మ ఇండ్ల కమిటీల అవగాహన సదస్సును నిర్వ హించా రు. ఈ సందర్భంగా గ్రామస్తు లు మా ట్లాడుతూ.. ఇందిరమ్మ ఇండ్ల కమిటీల ఎన్నిక రాజకీయ పార్టీ నేత లు తమ రాజకీయ ప్రభావాన్ని ఉప యోగించారని అన్నారు.గత సంవత్స రం జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు గ్రా మసభలో ఏడుగురు పేర్లను తీర్మా నించారు. దీం తో శనివారం ఇందిర మ్మ కమిటీలో పద్మల్ల గంగారెడ్డి, మే తరి నారాయణ కు బదులు ఇతర పా ర్టీకి చెందిన బద్దన్న, కిష్టారెడ్డి పేర్లు ఉ న్నాయని తెలిపారు. వెంటనే సంబం ధిత పేర్లను తొలగించా లని గ్రామస భలో తీర్మానించిన ఇంది రమ్మ కమి టీని ఏర్పరచాలని ఎంపీ డీవో శివకు మార్ కు వినతి పత్రాన్ని అందజేశారు. దీంతో గ్రామసభలో తీర్మానించిన ఇం దిరమ్మ కమిటీల ఇండ్ల జాబితాను పై అధికారులకు పంపించామని ఎం పీడీవో శివకుమార్ తెలిపారు.ఈ కార్యక్రమంలో బిజెపి ముధోల్ మండల అధ్యక్షుడు కోరి పోతన్న,జి.సాయి మోహన్, ఎం.నారాయణ, పుండ్లీక్, గంగారెడ్డి, కె.నారాయణ రెడ్డి,లాస్మా రెడ్డి, నర్సారెడ్డి, శ్రీకాంత్, కారేగాం గ్రామస్థులు, తదితరులు పాల్గొన్నారు.

# వక్ఫ్‌బోర్డ్ సవరణ చట్టాన్ని రద్దుచేయండి



**తెలంగాణ సేన :ఏప్రిల్ 19:బాసర :** నిర్మల్ జిల్లా బాసర మండల కేంద్రంలో ముస్లిం మైనార్టీలకు నష్టం కలిగించే వక్ఫ్ సవరణ చట్టాన్ని కేంద్ర ప్రభుత్వం వెంటనే రద్దు చేయాలని ఐదు మస్జిద్ కమిటీ సభ్యులు ముస్లిం మైనారిటీ సంఘం సభ్యులు షాణవాజ్ , సయ్యద్ అలీ. పసియోద్దీన్ ఆధ్వర్యంలో హైదరాబాద్ దరుసలేంలో జరిగే బహిరంగ సభకు బస్సుల ద్వారా బయలుదేరారు బాసర ముస్లిం మైనార్టీ సోదరులు నిరసన నిర్వహించి నిరసన తెలిపారు. శనివారం శారద నగర్ నుండి లోని మసీదు లో ప్రత్యేక ప్రార్థనలు చేసి వందలాదిమంది ముస్లింలు వక్ఫ్ చట్ట సవరణకు వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ నిరసన నిర్వహించారు. కూడలిలో మానవహారంగా ఏర్పడి కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా,వక్ఫ్ చట్ట సవరణకు మద్దతు తెలిపిన పార్టీలకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ముస్లింల నిరసన చేశారు. కేంద్ర ప్రభుత్వం వక్ఫ్ చట్ట సవరణను ఉపసంహరించుకోకపోతే దేశవ్యాప్తంగా ముస్లింల ఆధ్వర్యంలో భారీగా నిరసన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జేఏసీ కమిటీ నాయకుడు లాల్మియా నిర్వహించారు చలో హైదరాబాద్ అంటూ ముస్లిం మైనారిటీ పెద్ద సంఖ్యలు తరలిరావాలని జేఏసీ నాయకుడు పిలుపునిచ్చారు.

# నూతన దంపతులకు శుభాకాంక్షలు తెలిపిన తుంగతుర్తి రవి



**భువనగిరి ప్రతినిధి, తెలంగాణ సేన న్యూస్ ,ఏప్రిల్ 19 :** ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ వ్యక్తిగత సహాయకుడు ధరావత్ చిరంజీవి ,దివ్య నూతన దంపతులను, పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తుంగతుర్తి రవి ఆశీర్వదించారు. శనివారం రిసెప్షన్ వేడుకలో హార్దిక శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ నేతలు పాల్గొన్నారు. ముఖ్యంగా పార్టీ నాయకులు మజర్, నాగరాజు, మహేష్ గారితో పాటు ఆర్.వి టీం సభ్యులు నరేష్, తిరిపి, శ్రీకాంత్, శ్రీనివాస్, శివశంకర్ తదితరులు హాజరై, కొత్త దంపతులను ఆశీర్వదించారు.

తెలంగాణ సేన
TELANGANA SENA TELUGU DAILY
తెలుగు దినపత్రిక
ఆదివారం 20 - 04 - 2025

# బిఆర్ఎస్ పార్టీ రజతోత్సవాని కి శ్రేణులను సమాయత్త పరుస్తున్న నేతలు

**వరంగల్ జిల్లా ఎల్కతుర్తి ఎక్స్ రోడ్ లో ఏప్రిల్ 27 న బహిరంగ సభ విజయవంతం చేయండి**

**మాజీ ఎమ్మెల్యేలు ఫైళ్ళ శేఖర్ రెడ్డి ,బూడిద బిక్షమయ్య గౌడ్ లు**



**భువనగిరి ప్రతినిధి తెలంగాణ సేన న్యూస్ ఏప్రిల్ 19 :** భారత రాష్ట్ర సమితి రజతోత్సవ బహిరంగ సభను విజయవంతం చేయాలని, భువనగిరి, ఆలేరు మాజీ ఎమ్మెల్యేలు ఫైళ్ళ శేఖర్ రెడ్డి, బూడిద బిక్షమయ్య గౌడ్ లు పిలుపునిచ్చారు. శనివారం భువనగిరి నియోజకవర్గంలోని వలిగొండ మండల కేంద్రంలో, సాయి గణేష్ ఫంక్షన్ హాల్ లో ఫైళ్ల శేఖర్ రెడ్డి సన్నాహక సమావేశంలో మాట్లాడుతూ, యాదాద్రి భువనగిరి జిల్లా నుంచి భారీ ఎత్తున పార్టీ శ్రేణులను, వరంగల్ జిల్లా ఎల్కతుర్తి లో జరిగే బహిరంగ సభకు కదిలించాలి అని కోరారు.అన్ని రంగాల వర్గాల ప్రజల భారీ ఎత్తున రావడానికి సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. పార్టీలోని మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు ,కర్షక, కార్మిక, విద్యార్థి ,మహిళ ,ఉద్యోగ వింగులు ప్రతి ఒక్కరు తమ బాధ్యతగా జన సమీకరణ కోసం కావలసిన ఏర్పాట్లను పూర్తిచేసుకుని కదలాలని కోరారు. ఆలేరు నియోజకవర్గం మూట కొండూరు మండల కేంద్రంలో జరిగిన సమావేశంలో జిల్లాలోని పార్టీ శ్రేణులకు సభ విజయవంతం బూడిద బిక్షమయ్య గౌడ్ పలు సూచనలు సలహాలు చేశారు. నూతనోత్తేజాన్ని నింపడానికి నియోజకవర్గాల వారీగా సభలు సమావేశాలతో నాయకులు మునిగిపోయారు.

# ముఖ్యమంత్రి సహాయ చెక్కు అందజేసిన కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి బిట్ల శ్రీనివాస్.



**కొత్తగూడ తెలంగాణ సేన :** మండలంలోని గుండం గుడి తండ కు చెందిన బోడ అమ్ములు కు తెలంగాణ రాష్ట్ర మంత్రివర్యులు డాక్టర్ అనసూయ సీతక్క వారి ఆదేశాల మేరకు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కు 21500 రూ.. గల చెక్కు ను లబ్ధిదారులకు అందజేసిన కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి బిట్ల శ్రీనివాస్.

# విద్యుత్ పోలును ఢీకొన్న బొలోరో వాహనం




**కొత్తగూడ తెలంగాణ సేన :** తృటిలో తప్పిన ప్రమాదం విద్యుత్ స్తంభానికి ఢీకొన్న బోలోరో వాహనం విరిగిన విద్యుత్ పోలు . డ్రైవర్ బాలు కు తప్పిన ప్రమాదం మహబూబాబాద్ జిల్లా కొత్తగూడ మండలం ఓటాయి జరిగింది అసలే ఎండాకాలం ఆపై ఎండలో వాహనం నడుపుతూ వేసవి దాటికి కంటి కునుకు తీయగా అదుపుతప్పి ఉబ్బని నర్సయ్య , రాగం కిష్టయ్య వారి ఇంటి వద్ద ఉన్న విద్యుత్ పోలును ఢీకొనగా విద్యుత్ పోలు విరిగినది వెంటనే చకాచక్యంగా ఇద్దరు యువకులు త్రుటిలో ప్రాణాల నుండి బయటపడ్డారు వెంటనే అప్రమత్తమైన గ్రామ హెల్పర్ రాపాక రవి ట్రాన్స్ఫర్ వద్దకు వెళ్ళి విద్యుత్ సౌకర్యాన్ని నిలిపివేశారు ఓటాయి పరిసర ప్రాంతాల చుట్టు గ్రామాలలో విద్యుత్ అంతరాయం కలిగినప్పుడు చకాచక్యంగా రాపాక రవి హెల్పర్ వారు చేస్తున్న సేవలను ప్రజలు అభినందించారు ఇట్టి విషయాన్ని అధికారులకు వెంటనే తెలియజేసిన రవి.

# జాతీయ బ్యాట్మెంటన్ టీం కెప్టెన్ శ్రీ జీవీ,పదవి విరమణ..



**తెలంగాణ సేన న్యూస్ బాలనగర్ శుక్రవారం 18 :** సీనియర్ ఉద్యోగి జాతీయ బ్యాట్మెంటన్ టీం కెప్టెన్ శ్రీ జీవీ రమణ యాదవ్ పదవి విరమణ ఫంక్షన్ లో పాల్గొన్న ముఖ్య అతిథులు తెలంగాణ రాష్ట్ర బీసీ ఐక్యవేదిక అధ్యక్షులు బేరి రామచంద్ర యాదవ్ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా మేదరి సంఘం అధ్యక్షులు కొంటుముకుందం శ్రీ చంద్రమౌళి బీసీ ఫెడరేషన్ అధ్యక్షులు ఆర్కే సాయన్న ముదిరాజ్ బృందం. నేషనల్ బ్యాట్మెంటన్ కెప్టెన్ హెచ్ ఏ ఎల్ సీనియర్ ఎంప్లాయ్ శ్రీ జీవీ రమణ యాదవ్ గారి పదవి విరమణ మహోత్సవ సన్మాన కార్యక్రమం హెచ్ ఏ ఎల్ కమ్యూనిటీ హాల్లో అంగరంగ వైభవంగా జరిగింది ముఖ్య అతిథులు తెలంగాణ రాష్ట్ర బీసీ ఐక్యవేదిక అధ్యక్షులు బేరి రామచందర్ యాదవ్ మల్కాజిగిరి మేడ్చల్ జిల్లా మేదరి సంఘం అధ్యక్షులు కొంటూ ముకుందం బృందం శ్రీ రమణ యాదవ్ ఘనంగా శాలువాలతో పూలదండలతో ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా పెద్దలు హెచ్ ఏ ఎల్ యూనియన్ నాయకులు అనేకమంది ప్రసంగించడం జరిగింది. బేరి రామచంద్ర యాదవ్ మాట్లాడుతూ రిటైర్మెంట్ తర్వాత రమణ అన్న యువతను బ్యాట్మెంటన్ కాకుండా అన్ని గేమ్స్ లో ట్రైనింగ్ ఇవ్వాలని బ్యాట్మెంటన్ శిక్ష.

# శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ గజ్వేల్ బ్రాంచ్ లో ఉద్యోగ అవకాశాలు




**తెలంగాణ సేన న్యూస్ :** శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ గజ్వేల్ బ్రాంచ్ లో ఉద్యోగ అవకాశాలు ఉన్నాయని బ్రాంచ్ మేనేజర్ నాగరాజు అన్నారు శనివారం సిద్దిపేట జిల్లా గజ్వేల్ లోని తూప్రాన్ రోడ్ లో గల శ్రీ రామ్ లైఫ్ ఇన్సూరెన్స్ గజ్వేల్ బ్రాంచ్ మేనేజర్ ఈద నాగరాజు మాట్లాడుతూ నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు లైఫ్ ఇన్సూరెన్స్ బ్రాంచ్ లో ఉన్నాయని, గజ్వేల్, తూప్రాన్, రాయపోల్ ,దౌల్తాబాద్, తొగుట బొంపల్లి కొండపాక నంగునూరు, కుకునూరు పల్లి జగదేవపూర్, మర్కుక్, వర్గల్, ములుగు, మండలాల్లో శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ లో యువతి యువకులకు ఉద్యోగ అవకాశాలు ఉన్నాయని, అభ్యర్థులు ఏదైనా డిగ్రీ ఉత్తీర్ణులై 20 సంవత్సరాల నుండి 35 సంవత్సరాల లోపు వయస్సు గల పురుషులు, మహిళలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, నెలకు 18 వేల రూపాయల సాలరీ ఇవ్వడం జరుగుతుందని నిరుద్యోగులు ఉద్యోగం చేయాలి అనుకునేవారు 9505048099 ఫోన్ నంబర్ లో సంప్రదించవచ్చని అన్నారు.

# పశ్చిమబెంగాల్ లో రాష్ట్రపతి పాలన విధించాలి

**కలెక్టర్ ఏవో కు సమర్పించిన వినతి పత్రం**

**విశ్వహిందూ పరిషత్ జిల్లా కార్యదర్శి సుక్కల శ్రీశైలం**



భువనగిరి ప్రతినిధి, తెలంగాణ సేన న్యూస్, ఏప్రిల్ 19 : పశ్చిమ బెంగాల్ లో రాష్ట్రపతి పాలన విధించాలని, విశ్వహిందూ పరిషత్ జిల్లా కార్యదర్శి సుక్కల శ్రీశైలం యాదవ్ డిమాండ్ శనివారం కలెక్టర్ ఏవో కు వినతి పత్రం సమర్పించారు. శ్రీశైలం యాదవ్ మాట్లాడుతూ, హిందువుల మీద జరుగుతున్న దాడులను ప్రతిఘటించాలి అన్నారు. పశ్చిమ బెంగాల్ లో మత హింస వాదులు హిందూ వ్యతిరేకులు , హిందువుల పైన దాడులు చేస్తూ ఆస్తులను ధ్వంసం చేస్తున్నారని, వారి అరాచకాలపై రాష్ట్రంలోని హిందువులకు మద్దతుగా యావత్తు దేశం మద్దతుగా నిలువాలని పిలుపునిచ్చారు.బెంగాల్ రాష్ట్రంపై కేంద్ర ప్రభుత్వం సత్వర చర్య తీసుకొని రాష్ట్రపతి పాలన విధించాలని కోరారు. భవిష్యత్తులో హిందూ వ్యతిరేకుల ఆగడాలకు అడ్డుకట్ట వేయడానికి ఎక్కడికి అక్కడే హిందువులందరూ ఏకమై సంఘటిత శక్తిగా ఉండాలని పిలుపునిచ్చారు. స్వార్థపరులైన పార్టీలు ఓటు బ్యాంకు కోసం కుహనా రాజకీయ నాయకులారా ఖబర్దార్ అంటూ హెచ్చరించారు. బెంగాల్లో జరుగుతున్న మారణ కాండ మీ అందరికీ కనిపించడం లేదా అని ప్రశ్నించారు.హిందువుల మారణ హోమం, ఆస్తులను కోల్పోతుంటే మీ కళ్ళకు కనబడటం లేదా మీకు హిందువుల ఓట్లు కావాలి వారి మనోభావాలు మాన ప్రాణాలు అవసరం లేదా అని ఆందోళన వ్యక్తపరిచారు. . స్వార్థ రాజకీయ నాయకులను బొందపెట్టే రోజులు దగ్గరలో ఉన్నాయని ధర్మ రక్షణ దేశ రక్షణలో విశ్వహిందూ పరిషత్ బజరంగ్దళ్ ముందుండి హిందూ వ్యతిరేకులను తరిమికొడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పరిషత్ జిల్లా కోశాధికారి చామ రవీందర్, సామాజిక సమరసత ప్రముఖ్ కేమోజు మల్లికార్జున చారి, లీగల్ సెల్ కన్వీనర్ సాల్వేరు వేణు, విశ్వహిందూ పరిషత్ భువనగిరి పట్టణ అధ్యక్షులు కందికొండ సహదేవ్ ,సత్సంగ్ ప్రముఖ్ వల్లబోజు సతీష్, జూలకంటి రమణ, మండల కార్యదర్శి రెడ్డి పోయిన బాలరాజు తదితరులు పాల్గొన్నారు.○

# ధాన్యం కొనుగోలు ప్రక్రియ సజావుగా జరిగేందుకు అధిక ప్రాధాన్యత

**ప్రణాళికాబద్ధంగా యాసంగి పంట కొనుగోలు చర్యలు.**

**అత్యధికంగా వరి పండిస్తున్న రాష్ట్రంగా తెలంగాణ ఆవిర్భావం.**

**ధాన్యం కొనుగోలు పై జిల్లా కలెక్టర్ లు ప్రత్యేకంగా పర్యవేక్షణ**

**తాళ్ళు,తరుగు పేరిట ఎటువంటి కోతలు పెట్టవద్దు.**

**యాసంగి లో 70 లక్షల మెట్రిక్ టన్నులు ధాన్యం అదనంగా కొనుగోలు**

**సన్న బియ్యం సరఫరా , ధాన్యం కొనుగోలు పై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి.**



**భువనగిరి ప్రతినిధి ,తెలంగాణ సేన న్యూస్ ,ఏప్రిల్ 19 :** ధాన్యం కొనుగోలు ప్రక్రియ సజావుగా జరిగేందుకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని ,రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి ఆదేశించారు.శనివారం హైదరాబాద్ నుంచి మంత్రి ఉత్తమ్ ప్రణాళిక బద్ధంగా యాసంగి పంట కొనుగోలు చర్యలు చేపట్టాలని, సన్న బియ్యం సరఫరా , ధాన్యం కొనుగోలు పై పౌరసరఫరాల శాఖ కమిషనర్ డి.ఎస్. చౌహాన్ తో కలిసి జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు.సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... అకాల వర్షాలు కారణంగా రైతులు నష్టపోకుండా నాణ్యమైన ధాన్యాన్ని వేగవంతంగా కొనుగోలు చేయాలని సూచించారు. దేశంలో అత్యధికంగా వరి పంట పండిస్తున్న రాష్ట్రంగా తెలంగాణ ఆవిర్భవించిందని వెల్లడించారు. వానాకాలంలో 153 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం, యాసంగి లో 127.5 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం పంట పండిందని అన్నారు. వానాకాలం పంట కొనుగోలు సజావుగా ఎటువంటి ఇబ్బందులు లేకుండా నిర్వహించినందుకు కలెక్టర్లకు, అదనపు కలెక్టర్ లు, పౌర సరఫరాల అధికారులకు, ఇతర సిబ్బందికి మంత్రి అభినందనలు తెలిపారు. వాన కాలం కంటే అదనంగా యాసంగి సీజన్ లో 70 లక్షల మెట్రిక్ టన్నుల దాన్యం కొనుగోలు చేయాల్సి ఉంటుందని మంత్రి తెలిపారు.ధాన్యం కొనుగోలు అంశంపై జిల్లా కలెక్టర్లు ప్రత్యేక దృష్టి సారించి మానిటర్ చేయాలని సూచించారు. రైస్ మిల్లర్లు తాళ్ళు, తరుగు పేరు మీద ఎటువంటి కోతలు విధించకుండా జాగ్రత్తలు పాటించాలని కోరారు. జిల్లాలలో ఐకెపి, ప్యాక్స్ కొనుగోలు కేంద్రాలను వెంటనే ప్రారంభించాలని, మంత్రి అధికారులను ఆదేశించారు. కొనుగోలు కేంద్రాలలో అవసరమైన మౌలిక వసతుల కల్పనకు చర్యలు చేపట్టాలని తెలిపారు. జిల్లాలలో ఎక్కడైనా కొనుగోలు కేంద్రాలలో మౌలిక వస్తువుల కొరత ఉంటే కలెక్టర్ లు వాటిని కొనుగోలు చేయవచ్చని వివరించారు.భారత ఆహార సంస్థ మార్గదర్శకాలు ప్రకారం నూకల శాతం 25 దాటకుండా చూడాలని అన్నారు. ప్రభుత్వం అందించే ధర కంటే అధికంగా అందిస్తే మాత్రమే రైతులు ప్రైవేట్ గా బియ్యం అమ్ముకోవాలని, తక్కువ ధరకు ఎట్టి పరిస్థితుల్లో అమ్మడానికి వీలు లేదని పేర్కొన్నారు. మన రాష్ట్రంలో అత్యధిక జనాభా దొడ్డు బియ్యం తినడం ఆపేసారని, దీనిని గమనించి రాష్ట్ర ప్రభుత్వం సన్న బియ్యం 84 శాతం జనాభాకు ఉచితంగా సరఫరా చేసే కార్యక్రమం చేపట్టామని తెలిపారు. సన్న బియ్యం సరఫరా పంపిణీ విజయవంతం అవుతుందని, పేదలు, ప్రజలు సన్న బియ్యం సంతోషంతో స్వీకరిస్తున్నారని, 84 శాతం జనాభా ఆహార భద్రతకు సుస్థిరత ఏర్పడిందని స్పష్టం చేశారు.13 వేల కోట్లు ఖర్చు చేసి 30 లక్షల మెట్రిక్ టన్నుల బియ్యాన్ని రేషన్ కార్డుదారులకు ఉచితంగా పంపిణీ చేస్తున్నామని, ప్రభుత్వానికి మంచి పేరు వచ్చేలా చూడాలని అన్నారు. సన్న బియ్యం నాణ్యత పై సామాజిక మాధ్యమాల్లో అక్కడక్కడ వస్తున్న వ్యతిరేక వార్తలను పరిశీలించి తప్పుడు వార్తలైతే వెంటనే ఖండించాలని మంత్రి అధికారులకు సూచించారు.నీటిపారుదల ప్రాజెక్టుల పరిధిలో ఎక్కడైనా త్రాగు నీటి సరఫరా ఇబ్బందులు, కొరత ఉంటే సమాచారం అందించాలని, వాటిని పరిష్కరించేందుకు కృషి చేస్తామని మంత్రి పేర్కొన్నారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ లో రెవెన్యూ అదనపు కలెక్టర్ వీరారెడ్డి , జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి నాగిరెడ్డి, సివిల్ సప్లై మేనేజర్ శ్రీనివాస్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి గోపాల్, జిల్లా పంచాయతీ అధికారి సునంద, జిల్లా మార్కెటింగ్ అధికారి సబితా,సంబంధిత జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ కార్యక్రమాన్ని చేపట్టిన బానోత్ రూప్సింగ్



**కొత్తగూడ తెలంగాణ సేన న్యూస్ :** తెలంగాణ రాష్ట్ర మంత్రివర్యులు డాక్టర్ అనసూయ సీతక్క వారి ఆదేశాల మేరకు.. ములుగు అసెంబ్లీ జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్ పటేల్ వారి సూచనల మేరకు.. మండల అధ్యక్షులు వజ్జ సారయ్య వారి నేతృత్వంలో.... కర్ణగండి, ముస్లిం, బొత్తవానిగూడెం లో జై బాపు జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమాన్ని చేపట్టారు ఈ కార్యక్రమంలో కొత్తగూడ మండల కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బానోత్ రూప్సింగ్ పది ఇంటింటికి పాదయాత్ర చేపట్టి భారత రాజ్యాంగం యొక్క గొప్పతనాన్ని వివరించారు వారు మాట్లాడుతూ.

**భారత రాజ్యాంగం లక్షణాలు ...**

ప్రపంచంలో లిఖించబడిన ప్రతి రాజ్యాంగానికి సాధారణ మరియు విశిష్ట లక్షణాలు ఉంటాయి.

రాజ్యాంగ రచన సమయానికి ఆ దేశంలో నెలకొని ఉన్న రాజకీయ సాంస్కృతిక చారిత్రక పరిస్థితులు ఈ లక్షణాలలో చోటు చేసుకుంటాయి అలాంటి లక్షణాలు భారత రాజ్యాంగంలో కూడా చాలా ఉన్నాయి.

1, అతిపెద్ద భారత రాజ్యాంగం.
2, దృఢ అదృఢ రాజ్యాంగం.
3, సమాఖ్య ఏక కేంద్ర రాజ్యం.
4, పౌరసత్వం
5, ప్రాథమిక హక్కులు
6, ఆదేశిక సూత్రాలు
7, ప్రాథమిక విధులు
8, పార్లమెంటరీ తరహా ప్రభుత్వం

9 ఏక కేంద్ర లక్షణాలు కలిగిన సమాఖ్య వ్యవస్థ. గల గొప్ప లక్షణాలు కలిగిన రాజ్యాంగం దీని కాపాడుకునే బాధ్యత దేశంలోని ప్రతి ఒక్క పౌరునికి బాధ్యత ఉంది రాజ్యాంగం ఉన్నంతవరకే దేశంలోని ప్రజలు పరిపాలన సురక్షితంగా ఉంటుంది అని ప్రజలకు తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు చల్ల నారాయణరెడ్డి . కాంగ్రెస్ పార్టీ సీనియర్ జిల్లా నాయకులు లావణ్య వెంకన్న. మాజీ జెడ్పిటిసి కారోజు రూమేష్.కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి బిట్ల శ్రీనివాస్. కాడబోయిన జంపయ్య వైస్ మాజీ ఎంపీపీ .కే ఉపేంద్ర చారి కాంగ్రెస్ కొత్తగూడ బ్లాక్ ప్రధాన కార్యదర్శి.గ్రామ కమిటీ అధ్యక్షులు ప్రధాన కార్యదర్శులు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభను విజయవంతం చేయాలి



**తెలంగాణ సేన న్యూస్ :** ఈ నెల 27 న ఎల్కతుర్తి లో జరిగే బిఆర్ఎస్ రజతోత్సవ సభ ను విజయవంతం చేయుటకై నర్సంపేట మున్సిపాలిటీ 13 మరియు 14 వ వార్డు ల సన్నాహక సమావేశాన్ని పట్టణ పార్టీ అధ్యక్షులు నాగెల్లి వెంకటనారాయణ గౌడ్ అధ్యక్షతన సమావేశానికి ముఖ్య అతిధులుగా పాల్గొన్న %=యూ% రాష్ట్ర మాజీ డైరెక్టర్ రాయిడి రవీందర్ రెడ్డి, జిల్లా నాయకులు నల్ల మనోహర్ రెడ్డీ, మునిగాల వెంకట్ రెడ్డి ఈ సందర్భంగా మాట్లాడుతూ నర్సంపేట మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి చొరవతో మాజీ మంత్రి వర్యులు తన్నీరు హరీష్ రావు గారి నేతృత్వంలో250 పడకల దవాఖానాగా అప్ గ్రేడ్ చేయటం జరిగిందిడయాలసిస్ సెంటర్,రక్తనిల్వల కోసం బ్లడ్ బ్యాంక్ కరోనా కష్ట కాలంలో పెద్ది పిలుపుతో రాష్ట్రానికే నర్సంపేట రక్తదాతగా నిలిచింది. పెద్ది చొరవతో నర్సంపేటలో అంతర్గత బీటీ రోడ్లు, సిసి రోడ్లు, మిషన్ భగీరథ పథకం, ద్వారా ఇంటింటికి తాగునీరు సౌకర్యం కల్పించిన ఘనత పెద్ది సుదర్శన్ రెడ్డికి దక్కుతుంది...6 గ్యారంటీలు. 420 హామీలు..100 రోజుల్లో అమలు చేస్తమన్నరు. మీవి 420 హామీలు కాదు.420 అబద్దాలు.. ప్రజలకు క్షమాపణ చెప్పండి. ఆరు గ్యారెంటీలు అమలు చేసేదాకా ప్రజలు,బీఆర్ఎస్ మీ వెంట పడుతూనే ఉంటది. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం కోసం ఇచ్చిన హామీలను అమలు చేయలేక మోసం చేస్తుందని మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు అమలు చేయడం కోసం ప్రజలకు గులాబీ సైనికులుగా మనం అండగా ఉండాలని ఈ సందర్భంగా కోరారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు కలిసికట్టుగా పనిచేసి గులాబీ జెండా ఎగరవేయాలని అన్నారు. బిఆర్ఎస్ పార్టీ అందించిన సంక్షేమ పథకాలే పార్టీకి శ్రీరామరక్ష అని అన్నారు. ఈ నెల 27 న జరిగే బిఆర్ఎస్ర జతోత్సవ సభకు 13 మరియు 14 వార్డులలో నుండి అధిక సంఖ్యలో ప్రజలు బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు తరలి వచ్చి సభను విజయ వంతం చేయాల్సిందిగా పిలుపునిచ్చారు.అనంతరం 13 వ వార్డు బిఆర్ఎస్ పార్టీ యూత్ నాయకులు మండల వినోద్ గారి తల్లి మండల కమల గారు హార్ట్ సర్జరీ కాగా వారి ఇంటికి వెళ్ళి పరామర్శించడం జరిగింది.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు గోనె యువరాజ్, క్లస్టర్ బాధ్యులు బండి రమేష్, సీనియర్ నాయకులు వాసం సాంబయ్య, 13 మరియు 14 వ వార్డు అధ్యక్షులు ఆబోతు రాజు, నాయిని వేణు చంద్, మున్సిపల్ మాజీ కోఫ్షన్ మెంబర్ నాయిని సునీత, పట్టణ మహిళా అధ్యక్షురాలు వాసం కరుణ, పట్టణ ప్రచార కార్యదర్శి మెడిద శ్రీనివాస్, 1 వ వార్డు అధ్యక్షులు కొల్లాపురం రాజేష్, 13 మరియు 14 వ వార్డు పార్టీ నాయకులు బాల్నె సుభాష్, దండు రాజేష్ మండల వినోద్, మంద అశోక్, దామెర రాజు, గొల్లపెల్లి లింగయ్య, రమేష్, కళాధర్,గాలి శ్రీనివాస్, మద్లపెల్లి శ్రీనివాస్, కిష్టం వీరప్రతాప్, %వీణ% నిజాం, కొండబాతుల సారంగం, గన్నారపు శ్రీనివాస్, జానీ హుస్సేన్, కొండూరి సత్యనారాయణ. వార్డు ప్రజలు పాల్గొన్నారు.

# అనంతరావు పల్లిలో గ్రామ దేవతలను దర్శించుకున్న ఆంక్షరెడ్డి



**తెలంగాణ సేన న్యూస్ :** సిద్దిపేట జిల్లా గజ్వేల్ మండలం అనంతరావుపల్లి గ్రామంలో నిర్వహిస్తున్న గ్రామ దేవతల ఆలయాల ప్రథమ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహిస్తున్నారు శనివారం తెలంగాణ రాష్ట్ర యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు ఆంక్షరెడ్డి ఆలయ వార్షికోత్సవ వేడుకల్లో పాల్గొని గ్రామదేవతలకు ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం వారు మాట్లాడుతూ గ్రామ దేవతల అనుగ్రహం తో అందరూ బాగుండాలని గ్రామ దేవతలను వేడుకోవడం జరిగిందని అన్నారు ఈ కార్యక్రమంలో గజ్వేల్ పట్టణ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు నాగరాజు నేత, జనరల్ సెక్రెటరీ సురేష్,గజ్వేల్ మండల యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు భైరం రమేష్, కాంగ్రెస్ నాయకులు దామనమైన మల్లేశం, దార మల్లేశం, తుమ్మ స్వామి,కిషన్, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్టీసీ నర్సంపేట డిపో జేఏసీ చైర్మన్ గా కొలిశెట్టి రంగయ్య

**వైస్ చైర్మన్ గా గొలనకొండ వేణు**





నర్సంపేట తెలంగాణ సేన : నర్సంపేట ఆర్టీసీ నర్సంపేట డిపో జేఏసీ చైర్మన్ గా కొలిశెట్టి రంగయ్య ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.శనివారం స్థానిక నర్సంపేట పురపాలక సంఘంలో ఆర్టీసీ నర్సంపేట డిపోకు చెందిన వివిధ యూనియన్ల నాయకులు సమావేశం ఏర్పరచుకొని నూతన డిపో జేఏసీ కమిటీని ఎన్నుకున్నారు. డిపో జేఏసీ చైర్మన్ గా స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ (ఎస్. డబ్ల్యూఎఫ్) డిపో అధ్యక్షులు కొలిశెట్టి రంగయ్యను జేఏసీ చైర్మన్ గా, తెలంగాణ జాతీయ మజ్దూర్ యూనియన్ (టీజేఎంయూ) డిపో సెక్రెటరీ గొలనకొండ వేణును వైస్ చైర్మన్ గా ఎన్నుకున్నారు. కన్వీనర్లు గా ఎంకే. స్వామి (టీఎంయూ), పీసీ. పాలన్ (ఈయూ), బూర ప్రవీణ్ కుమార్, కందికొండ మోహన్, బొడిగె రాజు,ఎండి. జానీపాషా, మంద రాజు, నామాల అశోక్ కుమార్, డ్యాగల వెంకట్రాం నర్సయ్య, ఎన్.రాజాలు తదితరులు పాల్గొన్నారు.

# కల్తీ నాగమ్మ భౌతిక కాయానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు



కొత్తగూడ తెలంగాణ సేన : మండలంలోని కార్లయి కాంగ్రెస్ పార్టీకి చెందిన మాజీ సర్పంచ్ కల్తీ నరసయ్య వారి మాతృమూర్తి కల్తీ నాగమ్మ గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ అకాల మరణం పొందారు ఈ విషయం తెలియగానే తెలంగాణ రాష్ట్ర మంత్రివర్యులు డాక్టర్ అనసూయ సీతక్క వారి సూచనల మేరకు ఆ కుటుంబాన్ని పరామర్శించి సానుభూతి వ్యక్తం చేసి వారి కుటుంబానికి అండగా ఉంటామని హామీ ఇచ్చారు ... నాగమ్మ భౌతిక కాయానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు చల్ల నారాయణరెడ్డి, కొత్తగూడ మండల కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బానోత్ రూప్సింగ్ కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు లావణ్య వెంకన్న మండల నాయకులు సోలెం వెంకన్న మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు కే దాసు ప్రసాద్ మరియు గ్రామ కమిటీ నాయకులు తదితరులు శ్రద్ధాంజలి ఘటించి నివాళులర్పించారు.

# గజ్వేల్ సబ్ రిజిస్ట్రేషన్ కార్యాలయం వద్ద నిరసన



తెలంగాణ సేన : సిద్దిపేట జిల్లా గజ్వేల్ సబ్ రిజిస్టర్ కార్యాలయ పరిధిలోని దస్తావేజు లేఖర్లు శనివారం గజ్వేల్ సబ్ రిజిస్ట్రేషన్ కార్యాలయం వద్ద నిరసన కార్యక్రమం చేపట్టారు. తెలంగాణ ప్రభుత్వం ఇటీవల చేపట్టిన రిజిస్ట్రేషన్ ప్రక్రియలో భాగంగా స్లాట్ బుకింగ్ విధానం వల్ల ప్రజలకు ఇబ్బందులు జరిగే ప్రమాదం ఉన్నదని, అంతేకాకుండా ఎన్నో ఏళ్లుగా దస్తావేజు లేఖరులుగా పనిచేస్తూ తమ ఉనికిని చాటుకున్న వారికి ఉనికిని కోలిపోయే ప్రమాదం ఉన్నదని దీనివల్ల వారి కుటుంబాల తో పాటు తమ వద్ద పనిచేస్తున్న సిబ్బంది కుటుంబాలు కూడా రోడ్డున పడే ప్రమాదం ఉన్నదని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో వ్యవసాయ భూములు, వ్యవసాయేతర భూములు రిజిస్ట్రేషన్ ప్రక్రియ రిజిస్టర్ కార్యాలయ కు మాత్రమే ఉండేదని, గత ప్రభుత్వ హయాంలో ధరణి పేరుతో వ్యవసాయ భూముల రిజిస్ట్రేషన్ ప్రక్రియ తహసిల్దార్ కార్యాలయం బదిలీ కావడంతో దస్తావేజులేఖలు ఇబ్బంది పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ప్రభుత్వం వ్యవసాయేతర భూములను సైతం స్లాట్ బుకింగ్ విధానం ద్వారా రిజిస్ట్రేషన్ ప్రక్రియ కొనసాగిస్తే దస్తావేజు లేఖర్ల ఉనికిని కోల్పోయి తమ కుటుంబాలతో పాటు తమ వద్ద పని చేసే సిబ్బంది కుటుంబాలు కూడా రోడ్డున పడే అవకాశం ఉన్నదని ఆవేదన వ్యక్తం చేస్తూ శనివారం రోజున గజ్వేల్ పట్టణ కేంద్రంలోని సబ్ రిజిస్టర్ కార్యాలయ పరిధిలో ప్లకార్డ్ తో నిరసన వ్యక్తం చేశారు. స్లాట్ బుకింగ్ వద్దు పాత పద్ధతి ముద్దు అని నినాదంతో నిరసన వ్యక్తం చేసి ఈ విషయాన్ని ప్రభుత్వ దృష్టికి తీసుకుని వెళ్లాలని సబ్ రిజిస్టర్ కు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు మహమ్మద్ హమీద్, ఉపాధ్యక్షులు ధనుష్. కుమార్, ప్రధాన కార్యదర్శి మసూద్, సంయుక్త కార్యదర్శి ప్రసాద్, ఒకే సలహాదారులు మల్లేశం, నరేందర్ తో పాటు కార్యవర్గ సభ్యులు నవీన్ కుమార్ , శ్రీనివాస్ గౌడ్, గోపాల్, ఇమ్రాన్, కృష్ణ, మాధవ రావ్, భాను ప్రసాద్, సాజిద్, స్వామి, నర్సింలు, శివ సతీష్, నరేష్, రఫీ తదితరులు పాల్గొన్నారు.

# బ్రహ్మోత్సవాలకు ముస్తాబైన గజ్వేల్ శ్రీ వెంకటేశ్వర ఆలయం



తెలంగాణ సేన : సిద్దిపేట జిల్లా గజ్వేల్ శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ బ్రహ్మోత్సవాలు విజయవంతం చేయాలని ఆలయ నూతన కమిటీ సభ్యులు తెలిపారు, శనివారం శ్రీ వెంకటేశ్వర ఆలయంలో ఆలయ ప్రధాన అర్చకులు శేషం శ్రీనివాసచార్యులు, గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ మాజీ చైర్మన్ గాడి పల్లి భాస్కర్ మాట్లాడుతూ, కలియుగ వైకుంఠ వాసుడు శ్రీ వెంకటేశ్వర స్వామి కరుణాకటాక్షాలతో అందరూ బాగుండాలని గజ్వేల్ లో కొలువైన శ్రీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు వచ్చే సోమవారం నుండి ప్రారంభమై ఐదు రోజులు అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించడం జరుగుతుందని ప్రతిరోజు భక్తులకు తీర్థప్రసాదాలతో పాటు మహా అన్న ప్రసాదం వితరణ చేయడం జరుగుతుందని, ఈ బ్రహ్మోత్సవాల్లో పాల్గొని స్వామివారి కృపాకటాక్షాలకు పాత్రులు కావాలని కోరుకుంటూ, ఆలయం దాతల సహకారంతో సుందరంగా తీర్చిదిద్దడం జరుగుతుందని, ఆలయ నిర్మాణంలో భాగస్వాములు కావాలి అనుకునేవారు ఆలయ కమిటీని సంప్రదించవచ్చు అని అన్నారు ఈ కార్యక్రమంలో, మాజీ కౌన్సిలర్ సుభాష్ చంద్రబోస్,పద్మశాలి సంఘం పట్టణ అధ్యక్షుడు రాజారామ్, టిఎండి లక్ష్మణ్, ఎడెల్లి శ్రీనివాస్, అత్తెల్లి కిషన్, రాజా గౌడ్, తిరుపతి రెడ్డి, గాడి పల్లి శ్రీనివాస్, నాగరాజు నేత, నిమ్మ రమేష్,నేతి శ్రీనివాస్, దొంతుల సత్యనారాయణ,సురేష్,ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ సేన
TELANGANA SENA TELUGU DAILY
తెలుగు దినపత్రిక
ఆదివారం 20 - 04 - 2025

# సోనియా. రాహుల్ గాంధీ పై కేసులను వెంటనే ఎత్తివేయాలి.

దేశి సాయి పటేల్

నర్సంపేట పట్టణ యూత్ కాంగ్రెస్ కార్యదర్శి



**నర్సంపేట తెలంగాణ సేన :** .నేషనల్ హెరాల్డ్ కేసులో రాజకీయ కక్షతోనే కాంగ్రెస్ నేతలు సోనియా రాహుల్ గాంధీ పై %జుణ% తప్పుడు కేసు చేసిందని వెంటనే కేసులను ఎత్తివేయాలని పట్టణ యువజన కాంగ్రెస్ కార్యదర్శి దేశి సాయికిరణ్ పటేల్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మోడీ ప్రభుత్వం చట్టం అతిక్రమించి కాంగ్రెస్ నేతలపై తప్పుడు కేసులు పెట్టి రాజకీయ దృష్టి కోణంలో వారిని లక్ష్యంగా చేసుకున్నారని విమర్శించారు. తమ పార్టీకి చెందిన పత్రికలో తాము పెట్టు బడులు పెడితే మనీ లాండరింగ్ ఎలా అవుతుందని ప్రశ్నించారు. బీసీ రిజర్వేషన్లు ఆమలు ఎస్సీ వర్గీకరణ బిల్లు ఆమోదంతో కాంగ్రెస్ రాహుల్ గాంధీకి వచ్చిన ప్రజాదరణ చూసి తట్టుకోలేక %జుణ% చార్జి షీట్ లో కాంగ్రెస్ అగ్ర నేతల సోనియా రాహుల్ పేర్లను మోడీ ప్రభుత్వం నమోదు చేయించి డైవర్షన్ పాలిటిక్స్ కు పాల్పడుతుందని విమర్శించారు నేషనల్ హెరాల్డ్ కేసుల్లో సోనియా రాహుల్ గాంధీ చార్జిషీట్ లో నమోదు చేయడాన్ని ఖండించారు.

## తెలంగాణ రాష్ట్ర ఉద్యమకారుల కార్యాచరణ సమావేశం

ప్రజా ఉద్యమాల ద్వారానే తెలంగాణ ఏర్పడ్డది

ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరాం



**హైదరాబాద్, తెలంగాణ సేన న్యూస్ :** తెలంగాణ రాష్ట్ర ఉద్యమకారుల సమన్వయ కమిటీ ఆధ్వర్యంలో హైదరాబాదులోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో ఉద్యమకారుల కార్యాచరణ సమావేశం నిర్వహించారు. రామగిరి ప్రకాష్, గొల్లపల్లి నాగరాజు ల అధ్యక్షతన ఈ సమావేశం నిర్వహించారు. ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరాం, యు డబ్లు సంధ్యక్క ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరాం మాట్లాడుతూ…తెలంగాణ ఉద్యమకారులను గుర్తించడం న్యాయమేనని తెలిపారు. సమన్వయ కమిటీ పెట్టిన డిమాండ్లు న్యాయమైనవేనని అన్నారు. ఎన్నో నిర్బంధాలను ఎదుర్కొని స్వరాష్ట్ర సాధనకు కారణమైన ఉద్యమకారుల న్యాయమైన కోరికలను పరిష్కరించాల్సిందేనని అన్నారు. తెలంగాణ ఉద్యమకారులకు గుర్తింపు కార్డులు ఇవ్వాలని అన్నారు. ఒక్కరి తో తెలంగాణ రాలేదని, ప్రజా ఉద్యమం ద్వారానే తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డదని అన్నారు. త్యాగాల తో సాధించుకున్న తెలంగాణలో నాటి ఉద్యమ జ్ఞాపకాలను సెలెబ్రెట్ చేసుకోవాలని అన్నారు. ఒకవేళ జూన్ 2వ తారీకు లోపల కమిటీ ప్రకటించకుండా ఉంటే బిక్షటన చేసిన ఉద్యమకారులను ఆదుకుంటామని గొల్లపల్లి నాగరాజు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ వెంకన్న, ముత్తయ్యా యాదవ్, బండి వెంకటేష్, లాలయ్య, బీరకాయల మధుసూదన్ తదితరులు పాల్గొన్నారు.

## అన్యాకాంతమైన అసైన్డ్ భూములను తిరిగి అసైన్డ్ దారులకే కేటాయించాలి

అసైన్డ్ భూములకు యాజమాన్య హక్కులు కల్పించాలి

ప్రొఫెసర్ గాలి వినోద్ కుమార్




**హైదరాబాద్, తెలంగాణ సేన న్యూస్ :** తెలంగాణ రాష్ట్రంలో గత పది సంవత్సరాలుగా అన్యాక్రాంతమైన అసైన్డ్ భూములను తిరిగి అసైన్డ్ దారులకే కేటాయించాలని దక్షిణాది జాయింట్ యాక్షన్ కమిటీ చైర్మన్ ప్రొఫెసర్ గాలి వినోద్ కుమార్ డిమాండ్ చేశారు. అసైన్డ్ భూముల హక్కులకై తెలంగాణ అసైన్డ్ ల్యాండ్ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్, దక్షిణాది జాయింట్ యాక్షన్ కమిటీ సంయుక్త ఆధ్వర్యంలో బింగి రాములు అధ్యక్షతన శనివారం ఇందిరాపార్క్ ధర్నా చౌక్ లో మహా ధర్నా చేపట్టారు. ఈ కార్యక్రమానికి ప్రొఫెసర్ గాలి వినోద్ కుమార్, మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి, జస్టిస్ ఈశ్వరయ్య, బిజెపి సీనియర్ నాయకులు సాంబశివరావు, జేబీ రాజు హాజరై మాట్లాడారు. రాష్ట్రంలో 24.25 లక్షల ఎకరాల అసైన్డ్ భూములకు యాజమాన్య హక్కులు కల్పించాలని డిమాండ్ చేశారు. ఆన్లైన్లో రిజిస్టర్ కానీ అసైన్డ్ భూములను వెంటనే ఆన్లైన్ చేయాలని కోరారు. గతంలో ఇందిరాగాంధీ ఇచ్చిన ఈ ఎకరాల అసైన్డ్ భూములు అన్యాక్రాంతమై ఎస్సీ ఎస్టీ బీసీ పేదలు మరింత భూమిలేని వారు అయ్యారని ఆందోళన వ్యక్తం చేశారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం స్పందించి వీరికి యాజమాన్య హక్కులు కల్పించి వారి బతుకులు బాగు చేయాలని కోరారు. అలానే జిహెచ్ఎంసి పరిధిలోని మురికివాడలో నివసిస్తున్న పేదల ఇండ్లను రెగ్యులరైజ్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షులు ఎర్రోళ్ల శివయ్య, సుదర్శన్ బాబు, రుద్రారం శంకర్, గంట మల్లేష్, నర్సింగరావు, నాను, కుమార్, జగన్, నర్సింలు, విజయబాబు, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ యువజన కాంగ్రెస్ ఇంచార్జ్ గా సయ్యద్ అహ్మద్ ఖలీద్



**భువనగిరి ప్రతినిధి, తెలంగాణ సేన న్యూస్ ,ఏప్రిల్ 19 :** తెలంగాణ యువజన కాంగ్రెస్ రాష్ట్ర ఇంఛార్జి గా నియమితులైన సయ్యద్ అహ్మద్ ఖలీద్ కు చౌటుప్పల్ మండల కార్యదర్శి చింతల శివప్రసాద్ శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షులు శివ చరణ్ రెడ్డి ల ను నల్లగొండ యువజన కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు తోర్పునూరి శ్రీకాంత్ గౌడ్ లు ఘనంగా సన్మానించారు. జాతీయ కార్యదర్శి ,తెలంగాణ యువజన కాంగ్రెస్ రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జి గా నియమితులైన సయ్యద్ అహ్మద్ ఖలీద్ ,తెలంగాణ యువజన కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షులు శివ చరణ్ రెడ్డి ల ను నల్లగొండ జిల్లా అధ్యక్షుడు తోర్పునూరు శ్రీకాంత్ గౌడ్ కలిసి సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ కార్యదర్శి ప్రేమ్ కుమార్ , తదితరులు పాల్గొన్నారు.

# భారత ప్రస్థానం: జాలువారిన జ్ఞాపకాలు




గోపాల్‌కృష్ణ గాంధీ జీవన యాత్ర అష్ట పదులలోకి ప్రవేశించనున్నది. 22 ఏప్రిల్ 2020న ట్విట్టర్‌పై (అప్పటికింకా అది %శ%గా మారలేదు) ఒక థ్రెడ్ (ట్వీట్‌ల పరంపర)ను పోస్ట్ చేశాను. ‘మన మధ్య నడయాడుతున్న ఒక విశిష్ట భారతీయుని 75వ జన్మదినోత్సవ సందర్భమిది: ఆ ప్రముఖుడు ప్రజాసేవకుడు, దౌత్యవేత్త, రచయిత, విద్వజ్జుడు గోపాల్‌కృష్ణ గాంధీ’. మాతృదేశానికి ఆయన అందించిన సేవలు, ఆకర్షణీయమైన వ్యక్తిత్వం, సౌహార్ద్రపూర్వకమైన నడవడి గురించి ప్రస్తుతిస్తూ చివరకు ఆయనకు నేను వ్యక్తిగతంగా ఎలా రుణపడి ఉన్నదీ పేర్కొన్నాను. ఆధునిక భారతదేశ చరిత్ర, మహాత్మాగాంధీ గురించి మరెవ్వరి కంటే కూడా ఎక్కువగా ఆయన నాకు బోధించారు’. ఐదు సంవత్సరాలు గడిచిపోయాయి. మరి మూడు రోజుల్లో గోపాల్ 80వ వసంతంలోకి వెళ్లనున్నారు. ఇప్పుడు ఆయన, తన సొంత జీవన ప్రస్థానంతో సమాంతరంగా సాగిన మన సమున్నత ప్రజాస్వామిక గణతంత్ర రాజ్య పురోగతి, తిరోగతిపై ఒక జ్ఞానదాయక గ్రంథాన్ని కానుకగా అందించడం ద్వారా నన్ను (ఇంకా ఎంతో మంది భారతీయులను) మరెంతగానో రుణగ్రస్తుడిని చేసుకున్నారు. తన విస్తృత అధ్యయనం, భారత్ గురించిన ప్రగాఢమైన అవగాహనతో చారిత్రక ఘటనల వృత్తాంతాలతో మేళవించిన వ్యక్తిగత జ్ఞాపకాల విలక్షణ చరిత్ర అది. ఆయన వచనం అద్భుతమైనది. మన ఆలోచనాశీలతను సునిశితం చేసేది, రచయిత స్ఫూర్తిదాయక జీవిత గమనాన్ని, మన రిపబ్లిక్ సమున్నత, సంక్షోభ భరిత ప్రస్థానాన్ని, మునుపెన్నడూ చూడని చాలా అరుదైన ఛాయచిత్రాలతో సహా అక్షరీకరించిన గ్రంథమది. హిందీ, ఇంగ్లీష్, బెంగాలీ, తమిళ చలనచిత్రాల గురించిన ప్రేమపూర్వకమైన ప్రస్తావనలు ఎన్నో ఉన్నాయి. సాహిత్యం, వైదుష్యం, ప్రజాసేవతో పాటు సినిమాలు సైతం ఆయన జీవితాన్ని ప్రభావదాయకంగా తీర్చిదిద్దాయన్నది స్పష్టం. గోపాల్ తాజా గ్రంథం ‘స్వతంత్ర భారత తొలి సంవత్సరాలను, ప్రత్యేకించి మహాత్ముని చివరి నిరాహార దీక్షలు, ఆయన బలిదానం, నెహ్రూ పటేల్ మధ్య విభేదాలు, దేశ హితానికై వారి సమన్వయ కృషి గురించి విశదమైన కథనాలతో ప్రారంభమవుతుంది. ఆ తరువాత కాలక్రమానుసారంగా ప్రతి సంవత్సరం గురించి క్లుప్త, ఉల్లాసకరమైన కథనాలతో కొనసాగి, చివరి దశాబ్దంన్నర కాలం గురించి ఒక ఏకీకృత అధ్యాయంతో ముగుస్తుంది. స్వాతంత్ర్య ఆగమనం, దేశ విభజన తరుణంలో జన్మించిన గోపాల్‌కృష్ణ గాంధీ మన రిపబ్లిక్‌తో పాటు ఎదుగుతూ వచ్చారు. దేశభక్తి ప్రపూరితులైన తల్లిదండ్రులు దేవదాస్ (మహాత్ముని కుమారుడు), లక్ష్మి (రాజాజీ కుమార్తె) ఆయన మేధో పరిణామాన్ని ప్రభావితం చేశారు. తన తోబుట్టువులు తార, రాజ్‌మోహన్, రామచంద్ర గురించి కూడా గోపాల్ అవ్యాజ ప్రేమాదరాలతో రాశారు. ఇంకా వివాదాస్పద ప్రధానమంత్రులు, లోక విఖ్యాతులుకాని ఉపాధ్యాయులు, సంఘ సేవకులు, ఎంతో మంది ఆసక్తిదాయక ప్రభావశీల వ్యక్తుల గురించిన విశేషాలు కూడా మనకు గోపాల్ గ్రంథం ద్వారా తెలుస్తాయి. గోపాల్ తన మాతామహుడు చక్రవర్తుల రాజగోపాలాచారి (రాజాజీ) గురించి సహజంగానే ప్రముఖ ప్రాధాన్యంతో రాశారు. స్వతంత్ర భారతదేశంలో అత్యున్నత పదవిని అధిష్టించిన రాజాజీ, తన రాజకీయ జీవితోన్నతికి బాటలు వేసిన భారత జాతీయ కాంగ్రెస్‌ను విడనాడి ‘స్వతంత్ర పార్టీ’ అనే ప్రతిపక్షాన్ని వ్యవస్థాపించారు. ‘తన జీవితంపై ఏకైక అతి పెద్ద ప్రభావం’ తన మాతామహుడేనని గోపాల్ వివరించారు. గోపాల్ పదే పదే ప్రస్తావించిన రెండో వ్యక్తి సాటిలేని సంగీత విదుషీమణి ఎమ్‌ఎస్ సుబ్బులక్ష్మి. కుటుంబ స్నేహితురాలు అయిన సుబ్బులక్ష్మి సంగీతం, సమున్నత వ్యక్తిత్వం గోపాల్ జీవితంపై ఒక అజరామరమైన ప్రభావం. ఆయనను బాగా ప్రభావితం చేసిన మూడో వ్యక్తి జయప్రకాశ్ నారాయణ్. ఆయన పరిపూర్ణ చిత్తశుద్ధి, ప్రశాంత వక్తృత్వం, ముఖ వర్చస్సు, అన్నిటినీ మించి ఆయన ఆంగ్ల భాషా గరిమ తనను బాగా ప్రభావితం చేశాయని గోపాల్ రాశారు. భారత్%-%చైనా సంఘర్షణ కాలంలో తన అభిమాని ఆహ్వానంపై జయప్రకాశ్ ఢిల్లీలోని సెయింట్ స్టీఫెన్ కళాశాలలో ఒక ఉపన్యాసం వెలువరించారు. ‘స్వాతంత్ర్యోద్యమ కాలంలో జాతీయవాదం అంటే వలసపాలన నుంచి విముక్తికై పోరాడడం, కోల్పోయిన ఆత్మగౌరవాన్ని పునః సాధించుకోవడం, స్వావలంబన అహింసాత్మకంగా శాసనోల్లంఘన చేయడంగా వర్ధిల్లిందని చెప్పారు. స్వాతంత్ర్య సాధన అనంతరం అసహనం, యుద్ధోన్మాదం, ఇరుగు పొరుగు దేశాలను బెదిరించడం, శ్రుతి మించిన దేశభక్తిని జాతీయ వాదంగా అర్థం చేసుకుంటున్నారని జయప్రకాశ్ ఆవేదన వ్యక్తం చేశారు’. గోపాల్ మనో ప్రపంచం నుంచి జాలువారిన ఈ జ్ఞాపకమూ, 1960ల్లో ప్రభుత్వ వ్యవహారాల్లో ఆంగ్లభాష వాడకాన్ని పూర్తిగా త్యజించేందుకు జరిగిన ప్రయత్నాలపై కథనమూ రెండూ నేరుగా వర్తమానంతో సంభాషించేవే. గోపాల్ ఇలా రాశారు: ‘నేను బాధతప్త హృదయంతో నలిగిపోయాను. హిందీని అభిమానిస్తాను, అయితే దాని సామ్రాజ్యవాద డాంబికాన్ని ద్వేషిస్తాను. భాష విషయమై రాజాజీ భావాలతో ప్రభావితుడిని అయిన నేను అధికార భాషగా ఇంగ్లీష్‌కు స్వస్తిచెప్పాలన్న ప్రతిపాదనను ఎటువంటి మినహాయింపు లేకుండా తీవ్రంగా వ్యతిరేకించాను’. గోపాల్‌కృష్ణ గాంధీ స్వతంత్ర భారతదేశ ప్రస్థానాన్ని వివరించింది. ఈ విశిష్ట కథనం, జాతి గమనాన్ని ప్రభావితం చేసిన ప్రధాన సంఘటనలు, వివాదాలను వ్యాఖ్యాన సహితంగా వర్ణించింది. ఈ నేపథ్యంలో, కర్ణాటక సంగీత కచేరిలో గాత్ర విద్వాంసుడికి వాద్య సహకారం అందించే వాయులీన వాద్యకారుడు సృజించే నాద లయలా, గోపాల్ స్వీయ జీవనయానం మనకు అవగతమవుతుంది. ఐఏఎస్ అధికారిగా గోపాల్ ఉద్యోగ జీవితం గ్రామీణ తంజావూరు ప్రాంతంలో ప్రారంభమయింది. ఆ తొలినాళ్లలో ఆయన ఒక సిరియన్ క్రైస్తవుడు, ఒక తమిళ జైనుడు, ఒక ముస్లిమ్‌తో కలిసి ఉద్యోగ బాధ్యతలు నిర్వహించారు. ఆ ఉద్యోగ జీవితం ఉచ్ఛదశలో రాష్ట్రపతి కార్యదర్శిగా, పశ్చిమ బెంగాల్ గవర్నర్‌గా పనిచేశారు. ఆ తరువాత మూడు ఖండాలలో నాలుగు దేశాలలో ఐదు వేర్వేరు దౌత్య బాధ్యతల్లో భారత్‌కు ప్రాతినిధ్యం వహించారు. ఈ ఉన్నత విధుల నిర్వహణ గురించి గొప్ప ఖచ్చితత్వం, స్పష్టతతో గోపాల్ రాశారు. దక్షిణాఫ్రికా, శ్రీలంక రాజకీయాలపై ఆయన ఆలోచనాత్మకమైన వృత్తాంతాలు ఎంతో విలువైనవి. తమిళులు, బెంగాలీలు, ఢిల్లీవాలాలు ఆయనకు బాగా సుపరిచితులే అయినప్పటికీ ఈ సువిశాల భారతదేశంలోని సకల సామాజిక, సాంస్కృతిక వైవిధ్యాల గురించి గోపాల్‌కు మంచి అవగాహన ఉన్నది. ఈశాన్య భారత సమస్యాత్మక సరిహద్దు ప్రాంతాలు, కశ్మీర్‌కు గోపాల్ తన కథనంలో సముచిత ప్రాధాన్యమిచ్చారు. ఆయన ‘%ఖఅ౦ఎఱఅస్త్ర ాఅస్త్రష్ట్%’ పలు ఆసక్తికరమైన ఉదంతాలను వెల్లడించింది. హైదరాబాద్ సంస్థానం భారత్‌లో విలీనమైన తరువాత రాజాజీ, ఆయన కుమార్తె నామగిరి హైదరాబాద్‌ను సందర్శించారు. ఆ సందర్భంగా గవర్నర్ %-%జనరల్ కుమార్తెకు నిజాం నవాబు వజ్రాలు పొదిగిన ఒక నెక్లెస్‌ను బహుమానంగా ఇచ్చారు. అయితే రాజాజీ ఆ ఆభరణాన్ని తీసుకునేందుకు అంగీకరించలేదు. వితంతువు అయిన తన కుమార్తెకు అటువంటి విలువైన ఆభరణాన్ని ఇవ్వటం సుముచితం కాదని రాజాజీ అభిప్రాయపడ్డారు. ఆ తరువాత నామగిరి తన తండ్రి వైఖరిని ఆక్షేపించారు. వజ్రాల నెక్లెస్‌ను తిరిగి ఇచ్చివేస్తూ ‘మేము గాంధీ గారి శిష్యులం. అంత ఖరీదైన వస్తువులు మాకు అవసరం లేదు’ అని చెప్పి ఉండవలసింది. గాంధీ, రాజాజీల మనుమడుగా గోపాల్‌కు తమ కుటుంబ విశిష్ట నేపథ్యం గురించి, ఆ గొప్పదనం తన జీవితోన్నతికి ఎలా దోహదం చేసిందో, అప్పుడప్పుడూ ఎలా ఆటంకమయిందో గోపాల్‌కు బాగా తెలుసు. న్యూఢిల్లీలోని తమ స్వగృహానికి నిత్యం ఎంతో మంది అసాధారణ వ్యక్తులు వస్తూ పోతుండడాన్ని బాల్యం నుంచి సన్నిహితంగా పరిశీలించిన గోపాల్ ఇలా రాశారు: ‘హరిజన సేవ’ విషయమై మా కుటుంబానికి ఉజ్వలమయిన యశస్సు ఉన్నది. అయితే మా కుటుంబ సన్నిహిత, స్నేహితులలో దళిత వ్యక్తి ఎవరూ లేరు. అవును, ఒక దళితుడు కూడా లేదు. మాకు ముస్లిమ్ క్రిస్టియన్, సిక్కు స్నేహితులు ఉన్నారు. అమెరికాలో ఆఫ్రికన్ అమెరికన్లు ఎంతో మంది మాకు స్నేహితులే. యూదు మతస్థులూ ఎంతో మంది మాకు స్నేహితులే. అయితే ఒక్క భారతీయ దళితుడు కూడా లేడు’. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ గురించి గోపాల్ ఇలా రాశారు: ‘ఆయన పాత నౌక ఎస్.ఎస్ ఇండియాకు కొత్త కెప్టెన్ కాదుబీ కొత్త నౌక ఎస్.ఎస్ భారత్‌కు కొత్త సరంగు. పాత నౌకకు ప్రజాస్వామిక గణతంత్రవాదం, లౌకికవాదం అనే ఇంజిన్లు ఉండగా కొత్త నౌక మెజారిటేరియన్ జాతీయవాదం, హిందుత్వ అనే ఇంజిన్లతో నడుస్తున్నది’. డిసెంబర్ 1992లో బాబ్రీమసీదు కూల్చివేతకు సంబంధించిన కథనంలో గోపాల్ తన డైరీ నుంచి రెండు వ్యాఖ్యలను ఉటంకించారు: ‘30 జనవరి 1948 తరువాత భారతదేశ చరిత్రలో ఇది (6, డిసెంబర్ 1992న బాబ్రీ కూల్చివేత) ‘చీకటి క్షణం’ అని పేర్కొంటూ ఆయన ఒక ప్రశ్నను సంధించారు: ‘మనం ఒక నాగరికత పతనం అంచున ఉన్నామా?“అన్‌డైయింగ్ లైట్’ ముగింపు అధ్యాయంలో వర్తమాన భారతదేశం ఎదుర్కొంటున్న కొన్ని ప్రధాన సమస్యల గురించి గోపాల్ ప్రస్తావించారు. అవి: విశృంఖలంగా పర్యావరణ విధ్వంసం, మత విద్వేషం, రాజ్యాంగ సంస్థల స్వతంత్ర ప్రతిపత్తి క్షీణించడం, రాజకీయ ఎజెండాలకు గతాన్ని ఆయుధంగా ఉపయోగించుకోవడం మొదలైనవి. గోపాల్‌కృష్ణ గాంధీ తన యవ్వనంలో ఆవాహన చేసుకుని, ఉద్యోగ, మేధో జీవితంలో స్ఫూర్తిదాయకంగా నిబద్ధమైన భారత ప్రజాస్వామిక గణతంత్ర రాజ్య ఆదర్శాలకు అవి పెనుసవాళ్లుగా పరిణమించాయి. అయినప్పటికీ గోపాల్ తన పుస్తకాన్ని ఈ ఆశావహమైన వాక్యంతో ముగించారు: ‘భారత్ వెలుగు మసకబారవచ్చు కానీ అది అంతరించదు. భారత్ ఆత్మ తేజస్సు ప్రకాశిస్తూనే ఉంటుంది’.

# ఉరిమే ఉత్సాహంతో ‘చలో వరంగల్’




అవమానాల మధ్య ఆత్మగౌరవాన్ని రగిలింపచేసిన రోజు.. అరవై ఏండ్ల చీకటి పాలనకు, అహంకారానికి చరమగీతం పాడిన రోజు.. అరవై ఏండ్ల కల ఇక కలగానే మిగిలి పోనుందా? అనే నైరాశ్యంలో ఉన్నవేళ నెత్తుటి భూమ్మీద ఒక అగ్నిశిఖ రేగింది. ఆ అగ్నిశిఖే కేసీఆర్. అతనే తెలంగాణ సాధకుడు. రాష్ట్రం కోసం రాజకీయ పార్టీని స్థాపించి రాజకీయం ద్వారానే తెలంగాణ సాధ్యమని ఆచరణలో నిరూపించిన కార్యదక్షుడు. విద్యుత్తు చార్జీలను తగ్గించమని అడిగితే ఆనాటి అధికార టీడీపీ ఆయనను తెలంగాణ వాదిగా ముద్ర వేసింది. తెలంగాణ కన్నీళ్లను ప్రశ్నిస్తే తన పార్టీవారే చులకనగా చూశారు. ఆ సందర్భం కేసీఆర్ హృదయాన్ని కలచివేసింది. అప్పటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ శాసనసభ ఉప సభాపతి పదవికి, శాసన సభ్యత్వానికి, తెలుగుదేశం పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు (కేసీఆర్) రాజీనామా చేశారు. తెలంగాణ దుఃఖం బాధల ముందు పదవులేవైనా తనకు గౌరవప్రదం కాదన్నారు. తెలంగాణ అస్తిత్వ ఉద్యమవాదిగా జెండా ఎత్తి ఉద్యమ నాయకుడిగా ముందుకు నడిచారు. ఎవరు కాదన్నా, ఎవరు అవమానించినా, ఎగతాళి చేసినా, కించపర్చినా తన అంతిమ లక్ష్యం రాష్ట్ర సాధనే. రాజకీయ ప్రక్రియ ద్వారానే ముందుకు నడిచి నెత్తురు బొట్టు చిందకుండా ఉద్యమ పార్టీని నడిపారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధనే ఏకైక లక్ష్యంగా కొండా లక్ష్మణ్ బాపూజీ నివాసంలో 2001 ఏప్రిల్ 27 న జలదృశ్యం జనసంద్రం కాగా తెలంగాణ జాతి అస్తిత్వం కోసం త్యాగాల పునాదిగా టీఆర్ఎస్ పార్టీ పురుడు పోసుకుంది. తెలంగాణ కోసం కేసీఆర్ సిపాయిలా ముందుండి పోరాటం చేశారు. తెలంగాణ వాదాన్ని లక్ష్యాన్ని భావవ్యాప్తి కోసం తానే స్వయంగా కవియై ఉద్యమ గీతాన్ని రాశారు. జలదృశ్యం దగ్గర జెండా ఎగరేసి జై తెలంగాణ అని గర్జించి కదిలారు. అమరవీరుల స్థూపం దగ్గర నివాళులు అర్పించి కర్తవ్య దీక్ష పూనారు. 2001లో తెలంగాణ ఉద్యమాన్ని ప్రారంభిస్తూ టీఆర్ఎస్ ఆవిర్భావ సమావేశంలో కేసీఆర్ చేసిన ప్రసంగంలోని మాటలు చరిత్రాత్మకమైనవి. అవేటంటే ‘ఉద్యమ పంథా వీడను. ప్రాణం పోయినా బిగించిన పిడికిలి విడువను. ఎత్తిన జెండా దించ ను. కచ్చితంగా రాష్ట్రం సాధిస్తా, ఒకవేళ నేను పెడమార్గం పడితే నన్ను రాళ్లతో కొట్టి చంపండి. నేను దృఢమైన సంకల్పంతోని, కచ్చితంగా రాష్ట్రాన్ని సాధించాలనే సదుద్దేశంతో ఈ ఉద్యమాన్ని ప్రారంభిస్తున్నా. ఇంటికి ఒక్క యువకుడిని నాకు అప్పచెప్పండి. వంద శాతం తెలంగాణ రాష్ట్రం సాధిస్తా’ నంటూ తన ప్రస్థానానికి పదును పెట్టుకున్నారు. అప్రతిహతంగా ఉద్యమాన్ని కొనసాగించారు. టీఆర్ఎస్ బలపడుతుందేమోనని అక్కసుతో చంద్రబాబు ప్రభుత్వం జలదృశ్యంలోని కార్యాలయ విధ్వంసానికి చేసిన రచన నేటికీ మదిలో మెదులుతూనే వుంది. ఆ చంద్రబాబే తదనంతర కాలంలో మూటా ముల్లె సర్దుకొని తన ప్రాంతానికి పారిపోయారు. 2001 మే 17న కరీంనగర్ ఎస్ఆర్ఆర్ కాలేజీ మైదానంలో జరిగిన బహిరంగ సభ ఉమ్మడి ఏపీ రాజకీయాల్లో పలు మార్పులకు బీజం వేసింది.

## బి.ఎన్.రెడ్డి నగర్ డివిజన్ అభివృద్ధిపై బహిరంగ చర్చకు సిద్ధమా..?

రాచకాల్వ ఆక్రమణలపై ఎప్పుడో ఫిర్యాదు చేశాం.. ఎమ్మెల్యేగా ఉండి మీరేం చేశారు

ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి పై బిజెపి నేతల ధ్వజం



**తెలంగాణ సేన న్యూస్ :** రాచకాలువపై ఆక్రమణలు అక్రమ నిర్మాణాలు జరిగింది బీఆర్ఎస్ ప్రభుత్వం హయాంలోనేనని అప్పుడు అధికార పార్టీ ఎమ్మెల్యేగా ఉన్న సుధీర్ రెడ్డి ఏం చేస్తున్నాడని బిజెపి అర్బన్ జిల్లా అధ్యక్షులు వనిపల్లి శ్రీనివాసరెడ్డి,బి.ఎన్.రెడ్డి నగర్ డివిజన్ జిహెచ్ఎంసి కార్పొరేటర్ మొద్దు లచ్చి రెడ్డి ప్రశ్నించారు. శనివారం సచివాలయ నగర్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. ఎమ్మెల్యే వ్యక్తిగత విమర్శలకు దిగుతూ తన స్థాయిని మరింత దిగదార్చుకుంటున్నాడని విమర్శించారు. శివాని కాలనీలకు డ్రైనేజీ సౌకర్యం కల్పించడానికి తాము విశ్వ ప్రయత్నం చేస్తున్నామని అందులో భాగంగా హయత్ నగర్ కు ఔట్లెట్ ఇచ్చేందుకు అవకాశం ఉండడంతో దాని నిర్మాణానికి కృషి చేశామన్నారు. తనకు క్రెడిట్ దక్కదన్న ఉద్దేశంతో ఎమ్మెల్యే ఆయన అనుచరులు రాచ కాలువ డ్రామాను తెరపైకి తీసుకువచ్చి ప్రజలను గందరగోళం చేస్తున్నారన్నారు. రాచకాలువపై అక్రమ నిర్మాణాలను కూల్చివేసేందుకు తాము ఫిర్యాదు చేయడంతో పాటు అక్కడే నిల్చుంటామని దమ్ముంటే ఎమ్మెల్యే టిఆర్ఎస్ నాయకులు కూడా వచ్చి కూల్చివేతలకు సహకరించాలని సవాలు విసిరారు. ప్రజలు నాకు మొదటిసారి పోటీ చేస్తేనే గెలిపించారని వారికి రుణపడి ఉండి సేవ చేస్తున్నానని తెలిపారు. 118 తో ప్రజలకు ఒరిగిందేముందని ప్రశ్నించారు. బాధితులందరికీ రిజిస్ట్రేషన్ చేస్తామని ఆ జీవోను తీసుకువచ్చి దాన్ని ఒక పనికిరాని జీవో గా మార్చారన్నారు. అప్పుడు ఇచ్చిన కన్వీనియన్స్ డీడ్లు ఎందుకు పనికిరాకుండా పోయాయి అన్నారు. అనవసరమైన రాజకీయాలు రాద్ధాంతాలు వదిలేసి అభివృద్ధిపై దృష్టి సారించాలని, మరోసారి వ్యక్తిగత విమర్శలకు పోతే సహించ మన్నారు. ఈ కార్యక్రమంలో ఎల్బీనగర్ నియోజకవర్గ జిహెచ్ఎంసి కార్పొరేటర్లు కళ్లెం నవజీవన్ రెడ్డి, కొప్పుల నరసింహారెడ్డి, వంగ మధుసూదన్ రెడ్డి, బద్దం ప్రేమ మహేశ్వర్ రెడ్డి, నాయికోటి పవన్ కుమార్ కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షులు దామోదర్ రెడ్డి, చిత్రాంజన్, శశికాంత్, యాదిరెడ్డి, జగన్మోహన్ చారి, దేవేందర్, అశోక్ రెడ్డి, సైదులు,శర్మ,పార్టీ డివిజన్ వర్కింగ్ ప్రెసిడెంట్ విష్ణువర్ధన్ రావు, సీనియర్ నాయకులు రఘురాం నేత, శంకరయ్య గౌడ్ సంక్షేమ సంఘం సభ్యులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.


తెలంగాణ సేన
TELANGANA SENA TELUGU DAILY
తెలుగు దినపత్రిక
ఆదివారం 20 - 04 - 2025

# విధ్వంస పాలనపై విజ్ఞుల కర్తవ్యం?




తెలంగాణ తొలి దశ ఉద్యమ నేపథ్యంలో ఉద్భవించిన హైదరాబాద్ కేంద్రీయ విశ్వవిద్యాలయం జాతీయస్థాయిలో ఒక ప్రతిష్ఠాత్మక విద్యాసంస్థ. అనేక ఆవిష్కరణలకు ఆలవాలంగా ఉన్న ఈ విశ్వవిద్యాలయం దురదృష్టవశాత్తు మొదటిసారిగా 'కులవివక్ష' కారణంగా వార్తల్లోకి ఎక్కగా నేడు పాలకుల వివక్ష లేదా ప్రభుత్వ ధనాపేక్ష కారణంగా రెండవసారి జాతీయస్థాయిలో చర్చల్లోకి వస్తున్నది.కోర్టులకు, విశ్వవిద్యాలయాలకు సెలవులు వచ్చిన నేపథ్యంలో భారీసంఖ్యలో పోలీసు పహారాలో బుల్డోజర్లు దింపడం దుర్మార్గం. ఆ 400 ఎకరాల భూమి హైదరాబాద్ నగరానికి ముఖ్యంగా పశ్చిమ ప్రాంతానికి ఊపిరితిత్తుల్లాగా పని చేస్తున్నాయనేది వాస్తవం. ఇదంతా బాహాటంగా జరుగుతుంటే కాంగ్రెస్ ప్రభు త్వం రావాలని కాళ్లకు బలపాలు కట్టుకుని తిరిగిన మేధావులు తమకు పదవులు రాగా నే మౌనాన్ని ఆశ్రయించడం అవకాశవాదమే! ప్రభుత్వ చర్యలను నిరసించిన విద్యార్థినీ విద్యార్థులను విచక్షణారహితంగా కొడుతూ జైల్లో వేయడం ప్రజాస్వామ్య వాదులకు, హక్కుల సంఘాలకు ఏ రకంగా మింగుడు పడుతున్నదో అర్థం కావడం లేదు.వారు ప్రభుత్వానికి వ్యతిరేకంగా మాట్లాడటానికి ముందుకు రావడం లేదు. అంటే పరోక్షంగా ప్రభుత్వ దుర్మార్గాన్ని వారు సమర్థిస్తున్నట్టే! దేశవ్యాప్తంగా కూడా హైదరాబాద్ కేంద్రీయ విశ్వవిద్యాలయంలో జరుగుతున్న అరాచకం అటు మేధావులను, ప్రకృతి ప్రేమికులను, సెలబ్రిటీలను కదిలిస్తున్నది. కానీ మన రాష్ట్రంలో కొత్తగా పదవి పొందిన ఒక 'పెద్ద'మనిషికి అక్కడ ఏం జరుగుతున్నదో తెలియదట. రాష్ట్రవ్యాప్తంగా కూడా విశ్వవిద్యాలయాల్లో పట్టణాల్లో ఆందోళనలు, నిరసనలు, ధర్నాలు నిర్వహిస్తుంటే సదరు మేధావికి చీమకుట్టినట్టయినా లేకపోవడం ఆశ్చర్యకరం! 12 ఏళ్ల క్రితం అంతర్జాతీయ జీవవైవిధ్య మహాసభలు హైదరాబాద్‌లో జరుపుకోవడాన్ని మనం మర్చిపోకూడదు.కానీ ఆ వేదికకు కూతవేటు దూరంలోనే నేడు ఈ ప్రకృతి విధ్వంసం జరగడం శోచనీయం. అరుదైన జంతు, పక్షి జాతులు, ఔషధ మొక్కలు విధ్వంసానికి బలవుతున్నాయి. ప్రకృతి ప్రేమికులు మాత్రం ఈ మూగజీవాల మృతికి 'సంతాపం' ప్రకటిస్తున్నట్లుగా మౌనం వహిస్తున్నారు. ఒకరిద్దరు సన్నాయి నొక్కులతో సరిపెట్టుకోగా, కవులు, కళాకారులు, రచయితలు అందరికీ 'రియల్ రేవంత్'లో స్వార్థం కనబడడం లేదు.అభివృద్ధి కాముకుడు దర్శనమిస్తున్నాడు. ప్రభుత్వ లబ్ధిని పొందినవారు ప్రజాపక్షం వహించకపోవడం ప్రజాద్రోహమే అవుతుంది. ఒకపక్క హైడ్రాను సృష్టించి సహజ వనరుల్లోని ఆక్రమణలు కూల్చేస్తానంటున్న ముఖ్యమంత్రి హైదరాబాద్ కేంద్రీయ విశ్వవిద్యాలయంలో పర్యావరణ రక్షణను పక్కకు పెట్టి, ప్రకృతి విధ్వంసానికి పూనుకోవడం రెండు నాలుకల ధోరణే! విశ్వవిద్యాలయాన్ని అష్టదిగ్బంధనం చేసి మరీ ఈ బీభత్సానికి పాల్పడటం వెనుక ఎంత కుట్ర దాగి ఉందో విద్యార్థులు గమనించారు. మేధావులు, కవులు, కళాకారులు మాత్రమే గ్రహించలేకపోతున్నారు. దేశ సర్వోన్నత న్యాయస్థానం తక్షణమే కల్పించుకొని 'స్టే' ఇవ్వకపోతే వికాసం మాటున ఈ విధ్వంసం పరిపూర్ణమయ్యేది. దీనిని ప్రజాస్వామ్య వాదులందరూ ఖండించి ప్రతిఘటించవలసిన తరుణం ఆసన్నమైంది. సామాన్యుడు సైతం ప్రశ్నిస్తున్న వేళ మేధావుల మౌనం మంచిది కాదు.

# కదిలించిన కరెంటు పోరు



తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు దశాబ్దాల ముందు నుంచే ఈ ప్రాంత ప్రజలు అనేక అసమానతలు, అన్యాయాలు, అణచివేతలను ఎదుర్కొంటూ వచ్చారు. ముఖ్యంగా విద్యుత్ సరఫరా విషయంలో తెలంగాణ ప్రాంతం తీవ్రంగా అన్యాయానికి గురైంది.తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు దశాబ్దాల ముందు నుంచే ఈ ప్రాంత ప్రజలు అనేక అసమానతలు, అన్యాయాలు, అణచివేతలను ఎదుర్కొంటూ వచ్చారు. ముఖ్యంగా విద్యుత్ సరఫరా విషయంలో తెలంగాణ ప్రాంతం తీవ్రంగా అన్యాయానికి గురైంది. వ్యవసాయం ప్రధాన ఆధారంగా ఉన్న ఈ ప్రాంత రైతులకు భూగర్భజలాలే ఆధారం. అందుకు అత్యంత ఆవశ్యకమైన విద్యుత్ నాణ్యత లేక, ఆధునిక సాగుపద్ధతులు చేపట్టలేక ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్నారు. సుమారు రెండు మూడు గంటలకే పరిమితమైన విద్యుత్ సరఫరాతో బోరు బావులపై ఆధారపడిన రైతులు నష్టాలను భరించాల్సి వచ్చింది.2000వ దశకం ఆరంభంలో చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా ఉన్న కాలంలో విద్యుత్ చార్జీలను గణనీయంగా పెంచడం వల్ల అప్పటికే ఇబ్బందులు ఎదుర్కొంటున్న తెలంగాణ రైతాంగానికి పెనుభారంగా మారింది. ఆ సమయంలో విద్యుత్ చార్జీల పెంపును వ్యతిరేకిస్తూ రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున ఉద్యమాలు జరిగాయి. పోలీసుల కాల్పుల్లో కొందరు ఉద్యమకారులు, రైతులు ప్రాణాలు కోల్పోవడం ఆందోళనకర పరిణామం.ఈ నేపథ్యంలో అప్పటి ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ డిప్యూటీ స్పీకర్‌గా ఉన్న కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు శాసనసభలో చేసిన ప్రసంగం చరిత్రాత్మకంగా నిలిచింది. ఆ ప్రసంగం ద్వారా ఆయన స్పష్టంగా లేవనెత్తిన అంశాలు పాలకులకు మింగుడు పడలేదు. తెలంగాణ ప్రాంతం పూర్తిగా బోరుబావులపై ఆధారపడిన వ్యవసాయ విధానం కలిగి ఉండగా, ఆంధ్రా ప్రాంతంలో కాలువల ద్వారా అందే ఉచిత నీటి ద్వారా సాగు జరుగుతోందని, ఇక్కడ పెరిగిన విద్యుత్ చార్జీలు తెలంగాణ రైతుల పాలిట మరణ శాసనంగా, అశనిపాతంలా మారబోతున్నాయని, ఇది తెలంగాణ రైతు వ్యతిరేక నిర్ణయమని ఆవేదన వ్యక్తం చేశారు. తన మాటలను కేవలం నిరసనకే పరిమితం చేయకుండా, తాను తెలుగుదేశం పార్టీకి, డిప్యూటీ స్పీకర్ పదవికి, ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేస్తున్నట్టు ప్రకటించి తేది 27.4.2001 నాడు తెలంగాణ రాష్ట్ర సాధనే ఏకైక లక్ష్యంగా తెలంగాణ రాష్ట్ర సమితి అనే కొత్త పార్టీని స్థాపించారు.అక్కడనుంచి తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమానికి అంకురార్పణ జరిగింది. పదమూడు సంవత్సరాల పాటు అలుపెరుగని ఉద్యమ స్ఫూర్తి నిటారుగా నిలబడింది. దీక్షలు, నిరసనలతో ఈ ప్రాంతం చైతన్యం పులుముకుంది.ప్రజా సంఘాలను, న్యాయవాదులను, ఉద్యోగులను, విద్యార్థులను సమీకరించి వారితో కలసి ఉద్యమాలను నడిపి కేసీఆర్ తెలంగాణ ప్రజల ఆశలకు, ఆకాంక్షలకు ప్రతినిధిగా మారారు. ఈ పోరాటంలో సమాజంలోని అన్ని వర్గాల మద్దతు తోడవ్వడంతో చివరికి 'కేసీఆర్ సచ్చుడో.. తెలంగాణ వచ్చుడో' అని ప్రకటించి ఆమరణ దీక్షకు దిగడంతో గత్యంతరం లేని పరిస్థితిలో దిగివచ్చిన కేంద్ర ప్రభుత్వం తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ప్రకటనతో ముందుకు కదిలింది.తెలంగాణ ఏర్పాటుకు ముందు ఐక్యత, ఆందోళనలు, నిరసనలు, తర్వాత అభివృద్ధి పథానికి సోపానాలయ్యాయి. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటుకు ముందు తెలంగాణ వ్యతిరేక శక్తులు తెలంగాణపై రాజకీయంగా, మతపరంగా, ఆర్థికపరంగా అనేక భయాలను ప్రజల్లో నాటడానికి ప్రయత్నించారు. 2013-14లో విభజన చర్చలు తీవ్రమవుతున్న సమయంలో అప్పటి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నల్లారి కిరణ్‌కుమార్‌రెడ్డి అసెంబ్లీలో విద్యుత్తుపై చేసిన ప్రసంగం ప్రత్యేకంగా చర్చనీయాంశమైంది. తెలంగాణ విడిపోతే అక్కడ విద్యుత్ కొరత తీవ్రమవుతుందని, చీకటి అలుముకుంటుందని, పెట్టుబడులు రావని, వ్యవసాయరంగం మరింత కుంటుపడుతుందని హెచ్చరించారు. ఆయన తన ప్రసంగంలో 'తెలంగాణ చీకటిమయమవుతుంది' అనే పదబంధాన్ని వాడారు. అది ప్రజల మనసుల్లో భయం కలిగించడానికి, ఉద్యమాన్ని నిర్వీర్యం చేయడానికి ఉద్దేశించి చేసిన ప్రసంగం.

### ప్రజల విశ్వాసానికి ప్రతిఫలంగా జీహెచ్ఎంసీ గెలుపు

తెలంగాణ ఏర్పడిన 6 నెలల వ్యవధిలో జరిగిన జీహెచ్ఎంసీ ఎన్నికలు ప్రజల ఆలోచనలో సానుకూల మార్పును ప్రతిబింబించాయి. కేసీఆర్ నేతృత్వంలోని టీఆర్ఎస్ పార్టీ ప్రజల విశ్వాసాన్ని సంపాదించుకొని ఘనవిజయం సాధించింది. ఇది తెలంగాణ రాష్ట్రాన్ని ప్రతిబంధకాల నుంచి అభివృద్ధి దిశగా తీసుకువెళ్లగలిగిన నాయకత్వానికి ప్రజలు వేసిన విశ్వాసపు ఆమోదముద్ర అని చెప్పవచ్చు.తెలంగాణ రాష్ట్రం ఏర్పడితే చీకటి కమ్మేస్తుందని హెచ్చరించినవారు, ఈ రాష్ట్రమే విద్యుత్ స్వయం సమృద్ధితో ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా నిలుస్తుందనే భవిష్య దృశ్యాన్ని ఊహించలేకపోయారు. రాజకీయ, సామాజిక, ఆర్థిక రంగాల్లో అభివృద్ధిని సాధించిన తెలంగాణ రాష్ట్రం కేసీఆర్ పదేండ్ల పాలనలో ప్రజలకు కల్పించిన భయాల్ని అధిగమించి ఆశావహమైన పథంలో దూసుకెళ్లింది. ఇది దార్శనిక నాయకత్వ ఫలితం. ప్రజల సహకారం, పాలకుడి సంకల్ప బలానికి నిలువెత్తు సాక్ష్యం.శాంతిభద్రతల పరంగా కేసీఆర్ తీసుకున్న స్థిరమైన, నియంత్రిత విధానాలు రాష్ట్రాభివృద్ధికి వెన్నెముకగా నిలిచాయి. శాంతియుత వాతావరణం నెలకొనడంతో అంతర్జాతీయ స్థాయిలో కూడా తెలంగాణ మంచి పేరు సంపాదించుకున్నది. దీంతో ప్రగతి పరుగులు పెట్టింది.

### 1. రంగంలో వచ్చిన పెట్టుబడులు

హైదరాబాద్ ఐటీ హబ్‌గా అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు పొందింది.గ్లోబల్ కంపెనీలు తమ క్యాంపస్‌లను హైదరాబాద్‌లో ఏర్పాటు చేశాయి.ఇన్నోవేషన్ పాలసీ, 24 గంటల విద్యుత్, శాంతిభద్రతల వంటి అంశాల వలన 2022-24 కాలంలోనే దాదాపు రూ.40,000 కోట్లకు పైగా పెట్టుబడులు రాష్ట్రానికి వచ్చాయి.వంటి సంస్థలతో స్టార్టప్, స్కిల్ డెవలప్‌మెంట్‌కి అనుకూల వాతావరణం కల్పించారు.

### 2. ఉద్యోగాల పెరుగుదల

విద్యుత్ నిలకడతో పారిశ్రామిక రంగం త్వరితగతిన పరుగెత్తింది. ప్రస్తుతం రంగం పునరుద్ధరించడంతో చిన్న పరిశ్రమల్లో లక్షలాది ఉద్యోగాలు ఏర్పడ్డాయి.వ్యవసాయ ఆధారిత పరిశ్రమలు, ఫుడ్ ప్రాసెసింగ్, టెక్స్‌టైల్ హబ్‌లు ఉద్యోగ అవకాశాలు మరింత పెంచాయి.

### 3. రాష్ట్ర పెరుగుదల

తెలంగాణ రాష్ట్ర స్థూల దేశీయోత్పత్తి దేశంలోనే అగ్రస్థానంలో నిలుస్తున్నది.2023-24లో రాష్ట్ర రూ.13 లక్షల కోట్లకు పైగా ఉండగా, ఇందులో అత్యధిక వాటా వ్యవసాయం, పరిశ్రమ, రంగాలదే.రాష్ట్ర వార్షిక వృద్ధిరేటు 10% పైగా నమోదైంది. ఇది జాతీయ స్థాయిలో అత్యధికం.

### 4. పెరిగిన రాష్ట్ర ఆదాయం

విద్యుత్ సరఫరా స్థిరంగా ఉండటంతో పరిశ్రమల ఉత్పత్తి పెరిగి పన్నుల రూపంలో ఆదాయం పెరిగింది.రాష్ట్ర సొంత ఆదాయం రూ.1.5 లక్షల కోట్ల పైచిలుకుకు చేరుకుంది.విద్యుత్ రంగానికి పెట్టిన పెట్టుబడులు తక్కువ కాలంలోనే ఆదాయంగా తిరిగి వచ్చాయి.

### 5. మెరుగైన ఉద్యోగుల జీతాలు

మెరుగైన ఉద్యోగావకాశాల వలన టెక్నికల్ స్కిల్స్ ఉన్న యువత దేశంలోని ఇతర రాష్ట్రాలకు వెళ్లకుండా స్థానికంగానే మంచి జీతాలు పొందుతున్నారు.

హైదరాబాద్‌లో సగటు ఉద్యోగి జీతం రూ.6 లక్షల నుంచి రూ.12 లక్షల మధ్య ఉండగా, సీనియర్ స్థాయి ఉద్యోగులకు ఇది రూ.25 లక్షలకు పైనే ఉంది.

### ఏకపక్షంగా తీసుకున్న రాజకీయ నిర్ణయాలు

రాష్ట్ర విభజన అనంతరం కూడా రాజకీయంగా కుట్రలతో చీకటి పరిస్థితిని తెలంగాణ ప్రజలు ఎదుర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా గెలుపొందిన చంద్రబాబునాయుడు తన కుటిలనీతితో, తెలంగాణకు సంబంధించిన 7 మండలాలను ఏకపక్షంగా కేంద్ర ప్రభుత్వ సహకారంతో ఆంధ్రప్రదేశ్‌లో విలీనం చేయించుకోవడంతో పాటు యూనిట్ విద్యుత్ ఉత్పత్తికి 13 పైసల ఖర్చుతో 600 మెగావాట్ల విద్యుత్తును అందించే సీలేరు జలవిద్యుత్ ప్రాజెక్టును నరేంద్ర మోదీ ప్రభుత్వం కేసీఆర్‌ను సంప్రదించకుండా ఆంధ్రప్రదేశ్‌కు ఏకపక్షంగా ధారాదత్తం చేయడం తెలంగాణ ప్రజల్ని తీవ్రంగా నిరాశపరిచింది. ఇదంతా రాజకీయ ప్రతీకార ధోరణితో తీసుకున్న చర్య.

### కేసీఆర్ దూరదృష్టి - వ్యూహ చతురత

అయితే ఈ కష్టకాలాన్ని తన దార్శనికతతో సమర్థవంతంగా ఎదుర్కొనగలిగిన నాయకత్వానికి కేసీఆర్ ప్రతీకగా నిలిచారు. రాష్ట్ర విభజనకు ముందే తెలంగాణకు ప్రత్యేక విద్యుత్ ప్రణాళికలను కేసీఆర్ సిద్ధం చేసుకున్నారు. నూతన విద్యుత్ ప్రాజెక్టులు, విద్యుత్ పంపిణీ సామర్థ్యాన్ని పెంచడం, గ్రామీణ ప్రాంతాల వైపు దృష్టి సారించడం వంటి చర్యలతో తక్కువ సమయంలోనే విద్యుత్‌లో తెలంగాణ స్వయంసమృద్ధిని సాధించేలా అన్ని ప్రయత్నాలు చేస్తూనే, అప్పుడున్న తక్షణ విద్యుత్ సమస్యను అధిగమించడానికి ఛత్తీస్‌గఢ్ రాష్ట్ర విద్యుత్ పంపిణీ సంస్థతో విద్యుత్ కొనుగోలు ఒప్పందాన్ని చేసుకోవడమే కాకుండా యుద్ధప్రాతిపదికన సరఫరా వ్యవస్థను కూడా ఏర్పాటు చేశారు.ప్రభుత్వ రంగ విద్యుత్ సంస్థలను బలోపేతం చేయడమే కాకుండా, ప్రైవేటు రంగంలో సౌర విద్యుత్ ఉత్పత్తిని ప్రోత్సహిస్తూ అతితక్కువ కాలంలోనే నాణ్యమైన, కోతలు లేని విద్యుత్‌ను అన్ని వర్గాల వినియోగదారులకు అందజేయడంతో పాటు 24 గంటల ఉచిత విద్యుత్‌ను వ్యవసాయానికి అందించడం ద్వారా కేసీఆర్ సమర్థతకు ప్రతీకగా నిలిచారు.

### ప్రచారంలో.. వాస్తవాల్లో వ్యత్యాసం

తెలంగాణ ఏర్పడితే తీవ్ర విద్యుత్ కొరత ఏర్పడి చీకటిమయం అవుతుందని, శాంతిభద్రతలు క్షీణిస్తాయని, మతకలహాలు భగ్గుమంటాయని, నక్సలైట్ ప్రభావం పెరుగుతుందని, పెట్టుబడిదారులు రారని, రియల్ ఎస్టేట్ రంగం దెబ్బతింటుందనే భయాల్ని అప్పటి ఏకీకృత రాష్ట్రంలో కొన్ని రాజకీయ పార్టీలు ప్రచారం చేశాయి. అయితే వాస్తవం ఇందుకు పూర్తి భిన్నంగా కనిపించింది. తెలంగాణ ఏర్పడిన తర్వాత హైదరాబాద్‌లో పెట్టుబడులు పెరిగాయి. ఐటీ రంగం మరింత అభివృద్ధి చెందింది. శాంతి భద్రతలు మెరుగయ్యాయి. అనేక కంపెనీలు హైదరాబాద్‌నే తమ ప్రధాన కేంద్రంగా ఎంచుకున్నాయి. రియల్ ఎస్టేట్ రంగం మళ్లీ పుంజుకుని పరుగులు తీసింది.తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి గాథలో విద్యుత్ రంగానిది కీలకమైన పాత్ర. కేసీఆర్ ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన వెంటనే విద్యుత్ రంగంపై ప్రత్యేక శ్రద్ధ పెట్టి అనేక విప్లవాత్మకమైన మార్పులు తీసుకువచ్చారు.

### 1. విద్యుత్ ఉత్పత్తిలో విప్లవాత్మక పెరుగుదల

తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన సమయంలో విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యం సుమారు 7,778 మెగావాట్లు మాత్రమే. కేసీఆర్ పాలనలో ఇది 18,000 మెగావాట్లకు పైగా పెరిగింది. ఇందుకోసం కేసీఆర్ ప్రభుత్వం ఎన్నో భారీస్థాయి విద్యుత్ ప్రాజెక్టులను ప్రారంభించింది.యాదాద్రి థర్మల్ పవర్ ప్లాంట్: 4000 మెగావాట్ల విద్యుత్‌ను ఉత్పత్తి చేసే ఈ ప్లాంటు తెలంగాణ రాష్ట్రం కోసం ప్రత్యేకంగా చేపట్టినది. ఇది దేశంలోనే అత్యంత సమర్థవంతమైన ప్రాజెక్టులలో ఒకటి.కొత్తగూడెం థర్మల్ పవర్ ప్రాజెక్టు: ఇప్పటికే కొంతభాగం పూర్తయి విద్యుత్ ఉత్పత్తి జరుగుతున్నది.భద్రాద్రి థర్మల్ పవర్ ప్రాజెక్టు: ఇది కూడా విద్యుత్ అవసరాలను తీర్చడంలో సహాయపడుతుంది.సోలార్ - రెన్యూవబుల్ ఎనర్జీ: గ్రిడ్ ఆధారిత సౌర విద్యుత్ ఉత్పత్తిలో తెలంగాణ అగ్రస్థానంలో ఉంది. 5000 మెగావాట్లకు పైగా సోలార్ విద్యుత్ కేంద్రాలు రాష్ట్రంలో పనిచేస్తున్నాయి.

### 2. విద్యుత్ పంపిణీ, సరఫరా వ్యవస్థలో మార్పులు.

వంటి సంస్థలను బలోపేతం చేసి వ్యవస్థలో పారదర్శకత, సమర్థత తీసుకువచ్చారు.

ాజూాణాా% ఆధారిత మానిటరింగ్, సబ్ స్టేషన్ల ఆధునీకరణ, అధిక వోల్టేజ్ లైన్ల ఏర్పాటుతో విద్యుత్ నష్టాన్ని తగ్గించి నాణ్యతను మెరుగుపరిచారు.

కొత్తగా 13,000 కి.మీల విద్యుత్ లైన్లు, 28,000 ట్రాన్స్‌ఫార్మర్లు, వేల సంఖ్యలో సబ్ స్టేషన్లు ఏర్పాటు చేసి సరఫరా వ్యవస్థను పటిష్ఠం చేశారు.

### 3. రైతులకు 24 గంటల ఉచిత విద్యుత్తు

ఇది దేశంలోనే మొదటిసారి అమలుచేసిన విప్లవాత్మకమైన కార్యక్రమం. 2018లో ప్రా రంభమైన ఈ పథకం ద్వారా దాదాపు 27 ల క్షల మంది రైతులు రోజుకు 24 గంటల నా ణ్యమైన కరెంటు ఉచితంగా పొందగలిగారు.

వ్యవసాయ ఉత్పాదకత పెరిగి సాగు విస్తీర్ణం వృద్ధి చెందడంతో వ్యవసాయరంగం శక్తివంతంగా ఎదిగింది.

### 4. పెట్టుబడులు - మౌలిక సదుపాయాలు:

రాష్ట్ర విద్యుత్ రంగంలో ప్రభుత్వం రూ.1 లక్ష కోట్లకు పైగా పెట్టుబడి పెట్టింది. దీని ద్వారా విద్యుత్ ప్రాజెక్టులు, ట్రాన్స్‌మిషన్, డిస్ట్రిబ్యూషన్ నెట్‌వర్క్, సబ్ స్టేషన్లు, స్మార్ట్‌గ్రిడ్ టెక్నాలజీ వంటివి అభివృద్ధి చెందాయి.

ప్రభుత్వ మద్దతుతో ప్రైవేటు సంస్థలు కూడా పెద్దఎత్తున సోలార్, బయోమాస్, విండ్ ఎనర్జీ రంగాల్లో పెట్టుబడులు పెట్టాయి.

### 5. పరిణామాలు - ఫలితాలు

పారిశ్రామిక రంగానికి నిరంతర, నాణ్యమైన విద్యుత్ లభ్యమవడంతో పెట్టుబడిదారులు పెద్దఎత్తున మన రాష్ట్రానికి పోటెత్తారు.గ్రామీణ ఉపాధి పెరిగింది, రైతులకు వ్యవసాయం పట్ల భరోసా పెరిగింది.రంగం స్థిరంగా అభివృద్ధి చెందేందుకు, డేటా సెంటర్ ఏర్పాటుకు విద్యుత్ అందుబాటులో ఉండడం ముఖ్యకారణం.విద్యుత్ ఆధారిత ప్రాజెక్టులు లిఫ్ట్ ఇరిగేషన్, మిషన్ భగీరథ విజయవంతంగా అమలయ్యాయి.పారిశ్రామిక రంగం పునరుజ్జీవంతో చిన్న, మధ్య తరహా పరిశ్రమలు తిరిగి శక్తిని పుంజుకున్నాయి.ఉద్యోగ అవకాశాలు గణనీయంగా పెరిగాయి. నిరుద్యోగంలో మగ్గుతున్న యువతకు జీవనోపాధి దొరికింది. పారిశ్రామికవేత్తలకు ధైర్యం వచ్చింది. ప్రభుత్వపరంగా అనేక ప్రోత్సాహక పథకాలు, హంగామా లేని సత్వర అనుమతులు లభించడంతో పెట్టుబడులు భారీగా వచ్చాయి.విద్యుత్ అందుబాటులోకి రావడంతో తదుపరి నీటి సమస్య పరిష్కారానికి కేసీఆర్ అధిక ప్రాధాన్యతను ఇవ్వడంతో మిషన్ కాకతీయ, కాళేశ్వరం, కల్వకుర్తి, మల్లన్నసాగర్, కొండపోచమ్మ, సీతారామసాగర్, మిషన్ భగీరథ వంటి అనేక పెద్దపెద్ద ప్రాజెక్టులను పూర్తిచేసి నీటికొరతను శాశ్వతంగా తీర్చారు. ఇది పశుపోషణ, వ్యవసాయం, పరిశ్రమలు %-% అన్నింటికీ జీవనాధారంగా మారింది.

### 6. పెరిగిన వ్యవసాయ ఉత్పత్తి


24 గంటల ఉచిత విద్యుత్‌తో రైతులు బోర్లు, మోటర్ల ద్వారా సాగునీరు సమృద్ధిగా పొందుతున్నారు.సాగు విస్తీర్ణం పెరిగింది, పంటల ఉత్పత్తి గణనీయంగా పెరిగింది.2014లో సుమారు 60 లక్షల ఎకరాలు సాగులో ఉండగా, ఇప్పుడు అది 1.3 కోట్ల ఎకరాలకుపైగా ఉంది.ధాన్యం ఉత్పత్తిలో తెలంగాణ రాష్ట్రం దేశంలో రెండో స్థానం దక్కించుకుంది.వ్యవసాయ ఆదాయం పెరగడంతో గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలపడింది.నిరంతర విద్యుత్ సరఫరా అనే ఒక నిర్ణయం రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించే శక్తిగా మారింది. వ్యవసాయం నుంచి ఐటీ వరకు, పరిశ్రమల నుంచి స్టార్టప్‌ల దాకా అన్ని రంగాల్లో తెలంగాణ ప్రగతికి దారితీసింది. ఇది కేవలం విద్యుత్ సరఫరా విషయమే కాదు, అది తెలంగాణ ప్రజల జీవితాల్లో వెలుగుని నింపిన మార్పు.ఈ ప్రయాణం ఒక్క నాయకుని సంకల్పబలంతో, ప్రజల విశ్వాసంతో, ఉద్యమ స్థాయిలో సాగిన నిరంతర కృషితో సాధ్యమైంది. విద్యుత్ సమస్య ఒక ప్రాంతీయ ఉద్యమానికి, చివరికి రాష్ట్ర స్థాపనకు మౌలిక ప్రేరణ కావడం రాజకీయ చరిత్రలో అరుదైన ఘటన. తెలంగాణ రాష్ట్రం విద్యుత్ రంగంలో దేశానికే ఆదర్శంగా మారడంలో ఆ ఉద్యమం వేసిన పునాది పాత్ర మరువలేనిది.సారాంశంగా చెప్పాలంటే, ఒక విద్యుత్ ధర పెంపుతో ప్రారంభమైన అసంతృప్తి, ఒక రాష్ట్ర ఆవిర్భావానికి దారితీసిన చారిత్రక పరిణామ క్రమం ఇది. ఈ క్రమంలో ప్రజాసంకల్పానికి, నాయకత్వ పటిమకు, ఉద్యమ శక్తికి ఈ ఉదంతం ఒక మార్గదర్శకం.ముఖ్యంగా, కేసీఆర్ స్థితప్రజ్ఞతతో ప్రజాభిమానాన్ని చూరగొన్న నాయకుడిగా మాత్రమే కాక, పరిపాలనలో నైపుణ్యాన్ని చూపిన పరిపూర్ణ నాయకుడిగా గుర్తింపు పొందారు. ఈ నేపథ్యం లో దేశం మొత్తానికీ ఆదర్శంగా మారిన తెలంగాణ రాష్ట్రాన్ని చూసి ఇప్పుడు ప్రపంచమే ఇటువైపు చూస్తోంది. విద్యుత్ సమస్యను అధిగమించి, అన్ని రంగాల్లో అభివృద్ధికి వేదికగా చేసిన ఈ విధానం పరిపాలనలో ప్రగతిశీలతకు ప్రతీక. ఇదే అసలు నాయకత్వం దీర్ఘదృష్టి, దృఢసంకల్పం, అంకితభావం, పట్టుదల, ధైర్యం కలిగిన నాయకత్వం అంతటా ఆదర్శంగా నిలుస్తుంది.

# స్వయం ప్రతిపత్తి సాధ్యమయ్యేనా!



కేంద్ర,రాష్ట్ర సంబంధాల్లో సఖ్యత లేకపోవడంపై తీవ్ర చర్చ నడుస్తున్న తరుణంలో రాష్ట్రాల స్వయం ప్రతిపత్తిని తమిళనాడు సీఎం స్టాలిన్ తెరపైకి తెచ్చారు. ఇది పూర్తిగా సాధ్యమేనా అనే అంశంపై ఇప్పుడు దేశమంతా చర్చ నడుస్తున్నది. అయితే కేంద్రం, రాష్ట్రాల్లో వేర్వేరు పార్టీలు పాలన చేస్తున్నప్పటికీ, ప్రజా సంక్షేమమే పరమావధిగా భావించాలి. రాజకీయ లబ్ధి కోసం కాకుండా రాజ్యాంగ నిర్మాతలు చూపిన బాటలో నడుస్తూ పరస్పరం సర్దుకుపోతూ, ప్రగతి సాధించాల్సిన అవసరం దేశానికి ఎంతో ఉంది.కేంద్ర, రాష్ట్ర సంబంధాలపై ఎన్డీయే ప్రభుత్వపు పదేండ్ల కాలంలో చర్చ మరింత తీవ్రమైంది. వాస్తవానికి 1970ల నుండే కేంద్రం-రాష్ట్రాల సంబంధాలపై చర్చ ఉన్నది. ఏయే అంశాల్లో కేంద్ర ప్రభుత్వం జోక్యం ఉంటే బావుంటుంది. ఏయే అంశాలకు పరిమితం అయితే సమాఖ్య స్ఫూర్తి దెబ్బ తినకుండా ఉంటుందనే అంశాలపై కొన్ని రాష్ట్రాల్లో నాటి అధికార పార్టీలు పలు సూచనలు, తీర్మానాలు సైతం చేశాయి. ఈ మధ్య తమిళనాడు విషయంలో సుప్రీం కోర్టు వ్యాఖ్యలు, ఆ తర్వాత స్టాలిన్ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం తదితర అంశాల నేపథ్యంలో కేంద్ర రాష్ట్ర సంబంధాల అంశం మరోసారి చర్చకు వస్తున్నది. తాము పంపిన బిల్లులకు ఆమోద ముద్ర వేయకుండాతన వద్దే వాటిని ఉంచుకున్నారని ఆ రాష్ట్ర గవర్నర్ ఆర్.ఎన్.రవిపై స్టాలిన్ తీవ్ర అసంతృప్తితో ఉన్నారు. నెలల తరబడి బిల్లులను గవర్నర్లు తమ వద్దే అట్టి పెట్టుకోవడం రాజ్యాంగ విరుద్ధమని సుప్రీంకోర్ట్ పలుమార్లు చెప్పినప్పటికీ గవర్నర్ దగ్గర నుండి సానుకూల స్పందన రాలేదు. చివరకు సుప్రీం కోర్టు ఈ విషయంలో జోక్యం చేసుకొని తీవ్ర వ్యాఖ్యలు చేయాల్సి వచ్చింది. సుదీర్ఘంగా బిల్లులు తమ వద్ద ఉంచుకునే అధికారం గవర్నర్ కు లేదని తేల్చి చెప్పింది. అంతే కాదు బిల్లుల ఆమోదంలో రాష్ట్రపతికి కూడా గడువు విధించగలమని స్పష్టం చేసింది. ఆ తర్వాత గవర్నర్ ఆమోదం లేకుండానే తమిళనాడు ప్రభుత్వం పది బిల్లులను అసెంబ్లీలో పెట్టి చట్టాలయ్యాయని గెజిట్ వెలువరించింది. ఇది దేశ వ్యాప్తంగా చర్చనీయాంశమైంది.తాజాగా రాష్ట్ర స్వయంప్రతిపత్తి, హక్కుల రక్షణ కోసం సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ కురియన్ జోసఫ్ నేతృత్వంలో స్టాలిన్ ఒక కమిటీని ఏర్పాటు చేశారు. ఈ పరిణామం తర్వాత కేంద్రం, తమిళనాడు రాష్ట్ర ప్రభుత్వాల మధ్య పరస్పర విమర్శలు జరుగుతున్నాయి. తాజాగా ఉప రాష్ట్రపతి తీవ్ర స్వరంతో స్పందించారు. ఆర్టికల్ 142 గురించి మాట్లాడారు. సుప్రీం కోర్టు చట్టాలు చేస్తుందా అని ప్రశ్నించారు. రాజ్యాంగ వ్యవస్థల మధ్య విభేదాలు తలెత్తినప్పుడు పరిస్థితి ఇట్లాగే ఉంటుంది. గవర్నర్ తన పరిధి మేరకు ఉండి ఉంటే పరిస్థితి ఇట్లా అయ్యేది కాదని, ఇంతదాకా చర్చ వచ్చేది కాదనే అభిప్రాయం సర్వత్రా వ్యక్తమవుతున్నది.ఎన్డీయే పాలనలో విపక్ష పార్టీలు అధికారంలో ఉన్న రాష్ట్రాల్లో గవర్నర్లు మితిమీరి వ్యవహరిస్తున్నారనే ఆరోపణలున్నాయి. గతంలో మన రాష్టంలో కేసీఆర్ సీఎంగా ఉన్నప్పుడు నాటి గవర్నర్ తో చాలా విషయాల్లో ఇబ్బంది పడాల్సి వచ్చింది. రాష్ట్రాల అధికారాల కోసం గళం విప్పి మాట్లాడటమే కాదు, కేంద్రంతో పోరుబాట పట్టిన నాయకుడు కేసీఆర్. రాజ్యాంగ పరిధి దాటి కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వ అధికారాల్లో జోక్యం చేసుకోకూడదని ఆయన గట్టిగా వాదించారు. అయినా పరిస్థితిలో ఎలాంటి మార్పూ లేదు. మొన్నటి వరకు కేరళలో ముఖ్యమంత్రి విజయన్‌కు, గవర్నర్ ఆరిఫ్‌కు మధ్య మాటల యుద్ధం జరిగింది. బెంగాల్‌లో మమతదీ అదే పరిస్థితి. తమిళనాడులో స్టాలిన్ పరిస్థితి తాజా నిర్ణయాలకు కారణమవుతున్నాయనటంలో సందేహం లేదు. గవర్నర్లు ఢీ అంటే ఢీ అంటున్నారు. సుప్రీం కోర్టు ఘాటు వ్యాఖ్యల నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం మితిమీరి వ్యవహరిస్తోందా అనే చర్చ ప్రస్తుతం దేశవ్యాప్తంగా జరుగుతోంది. నీట్ పరీక్ష, నూతన జాతీయ విద్యా విధానం, భాష విషయంలో బలవంత పెట్టడం, జీఎస్టీ పేరిట ముక్కుపిండి వసూలు చేయటం ఇలాంటి విషయాలన్నీ రాష్ట్ర ప్రభుత్వాలను, ప్రధానంగా దక్షిణాది రాష్ట్రాలను ఇబ్బంది పెడుతున్నారు. ఈ నేపథ్యంలో స్టాలిన్ ఆశించినట్టు రాష్ట్రాలకు స్వయం ప్రతిపత్తి హోదా లభిస్తే విద్య, వైద్యం, సంక్షేమం లాంటి విషయాలలో రాష్ట్ర ప్రభుత్వాలు సొంతంగా నిర్ణయాలు తీసుకొనేందుకు అవకాశం ఉంటుంది.ప్రపంచీకరణ వేగం పుంజుకున్నాక కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మధ్య పలు విషయాల్లో స్పర్థలు వస్తున్నాయి. కాంగ్రెస్ హయాంలోనూ, బీజేపీ హయాంలోనూ కేంద్ర, రాష్ట్ర సంబంధాలు, పరిపాలనా సంస్కరణలపై కమిటీలను వేశారు. రాజ్యంగాన్ని పున: సమీక్షించాలని 2000 సంవత్సరంలో జస్టిస్ ఎం.ఎన్.వెంకటాచలయ్య కమిషన్ ఏర్పాటు చేయగా, కేంద్ర ,రాష్ట్ర సంబంధాల మెరుగుదల గురించి ఆ కమిషన్ పలు సూచనలు చేసింది. గవర్నర్‌ను నియమించే ముందు ముఖ్యమంత్రిని సంప్రదించాలని చెప్పింది. గవర్నర్ తన వద్దకు వచ్చిన బిల్లులపై ఆరు నెలల్లోగా నిర్ణయాన్ని వెలువరించాలని సూచన చేసింది.2007లో కేంద్ర ప్రభుత్వం సుప్రీం కోర్టు మాజీ సీజేఐ మదన్ మోహన్ పూంఛ్ నేతృత్వంలో ఇంకో కమిషన్ వేసింది. కేంద, రాష్ట్ర సంబంధాలను బలోపేతం చేయడం ఎలాగో చెప్పాలని కోరింది. ఈ కమిషన్ చాలా ముఖ్యమైన సూచనలు చేసింది. అందులో గవర్నర్ల గురించిన ప్రస్తావన ఇట్లా ఉంది%ా%. 'గవర్నర్లను సరైన కారణం లేకుండా తొలగించకూడదు. వివాదాస్పదం కాని, రాజకీయాలతో సంబంధం లేని వ్యక్తినే గవర్నర్‌గా నియమించాలి. గవర్నర్ తన వద్దకు వచ్చిన బిల్లులపై ఆరు నెలల్లోగా నిర్ణయం తీసుకోవాలి.' అయితే ఈ కమిటీ సూచనలను ఎన్డీయే సర్కారు పట్టించుకోలేదా? అస్సలు పరిగణనలోకి తీసుకోవాలనే ఆలోచన చేయలేదా? అంటే జరుగుతున్న పరిణామాలు అవుననే సమాధానమిస్తున్నాయి! కేంద్ర, రాష్ట్ర సంబంధాల విషయంలో 1969లోనే తమిళనాడు తన గళాన్ని వినిపించింది. ఈ నేపథ్యంలో సమాఖ్య స్ఫూర్తికి భంగం కలగకుండా కేంద్రం తగిన జాగ్రత్తలు తీసుకోవాల్సి ఉంది. ప్రస్తుతం తమిళనాడు స్వయం ప్రతిపత్తి కోసం వ్యవహరిస్తున్నట్లుగానే మరికొన్ని రాష్ట్రాలు వ్యవహరిస్తే పరిస్థితి ఏమిటనే సందేహం వస్తుంది. కాబట్టి ప్రజాస్వామ్య వ్యవస్థ మరింత బలపడాలంటే రాజ్యాంగ మౌలిక సూత్రం దెబ్బ తినకుండా వ్యవహరించాల్సి ఉంటుంది. దక్షిణాది రాష్ట్రాల సీఎంలు కేంద్ర ప్రభుత్వ తీరును మూకుమ్మడిగా నిరసించిన సందర్భాలు అనేకం. ఈ మధ్యకాలంలోనే డిలిమిటేషన్ విషయంలో దక్షిణాది రాష్ట్రాల ముఖ్యమంత్రులు, ప్రతిపక్ష నాయకులు సమావేశమై 25 ఏండ్ల వరకు డిలిమిటేషన్ ప్రక్రియను ముందుకు తీసుకెళ్లరాదని కేంద్రాన్ని డిమాండ్ చేశారు. ఇవన్నీ చూస్తుంటే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మధ్య దూరం క్రమంగా పెరుగుతూ వస్తున్న విషయం తేటతెల్లమవుతున్నది. ఏది ఏమైనా మన రాజ్యాంగ నిర్మాతలు చూపిన బాటలో నడవాల్సిన అనివార్యత కేంద్రం, అన్ని రాష్ట్రాల ప్రభుత్వాలపై ఉంటుంది. తాము మొండిగా తీసుకునే నిర్ణయాలను బలవంతంగా రాష్ట్రాలపై రుద్ది దేశం ముక్కలు అయ్యే పరిస్థితి రాకుండా చూడాల్సిన గురుతర బాధ్యత కేంద్ర ప్రభుత్వంపై ఉంది. అలాగే ఆవేశంతో కాకుండా ఆలోచనతో రాజ్యాంగానికి లోబడి నిర్ణయాలు తీసుకుని ముందుకు సాగి ఫెడరల్ స్ఫూర్తిని చాటి చెప్పాల్సిన బాధ్యత రాష్ట్రాలకూ ఉంది.

## వేలానికి ట్విట్టర్ పాత లోగో.. భారీ ధర పలికిన బ్లూ పిట్ట



ప్రముఖ సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ ట్విటర్ (ప్రస్తుతం ఎక్స్)కు చెందిన ఐకానిక్ లోగో బ్లూకలర్‌లో ఉండే బుల్లి పిట్ట గుర్తుందా..? ఒకప్పుడు ట్విట్టర్ పేరు వినగానే అందరికీ ముందుగా ఈ పిట్ట బొమ్మే గుర్తొచ్చేది. నీలిరంగులో ఉండే ఆ పిట్ట బొమ్మ ప్రపంచవ్యాప్తంగా నెటిజన్లను విపరీతంగా ఆకట్టుకుంది. ఇప్పుడు సదరు పాత ట్విట్టర్ లోగో బ్లూ బర్డ్‌ను వేలం వేశారు. ఈ వేలంలో ట్విట్టర్ పిట్ట భారీ ధర పలికింది. ఆర్ఆర్ ఆక్షన్ అనే సంస్థ నిర్వహించిన తాజా వేలంపాటలో పిట్ట లోగో 35 వేల డాలర్లకు అమ్ముడైంది. అంటే భారత కరెన్సీ ప్రకారం దాదాపు రూ.30 లక్షలన్నమాట. వేలంలో దీనిని దక్కించుకున్న వ్యక్తి వివరాలను ఆక్షన్ సంస్థ వెల్లడించలేదు. అమెరికా శాన్‌ఫ్రాన్సిస్కోలోని ట్విట్టర్ హెడ్‌క్వార్టర్ బిల్డింగ్ గోడపై ఇంతకాలం దర్శనమిచ్చిన బ్లూ బర్డ్ లోగో పన్నెండు అడుగుల పొడవు, తొమ్మిది అడుగుల వెడల్పు, 254 కిలోల బరువు ఉండేది. 2022 అక్టోబర్‌లో ట్విటర్‌ను ఎలాన్ మస్క్ కొనుగోలు చేసిన విషయం తెలిసిందే. అందుకోసం ఆయన ఒక్కో స్టాక్‌కు 54.20 డాలర్ల చొప్పున 44 బిలియన్ డాలర్లు చెల్లించారు. ఈ మైక్రోబ్లాగింగ్ సైట్‌ను స్వాధీనం చేసుకున్న తర్వాత మస్క్ అనేక మార్పులు చేపట్టారు. సంస్థ పేరును ట్విటర్ నుంచి 'ఎక్స్'గా మార్చారు. అదేవిధంగా ట్విట్టర్ పిట్ట స్థానంలోకి '%శ%'ను చేర్చారు. దాదాపు 75 శాతం మంది ఉద్యోగులను తొలగించారు. కంటెంట్ విషయంలోనూ అనేక మార్పులు తీసుకొచ్చారు. ఇప్పుడు.. ఒకప్పటి ట్విట్టర్ విలువైన పాత జ్ఞాపకమైన ఐకానిక్ బ్లూబర్డ్ లోగోను అమ్మేశారు. 2006లో ఏర్పాటైన ట్విట్టర్ లోగోగా పక్షుల కిలకిలరావాలకు గుర్తుగా 'బర్డ్' లోగో ఏర్పాటు చేశారు. వెబ్ సైట్ క్రియేటివ్ బ్లాగ్ కథనం ప్రకారం లైట్ బ్లూ బర్డ్ సింబల్ కోసం అప్పట్లో 15 డాలర్లు చెల్లించి లోగో తయారు చేయించారు.

## 77 వేల పాయింట్ల పైకి సెన్సెక్స్

### భారీగా లాభపడ్డ సూచీలు




దేశీయ స్టాక్ మార్కెట్లు వరుసగా ఐదోరోజూ లాభాల్లో ముగిశాయి. బ్యాంకింగ్ సూచీలు కదంతొక్కడంతోపాటు విదేశీ మదుపరులు నిధులు కుమ్మరించడం సూచీలు ఒక్క శాతానికి పైగా ఎగబాకాయి. ఈ ఏడాది అమెరికా ఫెడరల్ రిజర్వు వడ్డీరేట్లను రెండు సార్లు తగ్గించే అవకాశాలుండటంతో మదుపరుల్లో ఉత్సాహాన్ని నింపింది. ఫలితంగా కొనుగోళ్లకు మొగ్గుచూపడంతో ఇంట్రాడేలో 30 షేర్ల ఇండెక్స్ సూచీ సెన్సెక్స్ మళ్లీ 77 వేల పాయింట్ల మైలురాయిని అధిగమించింది. చివరకు వారాంతం మార్కెట్ ముగిసే సమయానికి సూచీ 557.45 పాయింట్ల లాభంతో 76,905.51 వద్ద స్థిరపడింది. మరో సూచీ నిఫ్టీ 159.75 పాయింట్లు అందుకొని 23,350.40 వద్ద ముగిసింది. మొత్తంమీద ఈ వారం లాభాలవారంగా నిలిచింది. గత ఐదు సెషన్లలో సెన్సెక్స్ 3,076.60 పాయింట్లు, నిఫ్టీ 953.20 పాయింట్లు లాభపడ్డాయి.

**ఐదు రోజుల్లో 22 లక్షల కోట్లు**

స్టాక్ మార్కెట్లు భారీగా లాభపడుతుండటంతో మదుపరుల లక్షల కోట్ల సంపదను పోగేశారు. గడిచిన ఐదు రోజుల్లో రూ.22 లక్షల కోట్లకు పైగా వీరి సంపద పెరిగింది. దీంతో బీఎస్ఈలో లిస్టైన కంపెనీల విలువ రూ.22,12,191.12 కోట్లు పెరిగి రూ.4,13,30,624.05 కోట్లకు(4.79 ట్రిలియన్ డాలర్లు)కు చేరుకున్నది. గతంలో భారీ స్థాయిలో నిధులను వెనక్కితీసుకున్న ఎఫ్ఐఐలు ప్రస్తుతం భారీగా కుమ్మరిస్తుండటం సూచీలు పుంజుకోవడానికి ప్రధాన కారణమని జియోజిట్ ఫైనాన్షియల్ సర్వీసెస్ హెడ్ వినోద్ నాయర్ తెలిపారు.

## అంతా బాగుంది కానీ అదొక్కటే సమస్య భారత్‌తో సత్సంబంధాలపై ట్రంప్

### అధిక టారిఫ్‌లొక్కటే సమస్య
### అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్



'భారత్‌తో అమెరికాకు మంచి సంబంధాలే ఉన్నాయి. కానీ ఆ దేశంతో నాకున్నది ఒక్కటే సమస్య. అది ప్రపంచంలో అత్యధికంగా టారిఫ్‌లు విధిస్తున్న దేశాల్లో ఒకటి అవడమే' అని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ వ్యాఖ్యానించారు. వచ్చే నెల ఏప్రిల్ 2 నుంచి భారత్‌పై ప్రతీకార సుంకాలుంటాయని ట్రంప్ ఇప్పటికే ప్రకటించిన విషయం తెలిసిందే. అమెరికా వస్తూత్పత్తులపై ఎంత సుంకాలు వేస్తున్నారో.. అంతే సుంకాలు ఆయా దేశాల వస్తూత్పత్తులపై వేస్తామంటున్నారు ట్రంప్. ఈ నేపథ్యంలో స్థానిక బ్రిట్‌బర్ట్ న్యూస్‌కు తాజాగా ఇచ్చిన ఓ ఇంటర్వ్యూలో భారత్‌తో అమెరికాకున్న సంబంధాలపై ట్రంప్ మాట్లాడారు. ఈ క్రమంలోనే గత నెల ప్రధాని నరేంద్ర మోదీతో వైట్‌హౌజ్‌లో జరిగిన సమావేశం గురించి అడిగిన ప్రశ్నకు పైవిధంగా బదులిచ్చారు. ఇక ఇండియా-మిడిల్ ఈస్ట్-యూరప్ ఎకనామిక్ కారిడర్ (ఐఎంఈసీ)పై మాట్లాడుతూ.. 'అదో అద్భుతమైన దేశాల కూటమి. వాణిజ్యంలో మనకు హాని కలిగిస్తున్న దేశాలకు ధీటైన జవాబివ్వాలని అవి కలిసి పనిచేస్తున్నాయి. మాకూ వాణిజ్యంలో శక్తివంతమైన భాగస్వామ్య దేశాలున్నాయి' అన్నారు. కానీ ఇకపై అమెరికాకు ఏ భాగస్వాములూ చెడు చేయనివ్వమన్నారు. ఇందులోభాగంగానే భారత్, ఐరోపా దేశాలు అమెరికా నుంచి తమ దేశాల్లోకి దిగుమతి అవుతున్న వస్తూత్పత్తులపై అధికంగా టారిఫ్‌లు వేస్తున్నాయని దుయ్యబట్టారు. గతంలోనూ 'ఇండియా టారిఫ్ కింగ్' అని ట్రంప్ మండిపడ్డ విషయం తెలిసిందే. ప్రధాని మోదీతో కూడా అధిక టారిఫ్‌లపై నేరుగానే ట్రంప్ అభ్యంతరం వ్యక్తం చేసిన సంగతి విదితమే.

## డయాబెటిస్, ఊబకాయానికి ఔషధం

### మౌంజారో పేరిట మార్కెట్‌లోకి తెచ్చిన ఎలీ లిల్లి
### 2.5 ఎంజీ వయల్ ధర రూ.3,500




అమెరికాకు చెందిన ఔషధ రంగ దిగ్గజం ఎలీ లిల్లి.. భారతీయ మార్కెట్‌లోకి డయాబెటిస్, బరువు తగ్గే ఔషధాన్ని తీసుకొచ్చింది. దేశీయ డ్రగ్ రెగ్యులేటర్ నుంచి అనుమతులు లభించడంతో 'మౌంజారో' పేరిట ఈ డయాబెటిస్, వెయిట్-లాస్ డ్రగ్‌ను పరిచయం చేసింది. కంపెనీ తెలిపిన వివరాల ప్రకారం 5 ఎంజీ వయల్ ధర రూ.4,375గా, 2.5 ఎంజీ వయల్ ధర రూ.3,500గా ఉంటుంది. కాగా, లిల్లి తయారు చేస్తున్న ఈ ఔషధానికి ప్రపంచవ్యాప్తంగా పెద్ద ఎత్తునే డిమాండ్ ఉన్నది. ఇక మౌంజారో రసాయనిక నామం టిర్జెపటైడ్. అమెరికా, బ్రిటన్, ఐరోపా దేశాల్లో ఇప్పటికే దీన్ని అమ్ముతున్నారు. బ్రిటన్, ఐరోపా దేశాల్లో మౌంజారో పేరుతోనే విక్రయిస్తుండగా, అమెరికాలో మాత్రం జెప్‌బౌండ్ పేరిట మార్కెటింగ్ చేస్తున్నారు. ఈ క్రమంలోనే భారత్‌కూ దీన్ని తేవాలని లిల్లి ఎప్పట్నుంచో ప్రయత్నిస్తున్నది. ఇప్పుడు మార్గం సుగమమైంది. కాగా, భారత్‌లో 10 కోట్లకుపైగా జనాభా టైప్ 2 డయాబెటిస్, ఊబకాయం సమస్యలతో బాధపడుతున్నారు. వీరందరికీ మౌంజారో గొప్ప ఊరట కాగలదన్న ఆశాభావాన్ని లిల్లి ఇండియా అధ్యక్షుడు, జనరల్ మేనేజర్ విన్సెలో టక్కర్ వ్యక్తం చేశారు. మరోవైపు 2030 నాటికి ఈ ఔషధం అమ్మకాలు 150 బిలియన్ డాలర్లకు చేరవచ్చన్న అంచనాలు మార్కెట్ విశ్లేషకుల నుంచి వినిపిస్తుండటం గమనార్హం.

# పోస్టాఫీసు పథకాలతో రాబడి

# గ్యారెంటీ ఆ పథకంలో ఏకంగా 8.2 శాతం వడ్డీ




భారతదేశంలో చాలా ఏళ్లుగా పోస్టాఫీసు పథకాలు ప్రజాదరణ పొందుతున్నాయి. ముఖ్యంగా గ్రామీణ ప్రాంత ప్రజలను పొదుపు మార్గం వైపు తీసుకెళ్లడానికి ఈ పథకాలు ఎంతో ఉపయుక్తంగా ఉన్నాయి. నెలవారీ చందాలతో నడిచే ఈ పథకాలు గరిష్ట రాబడిని అందిస్తున్నాయి. పౌరుల వయస్సు ఆధారంగా అనేక పథకాలు అందుబాటులో ఉన్నాయి. ఈ నేపథ్యంలో పోస్టాఫీసు పథకాల్లో ఏయే పథకంలో ఎంత వడ్డీ వస్తుందో? తెలుసుకుందాం. పోస్టాఫీస్ సాధారణ, సీనియర్ సిటిజన్లందరికీ అనేక పొదుపు పథకాలను అందిస్తుంది. సురక్షితమైన పెట్టుబడి ఎంపికలతో పాటు హామీ ఇచ్చే రాబడి కోసం చూస్తున్న పెట్టుబడిదారులు పోస్టాఫీస్ పథకాలను ఎంచుకోవచ్చు. కిసాన్ వికాస్ పత్ర (కేవీపీ), సుకన్య సమృద్ధి ఖాతా (ఎస్ఎస్ఏ), పబ్లిక్ ప్రావిడెంట్ ఫండ్ (పీపీఎఫ్) వంటి పథకాలు ప్రత్యేక రాబడిని అందిస్తున్నాయి. ఈ పథకాలకు వేర్వేరు పెట్టుబడి ప్రమాణాలు ఉన్నాయి. కనీస పెట్టుబడి అవసరం, వయస్సు, వ్యవధి వంటి పథకానికి అనుగుణంగా మారుతూ ఉంటాయి.

**మంత్లీ ఇన్‌కమ్ స్కీమ్**

పోస్ట్ ఆఫీస్ మంత్లీ ఇన్‌కమ్ స్కీమ్ అనేది మీరు ఒకేసారి పెట్టుబడి పెట్టాల్సిన పొదుపు పథకం. ఈ పథకంలో సంవత్సరానికి 7.40 శాతం వడ్డీ రేటును పొందవచ్చు. మీరు కేవలం రూ. 100తో మంత్లీ ఇన్‌కమ్ స్కీమ్ ఖాతాను తెరవచ్చు. ఒక ఖాతాలో గరిష్టంగా రూ. 9 లక్షలు, ఉమ్మడి ఖాతాలో రూ.15 లక్షల వరకు పెట్టుబడి పెట్టవచ్చు.

**కిసాన్ వికాస్ పత్ర**

కిసాన్ వికాస్ పత్ర సంవత్సరానికి 7.5 శాతం వడ్డీ రేటును అందిస్తుంది. ఇందులో కనీస పెట్టుబడి రూ. 1,000గా ఉంది. అలాగే ఈ స్కీమ్‌కు గరిష్ట పరిమితి లేదు.

**సుకన్య సమృద్ధి యోజన**

సుకన్య సమృద్ధి యోజన అనేది బాలికల ప్రత్యేక పథకం. ఈ పథకం కింద, ఒక బాలిక తల్లిదండ్రులు లేదా చట్టపరమైన సంరక్షకులు సంవత్సరానికి గరిష్టంగా రూ. 1.50 లక్షల వరకు డిపాజిట్ చేయవచ్చు. ఈ పథకంలో 8.2 శాతం వడ్డీ రేటును పొందవచ్చు.

**సీనియర్ సిటిజన్స్ సేవింగ్స్ స్కీమ్**

సీనియర్ సిటిజన్స్ సేవింగ్స్ స్కీమ్ పథకంలో కూడా 8.2 శాతం వడ్డీ రేటును అందిస్తున్నారు. ఈ ఖాతాలో కూడా ఒకే డిపాజిట్ చేయాల్సి ఉంటుంది. ఈ ఖాతాలో డిపాజిట్ చేయడానికి గరిష్ట పరిమితి రూ. 30 లక్షలు.

**నేషనల్ సేవింగ్స్ సర్టిఫికేట్**

నేషనల్ సేవింగ్స్ సర్టిఫికేట్ (ఎన్ఎస్‌సీ) వార్షికంగా చక్రవడ్డీతో కలిపి 7.7 శాతం వడ్డీని అందిస్తుంది. అయితే ఈ స్కీమ్‌లో కనీసం రూ. 1,000 పెట్టుబడి పెట్టాల్సి ఉంటుంది. అయితే పెట్టుబడిపై గరిష్ట పరిమితి లేదు.

**రికరింగ్ డిపాజిట్**

పోస్టాఫీస్ రికరింగ్ డిపాజిట్ స్కీమ్ కింద మీరు సంవత్సరానికి 6.7 శాతం వడ్డీని పొందవచ్చు. కనీసం రూ. 100 డిపాజిట్ చేయాల్సి ఉంటుంది. అయితే ఈ స్కీమ్‌లో గరిష్ట పెట్టుబడి పరిమితి లేదు.

**పబ్లిక్ ప్రావిడెంట్ ఫండ్ (పీపీఎఫ్)**

ఈ పథకంలో ఓ ఆర్థిక సంవత్సరంలో కనీస డిపాజిట్ రూ. 500 నుంచి రూ. 1.5 లక్షల వరకు చేయాల్సి ఉంటుంది. ఈ పథకంలో సంవత్సరానికి 7.1 శాతం వడ్డీ రేటును పొందవచ్చు. అలాగే పీపీఎఫ్‌పై సంపాదించే వడ్డీకి పన్ను ఉండదు. అయితే ఈ స్కీమ్ లాక్-ఇన్ వ్యవధి 15 సంవత్సరాలుగా ఉంది.

**పోస్ట్ ఆఫీస్ సేవింగ్స్ ఖాతా**

పోస్టాఫీస్ సేవింగ్స్ ఖాతా వ్యక్తిగత/ఉమ్మడి ఖాతాలపై సంవత్సరానికి 4 శాతం వడ్డీ రేటును అందిస్తుంది. ఈ ఖాతాను ప్రారంభించడానికి అవసరమైన కనీస మొత్తం రూ. 500గా ఉంటుంది.

# ఎస్ఐపీ చిన్నది లాభాలు పెద్దవి

# వారిని ఆకర్షించేందుకు కోటక్ భారీ ప్లాన్




భారతదేశంలో యువ పెట్టుబడిదారులు స్టాక్ మార్కెట్, మ్యూచువల్ ఫండ్స్ వంటి పథకాల్లో పెట్టుబడికి ఆసక్తి చూపుతున్నారు. గతంలో దీర్ఘకాలికంగా ఆదాయాన్ని స్థిర ఆదాయ పథకాలుగా ఉండే చిన్న మొత్తాల పొదుపుల్లో పెట్టుబడికి ప్రజలు ఆసక్తి చూపే వారు. అయితే మారుతున్న కాలానికి అనుగుణంగా ప్రజల్లో ఆర్థిక అక్షరాస్యత పెరగడంతో తక్కువ రిస్క్ ఉండే మ్యూచువల్ ఫండ్స్‌లో పెట్టుబడికి ముందుకు వస్తున్నారు. ఇలాంటి వారి కోసం ప్రముఖ కంపెనీ కోటక్ మ్యూచువల్ ఫండ్ చోటా సిప్ పేరుతో ఓ కొత్త ఎస్ఐపీను ప్రారంభించింది. కోటక్ మ్యూచువల్ ఫండ్ ఇటీవల "చోటీ సిప్" సౌకర్యాన్ని ప్రారంభించినట్లు ప్రకటించింది. కోటక్ మహీంద్రా మ్యూచువల్ ఫండ్‌కు సంబంధిందచిన అన్ని అర్హత కలిగిన పథకాలకు చోటీ సిప్ అందుబాటులో ఉంటుంది. సెబీ, ఏఎంఎఫ్ఐ ఇటీవల చోటీ సిప్ (స్మాల్ టికెట్ సిప్) ను ప్రవేశపెట్టాయి. సంపద సృష్టి ప్రయాణంలోకి ఎక్కువ మంది భారతీయులను తీసుకురావడానికి ఇది ఒక అద్భుతమైన అవకాశమని నిపుణులు చెబుతున్నారు. భారతదేశ జనాభాలో దాదాపు 5.4 కోట్ల మంది ప్రత్యేక పెట్టుబడిదారులు మాత్రమే మ్యూచువల్ ఫండ్ పెట్టుబడిదారులుగా ఉన్నారు. ఈ నేపథ్యంలో కొత్త పెట్టుబడిదారులను ఆకర్షించేందుకు వారికి మ్యూచువల్ ఫండ్స్‌లో ఆసక్తి కలిగించడానికి ఎస్ఐపీలు ఒక అద్భుతమైన మార్గమని నిపుణులు చెబుతున్నారు. ఈ నేపథ్యంలో కోటక్ ప్రవేశపెట్టిన చోటా ఎస్ఐపీతో కేవలం రూ. 250తో వారి సంపద సృష్టి ప్రయాణాన్ని ప్రారంభించవచ్చని నిపుణులు చెబతున్నారు. కోటక్ మ్యూచువల్ ఫండ్స్ చోటీ ఎస్ఐపీ అధిక రాబడినిచ్చే అవకాశం ఉందని నిపుణులు అంచనా వేస్తున్నారు. ముఖ్యంగా చిన్న సిస్టమాటిక్ ఇన్వెస్ట్‌మెంట్ ప్లాన్ ద్వారా ఎక్కువ మంది ప్రజలను మ్యూచువల్ ఫండ్స్ వైపు ఆసక్తి చూడంతో ఈ మార్కెట్‌పై అవగాహన కల్పించేందుకు ఉపయోగపడుతుందని పేర్కొంటున్నారు. అయితే కోటక్ చోటీ ఎస్పీలో పెట్టుబడి పెట్టాలంటే పెట్టుబడిదారుడు గతంలో మ్యూచువల్ ఫండ్లలో పెట్టుబడి పెట్టి ఉండకూడదు. అలాగే పెట్టుబడిదారుడు గ్రోత్ ఆప్షన్‌లో పెట్టుబడి పెట్టడంతో పాటు కనీసం 60 వాయిదాలు చెల్లించడానికి సిద్ధంగా ఉండాలి. వాయిదాల చెల్లింపు ఎన్ఏసీహెచ్ లేదా యూపీఐ ఆటో-పే ద్వారా మాత్రమే చేయాలి. ఈ ప్లాన్ తమకు అనుకూలంగా ఉందో? లేదో? అనే సందేహం ఉంటే పెట్టుబడిదారులు తమ ఆర్థిక నిపుణులు, పన్ను సలహాదారులను సంప్రదించడం ఉత్తమం. కోటక్ మహీంద్రా అసెట్ మేనేజ్‌మెంట్ కంపెనీ లిమిటెడ్ కోటక్ మహీంద్రా బ్యాంక్ లిమిటెడ్ పూర్తి యాజమాన్య అనుబంధ సంస్థ. కోటక్ మహీంద్రా మ్యూచువల్ ఫండ్‌కు అసెట్ మేనేజర్. కేఎంఏఎంసీ డిసెంబర్ 1998లో తన కార్యకలాపాలను ప్రారంభించింది. అలాగే డిసెంబర్ 31, 2024 నాటికి, వివిధ పథకాలలో 70.43 లక్షలకు పైగా ప్రత్యేకమైన ఫోలియోలను కలిగి ఉంది. కేఎంఎఫ్ వివిధ రకాల రిస్క్ %-% రిటర్న్ ప్రొఫైల్‌లతో పెట్టుబడిదారులకు సేవలు అందించే పథకాలను అందిస్తుంది. అలాగే ప్రభుత్వ సెక్యూరిటీలలో మాత్రమే పెట్టుబడి పెట్టే ప్రత్యేక గిల్ట్ పథకాన్ని ప్రారంభించిన దేశంలో మొట్టమొదటి ఫండ్ హౌస్‌గా నిలిచింది. ఈ కంపెనీ 96 నగరాల్లో 104 శాఖలతో విస్తరించి ఉంది.

## వ్యాపారంలో ఆ నియమం పాటిస్తే లాభాల పంట ఆ లక్షణాలు ఉంటే సక్సెస్ సాధ్యం



ఇటీవల కాలంలో యువత లోచనా విధానం మారుతుంది. గతంలో కష్టపడి చదివి మంచి ఉద్యోగంతో స్థిరపడాలని కోరుకునే వారు. కానీ మారుతున్న కాలానికి అనుగుణంగా ఒకరి కింద పని చేయడం కంటే మంచి వ్యాపారం పెట్టుకుని సక్సెస్ అవుదామనుకునే వారి సంఖ్య కూడా పెరుగుతుంది. ఈ నేపథ్యంలో వ్యాపారంలో ఓ నియమయం పాటిస్తే సక్సెస్ అవుతారని నిపుణులు చెబుతున్నారు. 85 శాతం నియమంగా చెప్పుకునే ఆ టిప్ గురించి మరిన్ని వివరాలను తెలుసుకుందాం. ఇటీవల కాలంలో వ్యాపారంలో యువ వ్యాపారవేత్తలు అధికమయ్యారు. వ్యాపారంలో విజయం సాధించాలని ప్రతి ఒక్కరికీ ఉంటుంది. అయితే కష్టేఫలి అనే సూత్రం వ్యాపారులకు సరిపోదని కొంత మంది నిపుణులు చెబుతున్నారు. వ్యాపారం కోసం ప్రతిరోజూ 100% ప్రయత్నం చేయడం వల్ల దీర్ఘకాలిక విజయం కంటే రాబడికి తగ్గే ప్రమాదం ఉందని వాదిస్తున్నారు. ఇటీవల ఓ ప్రముఖ వ్యాపారవేత్త 85 శాతం నియమంగా పిలిచే కొత్త నియమయం సోషల్ మీడియా ప్లాట్ ఫారమ్ ఎక్స్‌లో పోస్ట్ చేసింది. వ్యాపారస్తులు అధిక శ్రమను నివారించి, వ్యూహాత్మక, స్థిరమైన ప్రయత్నంపై దృష్టి పెట్టాలని సూచిస్తున్నారు. సంవత్సరాలుగా నిరంతరం పని చేస్తున్నప్పుడు 100 శాతం ఫలితం కోసం ప్రయత్నించడం వాస్తవానికి ఎదురుదెబ్బ తగలవచ్చని గ్రహించానని, బదులుగా ప్రత్యేక దృష్టితో పాటు వ్యూహాత్మక ప్రాధాన్యతను నేర్చుకునేలా 85 శాత నియమం పాటించాలని సూచిస్తున్నారు. ముఖ్యంగా ఈ నియమం పాటించే సమయంలో అథ్లెట్ల గురించి ఆలోచిస్తే క్లారిటీ వస్తుందని నిపుణులు చెబుతున్నారు. అథ్లెట్లు కఠినంగా శిక్షణ పొందుతారు. కానీ ఎప్పుడు విశ్రాంతి తీసుకోవాలో? తెలుసుకుని విశ్రాంతి తీసుకోవడంతో సంపూర్ణ ఉత్తమ ప్రదర్శన ఇస్తారని చెబుతున్నారు. వ్యాపారాన్ని నడపడం కూడా ఓ గేమ్ లాంటిదని, కానీ ముందుగా విజయాన్ని చేరుకునే కంటే స్థిరత్వంతో విజయాన్ని చేరుకుంటే ఎక్కువ లాభాలను పొందవచ్చని చెబుతున్నారు. స్టార్టప్‌ను నిర్మించడం ఒక సుదీర్ఘ ప్రయాణమని, ఇది త్వరిత స్ప్రింట్ కాదని చెబుతున్నారు. ప్రతిరోజూ పూర్తి శక్తితో పనిచేయడానికి ప్రయత్నించడం స్థిరమైనది కాదని, ప్రతిరోజూ 80 నుంచి 85 శాతం కృషిని లక్ష్యంగా చేసుకోవడం ద్వారా మనం నిజంగా ముఖ్యమైన విషయాలపై దృష్టి పెట్టవచ్చని వివరిస్తున్నారు. 8 5శాతం నియమం అనేక మంది వ్యాపారస్తులకు నచ్చింది. ఈ మేరకు ఆమె పోస్ట్‌కు రిప్లయ్ ఇస్తున్నారు. అయితే ఈ నియమం ఎక్కువ గంటలు, నిరంతర కృషిని కీర్తించే ప్రబలంగా ఉన్న 'హస్టిల్ సంస్కృతి'ని సవాలు చేస్తుంది. అయితే కంపెనీలు ఈ విధానాన్ని ప్రోత్సహించడం ద్వారా సమతుల్యత, వ్యూహాత్మక దృష్టి, ఉద్యోగులకు సకాలంలో విశ్రాంతి దొరుకుతాయని నిపుణులు వివరిస్తున్నారు.

## అద్దె ఇల్లు సొంత ఇల్లు ఈ రెండింటిలో ఏది బెస్ట్ నిపుణుల సూచనలు ఏంటంటే




భారతదేశంలోని మధ్య తరగతి ప్రజలకు సొంత ఇల్లు కొనుగోలు చేయడం అనేది ఓ ఎమోషన్. బయట అంతా కష్టపడి సొంత ఇంట్లో సేద తీరాలని ప్రతి ఉద్యోగి అనుకుంటాడు. అందువల్ల రూపాయిరూపాయి కూడబెట్టి మరీ సొంత ఇల్లు కొనుగోలు చేస్తారు. అయితే కొంత మంది మాత్రం లోన్ తీసుకుని నెలనెలా కట్టే అద్దెను ఈఎంఐ రూపంలో కట్టవచ్చనే ఉద్దేశంలో ఇల్లు కొనుగోలు చేస్తూ ఉంటారు. ఈ నేపథ్యంలో ఏళ్లుగా ఇల్లు కొనుగోలు చేయడం ఉత్తమమా? అద్దెకు తీసుకోవడం ఉత్తమమా? అనే అనుమానం అందరికీ ఉంటుంది. 2025లో ఇల్లు అద్దెకు తీసుకోవడం, కొనడం మధ్య చర్చ మరింత తీవ్రంగా సాగుతుంది. పెరుగుతున్న ఆస్తి ధరలు, హెచ్చుతగ్గుల వడ్డీ రేట్లు, అభివృద్ధి చెందుతున్న ఆర్థిక పరిస్థితుల ప్రభావంతో ఈ చర్చ తీవ్రమైంది. ముఖ్యంగా రియల్ ఎస్టేట్ రంగంలో చోటు చేసుకున్న మార్పులు కారణంగా చాలా మంది నిర్ణయం తీసుకోవడానికి జంకుతున్నారు. ఉన్న సొమ్మంతా కలిపి ఇల్లు కొనుగోలు చేస్తే కొన్నేళ్లకు ఇంటి విలువ కంటే ఆ సొమ్ము డిపాజిట్ చేస్తే వచ్చే రాబడే ఎక్కువగా ఉంటుందని కొంత మంది నిపునులు చెబుతున్నారు. అయితే ఇంటి విలువ పెరుగుదల అనేది మనం కొనుగోలు చేసిన ప్రాంతాన్ని బట్టి ఉంటుందని మరికొంత మంది నిపుణులు చెబుతున్నారు. ఎవరికైనా సొంత ప్రాంతంలో ఇంటిని కొనుగోలు చేయాలని ఉంటుంది. అలా దీర్ఘకాలిక ఆలోచనలు ఉన్న వారు ఇల్లు కొనుగోలు చేస్తే నిర్వహణ, పన్ను ఖర్చులు ఉన్నప్పటికీ ఆస్తిని కొనుగోలు చేయడం అర్ధవంతంగా ఉంటుందని నిపుణులు చెబుతున్నారు. ముఖ్యంగా అద్దె బదులు ఈఎంఐ చెల్లించవవచ్చని కొనుగోలు ఉత్తమ నిర్ణయం కాదని చెబుతున్నారు. ముఖ్యంగా ఇంటి కొనుగోలుకు అయ్యే డౌన్ పేమెంట్ ఖర్చును కూడా పరిగణనలోకి తీసుకోవాలి. అదే సొమ్మును మ్యూచువల్ ఫండ్స్, ప్రభుత్వ సెక్యూరిటీల వంటి ప్రత్యామ్నాయాల ద్వారా 7 శాతం నుంచి 9 శాతం వరకు వడ్డీను సంపాదించవచ్చు. కానీ భారీ ముందస్తు పెట్టుబడి, కొనసాగుతున్న నిర్వహణ ఖర్చులతో పాటు దీర్ఘకాలిక తనఖా నిబద్ధత అవసరం. ఈఎంఐలు అద్దె కంటే ఎక్కువగా ఉన్నప్పటికీ అవి కాలక్రమేణా ఈక్విటీని నిర్మిస్తాయి. ఆర్థిక భద్రతతో పాటు దీర్ఘకాలిక గృహ ప్రణాళికలు ఉన్నవారికి ఇల్లు కొనుగోలు చేయడమే ఉత్తమమని నిపుణులు చెబుతున్నారు. అయితే మెట్రో నగరాల్లో కొనుగోలు చేయాలనుకునే వారు కాస్త జాగ్రత్తగా ఆలోచించి పెట్టుబడి పెట్టాలని పేర్కొంటున్నారు. అద్దె ధరలు ఏటా పెరుగుతున్నప్పటికీ అద్దెకు తీసుకోవడం వల్ల హెచ్చుతగ్గుల రియల్ ఎస్టేట్ విలువలు, మార్కెట్ తిరోగమనాల ప్రమాదాలు నివారిస్తుంది. ఇంటి కొనుగోలు నిర్ణయం అనేది వ్యక్తిగత ఆర్థిక లక్ష్యాలు, స్థిరత్వం, మార్కెట్ డైనమిక్స్‌పై ఆధారపడి తీసుకోవాల్సి ఉంటుంది.

తెలంగాణ సేన
TELANGANA SENA TELUGU DAILY
ఆదివారం 20 - 04 - 2025

# పల్లెటూరి అందంలో కేతిక సొగసు!



కేతిక శర్మ.. సోషల్ మీడియాలో మంచి ఫ్యాన్ ఫాలోయింగ్ ను సంపాదించుకున్న ఈ బ్యూటీ నిత్యం గ్లామర్ తో వైరల్ అవుతూ ఉంటుంది. కా తన తాజా ఫోటోషూట్‌లో మాత్రం అమ్మడు ఊహించని విధంగా దర్శనమిచ్చింది. గ్రామీణ వాతా వరణంకు తగ్గట్టుగా సాంప్రదాయ టచ్‌తో అభిమానులను ఆకట్టుకుంది. ఇన్‌స్టాగ్రామ్‌లో షేర్ చేసిన ఈ ఫోటోల్లో కేతిక తెలుగింటి అమ్మాయి రూపంలో సైకిల్ పక్కన నిలబడి కనిపిస్తుంది. / పసుపు రంగు బ్లౌజ్, పచ్చని లంగా, గోధుమ రంగు పట్టు శాలువాతో ఆమె లుక్ సంప్రదాయ సొగసుకు కొత్త డెఫినిషన్ ఇస్తోంది. “ఆమె ఎక్కడికి వెళ్లినా ఒక చిన్న మెరుపును వదిలి వేస్తుంది” అంటూ క్యాప్షన్ జత చేసి ఆమె పోస్ట్ చేసిన ఈ ఫోటోలు వైరల్‌గా మారాయి. బహుశా ఒక కొత్త పాత్రకు సంబంధించి హింట్ ఇచ్చినట్లు అర్థమవుతుంది. ఈ లుక్‌లో కేతిక తన లంగా ఓనికి వెన్నెల హంగులు జోడించి ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఇలాంటి ట్రెడిషనల్ లుక్‌లో కూడా ఆమె గ్లామర్‌ను ఫోటోషూట్ ద్వారా పంచుకోవడం ఆమె ప్రత్యేకత. ఈ ఫోటోల్లో మామూలుగా కాకుండా కేతిక తనలోని ఇన్నర్ బ్యూటీని ప్రదర్శించింది. ఆమె అందంలో ఎక్కడా లోపం లేకుండా సింపుల్‌గా ఉండేలా ఫోటోలను ప్లాన్ చేసిన విధానం ప్రత్యేకంగా చెప్పుకోవాలి. కేతిక శర్మ తన కెరీర్ విషయానికి వస్తే, ‘రొమాంటిక్’ సినిమాతో తెలుగు తెరకు పరిచయమైంది. ఆ తరువాత ‘లక్ష్య’, ‘రంగ రంగ వైభవంగా’ వంటి సినిమాల్లో నటించి ప్రేక్షకుల దృష్టిని ఆక ర్షించింది. కానీ, ఈ చిత్రాలు ఆమెకు పెద్దగా విజయాలు ఇవ్వలేదు. బ్రో సినిమాలో చేసినప్పటికీ ఆమెకు టాలీవుడ్ లో బ్రేక్ రావడం కాస్త ఆలస్యం అయింది. అయినప్పటికీ ఆమె తన ప్రత్యేకమైన లుక్స్‌తో సోషల్ మీడియాలో మాత్రం క్రేజ్ సం పాదించు కుంటోంది. సోషల్ మీడియాలో యాక్టివ్‌గా ఉండటం ద్వారా కేతిక యువతలో మంచి ఫాలోయింగ్ సంపాదించింది. రెగ్యులర్‌గా ఇలాంటి ట్రెడిషనల్ లుక్స్‌లో కూడా ఫోటోషూట్ చేయడం ద్వారా తన అభిమానులకు కొత్త అనుభూతిని పంచుతోంది.



# ఎల్లో చీర కట్టులో ‘మట్కా’ బ్యూటీ కన్నుల విందు


ఫెమినా మిస్ ఇండియా గ్రాండ్ ఇంటర్నేషనల్ 2018 కిరీటాన్ని సొంతం చేసుకుని సినిమా ఇండస్ట్రీలో అడుగు పెట్టిన ముద్దుగుమ్మ మీనాక్షి చౌదరి. 2021లో తెలుగు సినిమా ‘ఇచ్చట వాహనములు నిలుపరాదు’ తో టాలీవుడ్‌కి పరిచయం అయిన ఈ అమ్మడు తక్కువ సమయంలోనే స్టార్ హీరోల సినిమాల్లో హీరోయిన్‌గా నటించే అవకాశాలు దక్కించుకుంది. ఈ ఏడాది ఆరంభంలో మహేష్ బాబు, త్రివిక్రమ్ కాంబో మూవీ ‘గుంటూరు కారం’ లో నటించి ప్రేక్షకుల ముందుకు వచ్చింది. ఆ సినిమాలో సెకండ్ హీరోయిన్‌గా చేసినప్పటికీ మంచి గుర్తింపు దక్కిందని మీనాక్షి చౌదరి ఆనందం వ్యక్తం చేసింది. తాజాగా దుల్కర్ సల్మాన్‌తో కలిసి నటించిన ‘లక్కీ భాస్కర్’ సినిమాతో ప్రేక్షకుల ముందుకు వచ్చిన మీనాక్షి చౌదరికి పాన్ ఇండియా స్థాయిలో భారీ విజయం దక్కింది. ఈ అమ్మడు నటించిన మట్కా సినిమా ఈనెల 14న ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. మెగా హీరో వరుణ్ తేజ్, కరుణ కుమార్ కాంబోలో రూపొందిన మట్కా సినిమాలో మీనాక్షి చౌదరి లుక్ తో పాటు, పాత్ర చాలా విభిన్నంగా ఉంటుందని, కీలకంగా ఉంటుందని సమాచారం అందుతోంది. లక్కీ భాస్కర్‌తో సక్సెస్ జోరు మీదున్న మీనాక్షికి మట్కా సినిమా సైతం విజయాన్ని తెచ్చి పెట్టే అవకాశాలు ఉన్నాయని ఇండస్ట్రీ వర్గాల్లో టాక్ వినిపిస్తోంది. మట్కా సినిమా విడుదల అయిన వెంటనే మీనాక్షి చౌదరి ‘మెకానిక్ రాకీ’ సినిమాతో ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. విశ్వక్ సేన్ హీరోగా నటించిన మెకానిక్ రాకీ సినిమా త్వరలో ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. ఆ సినిమాలో హీరోయిన్‌గా నటించిన మీనాక్షి చౌదరి మరోసారి హిట్ కొట్టే అవకాశాలు పుష్కలంగా ఉన్నాయి. మొత్తానికి సినిమాలతో బిజీ బిజీగా ఉన్న మీనాక్షి చౌదరి సోషల్ మీడియాలోనూ మంచి ఫోటోలను షేర్ చేయడం ద్వారా పెద్ద ఎత్తున ఫాలోయింగ్ సొంతం చేసుకుంది. ఇండస్ట్రీకి వచ్చి కొంత కాలమే అయినా అప్పుడే రెండు మిలియన్‌ల ఫాలోవర్స్ కి చేరువైంది. తాజాగా ఇన్‌స్టాగ్రామ్‌లో ఎల్లో చీర కట్టు ఫోటోలను షేర్ చేయడం ద్వారా అందరి దృష్టిని ఆకర్షించింది. నడుము అందం చూపిస్తూ చాలా పద్ధతిగా మీనాక్షి చౌదరి కనిపిస్తూ ఉన్నా నెట్టింట వైరల్ అవుతోంది. సోషల్ మీడియాలో ఈ ఫోటోలకు పెద్ద ఎత్తున లైక్స్ మరియు షేర్స్ దక్కుతున్నాయి. షేర్ చేసిన గంట వ్యవధిలోనే లక్షకు పైగా లైక్స్‌ను సొంతం చేసుకున్న ఈ ఫోటోలు కన్నుల విందుగా ఉన్నాయంటూ కామెంట్స్ వస్తున్నాయి. రాబోయే కాలంలో స్టార్ హీరోలకు మీనాక్షి చౌదరి మోస్ట్ వాంటెడ్ హీరోయిన్ గా మారడం ఖాయం అనే అభిప్రాయం వ్యక్తం అవుతోంది.



# చూపు తిప్పనివ్వని అందాల పాయల్



తెలుగు ప్రేక్షకులకు ‘ఆర్ఎక్స్ 100’ సినిమాతో పరిచయం అయిన ముద్దుగుమ్మ పాయల్ రాజ్ పూత్ ఆ తర్వాత టాలీవుడ్‌లో బిజీ హీరోయిన్‌గా మారింది. తక్కువ సమయంలోనే ఎక్కువ సినిమాల్లో నటించింది. కేవలం హీరోయిన్‌గానే కాకుండా తనకు వచ్చిన ప్రతి ఆఫర్‌ను సద్వినియోగం చేసుకునేందుకు ప్రయత్నాలు చేసింది. అంతే కాకుండా ఐటెం సాంగ్స్‌లోనూ నటించడం ద్వారా ఈ అమ్మడు తన పాపులారిటీని పెంచుకునే ప్రయత్నం చేసింది. సినిమాల్లో ఈ అమ్మడు బిజీ బిజీగా నటించడం మాత్రమే కాకుండా పలు సినిమాలతో మంచి నటిగా పేరు సొంతం చేసుకుంది, అలాగే కొన్ని సినిమాలు బాక్సాఫీస్ వద్ద మంచి విజయాన్ని సొంతం చేసుకున్నాయి. రాజ్‌పూత్ చివరగా గత ఏడాది మంగళవారం సినిమాతో ప్రేక్షకుల ముందుకు వచ్చి సూపర్ హిట్‌ను సొంతం చేసుకుంది. ఆ సినిమాలో పాయల్ నటన అవార్డ్ విన్నింగ్ లెవల్‌లో ఉందని విమర్శకులు సైతం ప్రశంసలు కురిపించారు. ఆ తర్వాత రక్షణ అనే సినిమాతో వచ్చినప్పటికీ పెద్దగా మెప్పించలేదు. ఈ ఏడాది ఒకే సినిమాకు పరిమితం అయిన పాయల్ వచ్చే ఏడాది తన నుంచి మూడు నాలుగు సినిమాలు వస్తాయని ఇటీవల ఒక చిట్‌చాట్ లో చెప్పుకొచ్చింది. త్వరలోనే సినిమాకు సంబంధించిన షూటింగ్స్‌ను ముగించాలని భావిస్తున్నట్లుగా పేర్కొంది. %యూశ్రీంశీ =ఘుు% - దీపికా పదుకొణేతో రోహిత్ శెట్టి సోలో సింగం! సినిమాలతో ఎంత బిజీగా ఉన్నా పాయల్ రాజ్‌పూత్ సోషల్ మీడియాలో రెగ్యులర్‌గా తన అందమైన ఫోటోలను షేర్ చేయడం జరుగుతోంది. తాజాగా మరోసారి తన అందమైన ఫోటోలను షేర్ చేయడం ద్వారా నెట్టింట అందరి దృష్టిని ఈ అమ్మడు ఆకర్షించింది. క్లీ వేజ్ షో తో పాటు టాప్ యాంగిల్ ఫోటోను షేర్ చేసిన పాయల్ రాజ్ పూత్ కన్నుల విందు చేసింది అంటూ కామెంట్స్ వస్తున్నాయి. నెట్టింట గతంలో పాయల్ ఎన్నో స్కిన్ షో ఫోటోలు షేర్ చేసింది. అయితే ఈ ఫోటో చాలా స్పెషల్‌గా అందంగా ఉందని ఆమె ఫ్యాన్స్ తో పాటు పలువురు కామెంట్స్ చేస్తూ లైక్ షేర్ చేస్తూ ఉన్నారు. 2017లో పంజాబీ మూవీ తో ఇండస్ట్రీలో అడుగు పెట్టిన పాయఇండస్ట్రీలో అడుగు పెట్టింది. తెలుగులో 2018లో ఆర్ఎక్స్ 100 సినిమాజ్ యల్ పూత్ తదుపరి సంవత్సరం వీరే కి వెడ్డింగ్ సినిమాతో హిందీ తో అడుగు పెట్టింది. ఆసినిమా తర్వాత పాయల్ రాజ్ పూత్ వెంకీ మామ, డిస్కో రాజా, ఆర్‌డీఎక్స్ లవ్, మంగళవారం ఇలా పలు సినిమాల్లో నటించింది. లేడీ ఓరియంటెడ్ సినిమాలతో పాటు ఐటెం సాంగ్స్‌లోనూ నటించడం ద్వారా ఈ అమ్మడు ఇండస్ట్రీలో మంచి గుర్తింపు సొంతం చేసుకుంది.



Editor, printed and owned by Bommarboyina Venkanna, Associate Editor K Rajendra Prasad “office: Amber Nagar, Parshigutta, Secundrabad, Cell.no: 099592 36324, 9912824332